కీర్తిశేషులైన శ్రీ కందుల శ్రీమన్నారాయణగారిచే స్థాపింపఁబడియె.

సంపుటము. II || అక్టోబరు 1912. || సంచిక. 6.

# మంజువాణి.

మత సంఘ పరిశ్రమ భాషావిషయములఁ జర్చించు.

## సచిత్ర మాసపత్రిక

రాజమహేంద్రవరము

పత్రికాసంపాదకులు

నాళము కృష్ణారావు

సత్యవోలు అప్పారావు.

సత్యవోలు అప్పారావుచే

శ్రీవిద్యానిలయ ముద్రాశాలయందు

ముద్రింపించి ప్రకటింపబడియె.

రాజమహేంద్రవరము.

1912.

# విషయములు

## I. పద్యములు.


1. ఆనందశతకము — సూరాబత్తుల సూర్యనారాయణగారు.

2. ఆర్యసూక్తిముక్తావళి — సత్యవోలు అప్పారావుగారు.

3. మీరాబాయి — రాళ్లపల్లి అనంతకృష్ణశర్మగారు.


## II. సారస్వతము.


4. పున్నాబాయి — సత్యవోలు అప్పారావుగారు.

5. ప్రభావతి — సూరాబత్తుల సూర్యనారాయణగారు.

6. శ్రీ శివాజీపట్టాభిషేకము — అయ్యంకి వేంకటరమణయ్యగారు

7. కురుపాండవదాయభాగవిమర్శనము — కవిరాజ శ్రీపాద కృష్ణమూర్తిశాస్త్రిగారు


## III. మతము—సంఘము.


8. బాబానానకు జీవితచారిత్రము — ఇ. సుబ్బకృష్ణయ్యగారు

9. బ్రాహ్మమతము — పాలపర్తి నరసింహముగారు.

10. బ్రహ్మసమాజచరిత్రము — పులపర్తి వేంకటసుబ్బారావుగారు.


## చిత్రపటములు.


శ్రీఛత్రపతి శివాజీచక్రవర్తి

శివాజీ తనచేఁ బట్టుపడినస్త్రీని విడిపించుట.

# రాజపోషకులు

1. శ్రీరాజా రావువేంకటకుమారమహీపతి సూర్యారావుబహద్దరువారు.
2. శ్రీరాజా నాయని వేంకటరంగారావుబహద్దరువారు. మునగాల.

# పోషకులు

1. శ్రీయుత శ్రీకొవ్వూరి చంద్రారెడ్డిగారు, జమీందారు, నిడదవోలు
2. ,, శ్రీకలిదిండి వేంకటరామరాజుగారు ,, ,,
3. ,, తమ్మన మాణిక్యముగారు ఏలూరు.
4. శ్రీరాజా కాళేపల్లి అచ్యుతరామయ్య బహద్దరుగారు. యాదవోలు.
5. ,, శ్రీమోతే గంగరాజుగారు, జమీందారు. ఏలూరు.

# అభిమానులు

1. శ్రీయుత అద్దేపల్లి లక్ష్మణస్వామిగారు. ఏలూరు.
2. ,, శ్రీఉయ్యూరు మైనరు జమీందారుగారు. చెన్నపురి.
3. ,, చుండూరు శ్రీరాములుగారు. ఏలూరు.
4. శ్రీరాజా వెలుగోటి ముద్దుకృష్ణయాచేంద్ర బహద్దరువారు వేంకటగిరి.
5. శ్రీయుత డి. పానకాలరావుగారు. కోయంబత్తూరు.
6. ,, రావుబహద్దరు రఘుపతి వేంకటరత్నమునాయుడుగారు.
కాకినాడ.

# చందా వివరము

| | | |
|---|---|---|
| చందాదారులకు | వత్సరమునకు | రు 3 |
| అభిమానులకు | ,, | 5 |
| పోషకులకు | ,, | 10 |

రాజపోషకులయాదరణము వారియనుగ్రహాధీనము.

మాదిరిపత్రిక వలయువారు 4 అణాలపోష్టుబిళ్ళలఁ బంపవలయును.

# ప్రకటనపద్ధతి

| | పుటకు. | అరపుటకు |
|---|---|---|
| వత్సరమునకు | రు 30 ... ... | రు 18 |
| అర్ధవత్సరమునకు | 18 ... ... | 10 |
| మూడుమాసములకు | 10 ... ... | 6 |
| మాసమునకు | 3-8 ... ... | 2-8 |

శా. భూతాత్మా! ఫల మేమి కద్దనుచు నీబుద్ధిన్ విమర్శింపవా
దాతన్ బేదను జేసి లోభిని ధనాఢ్యుండు గాఁ జేయుదో
నీతాత్పర్యము మార్పవేని వృథగా నింద్యుం డితం డన్న దుః
ఖ్యాతిం బొందెద వయ్య యల్పమునకై యానందతేజోమయా!

మ. తనరాతున్ గణియింపఁ బో కెపుడు గోతన్ గూల్చు బాబావలెన్
దనదారిన్ బడిపోవుఁ దుందుడుకుగాఁ దర్జించి భర్జించినన్
మన నేమాత్రము లోఁగ కుండియు ననున్ మాప న్విజృంభించు నా
కనుకూలంబుగ దానిఁ ద్రిప్ప గదవే! యానందతేజోమయా!

శా. శ్రీకళ్యాణగుణాకరా! శుభకరా! సేవాకరశ్రీకరా!
లోకాధార! పరోపకార! సుకృతీ! లోకోత్తరా! యీశ్వరా!
యాకారాదివికారభావరహితా! యవ్యక్త! యాద్యంతశూ
న్యా! కారుణ్యనిధీ! సనాతనవిభూ! యానందతేజోమయా!

మ. సతతంబున్ బహుజాగరూకతను నేఁ జర్చించి యోజించినన్
బ్రతియంశంబున శంక దోఁచి కలఁపన్ భావంబు భీతిల్లు నా
గతి తబ్బిబ్బును బొందఁ జేయక యెటన్ గాపాడ ని న్నిప్పుడే
నతిదీనంబుగ వేడెదన్ మనుపవే! యానందతేజోమయా!

శా. బేలై యుండుట మాని జీవులకు నేవేళన్ దయాబుద్ధితో
మేలున్ జేయుమి భేదమున్ విడచి తా మేధావి యై యుండుటే
మూలాధారము సర్వభవ్యముల కాపాంత న్ననుం జేర్పవే
యాలస్యం బగు నేని మోస మగు నో యానందతేజోమయా!

మ. వినుచున్ బల్కుచు నీతిబోధలను దా వేమారు నుం తేనియున్
దనచాంచల్యముఁ బాయవే దిరిగి సంతాపించెడున్ బిమ్మటన్
మన సిం కెట్టులు నేఁ బరంబు గనుటల్ మన్నించి సన్మార్గమం
దనయంబున్ జరియింపఁ జేయఁ దగవే! యానందతేజోమయా!

శా. నీచం బైనపదంబునన్ నడచినన్ నింపెంతు రన్నట్టిసం
కోచం బింతయు లేక యే తిరుగుటన్ గోల్పోయితిన్ మేలు నే
నాచర్యన్ గొన ముక్తి యబ్బుటయె లేదంచున్ వినన్ వచ్చెనా
యాచింతున్ నిను మంచి సియ్యానలె నం చానందతేజోమయా!

మ. సదయా! లోపము లేనిమర్త్యునిఁ గనన్ జన్మింపఁగాఁ జేయ నే
ముదమున్ బొందితి నంగసౌష్ఠవమునన్ ముందైన రా నీకుమా
కొదువన్ నా కని నిన్ను నే ననయమున్ గొండాడుచున్నాఁడ నా
యదరున్ దీర్చఁగఁ జేసి నా కభయ మి మ్మానందతేజోమయా!

శా. ప్రామర్త్యం బగుబాధ లేనిమిష మాపాదింతువో తేట గా
దీచర్యం గడుఁ జిక్కులం బడిన నీ కేమీ వినోదంబె యా
నా చూడంగను మూషకంబునకుఁ బ్రాణం బూడుటల్ పిల్లి కా
రా చర్లాట లటన్నరీతి తగునా! యానందతేజోమయా!

మ. అవనీనాటకసూత్రధారుఁడవు నీ వాడించిన ట్లాడుమా
నవలోకంబున కేల గూర్చితివి హీనం బైనప్రారబ్ధతా
లవమం దెందుల కెంతకాల మిటు లాలాపింపఁగాఁ జేయు ది
ట్లవమానించుట మంచి గాదు వినుమా! యానందతేజోమయా!

శా. వాతం బించుక వీచినం గదలు దీపం బట్టుగా వ్యాకులం
బై తూగాడుచునుండి చిత్త మనయం బాయాసమున్ బొందుచున్
భీతిన్ జింతిలుచుండు దానివెలుపున్ దీర్పంగ నే ర్తున్న నీ
వాతోడ్పాటును జేయఁ బూనుకొనవే! యానందతేజోమయా!

మ. పడచే శోషిలునట్టిమానవునకుం బ్రాణంబె ప్రాపౌనటుల్
వెడసంసారములోనఁ జిక్కి వెతతో వేసారుచుం దూలుచుం
దడబా టొందెడుప్రాణికోట్లకును నీదాక్షిణ్యధాటిన్ భవం
బడఁగుం గావున జూపు మట్లు కృపతో నానందతేజోమయా!

శా. పీ లౌనంతకు ప్రాంచి నిల్చియు సమీపింపన్ బకం బల్లనన్
మీలన్ బట్టను జెట్టుకొన్నగతిఁ దా నేర్పొప్పఁగా మృత్యు వా
లీలన్ మ్రింగుచు నుండు నెల్లరను జాలిం బొంది రక్షింప నీ
వాలోచించి యకృత్యమున్ గెడపవే! యానందతేజోమయా!

మ. చదువన్ నేర్చినయంత నే గలుగునా సత్యం బుదారత్వ మా
పద దప్పించెడుబుద్ధి శాంతతయు విశ్వాసంబు సారస్యమున్
సదయత్వం బివి లేనివారికగతి యోసర్వేశ! యె ట్లున్నదో
[illegible] నీకే విశదం బెఱుంగ రాదు లో యానంద[illegible]మయా!

క. విమలజ్ఞానముఁ దపమును। దమమును త్యాగంబు శాశ్వతపరమానం
దమునకు మూలము లందురు ని। జముగాఁ గైకొం డ్రివియ ప్రసన్నవివేకుల్ 201

ఉ. కామముఁ గ్రోధమున్ మనసు గాడఁగఁ బాఱుట మాన్చి యింద్రియ
స్తోమవిమార్గవర్తనము ద్రుంచుచు నెవ్వగ లేక రక్షణం
బేమఱ కెవ్వరిం జెనకి యించుక నొంపక లోక మేలఁగా
నామహితాత్ము సర్వమహిమాతిశయంబును జెందు (నిచ్చలున్.) 202

ఆ. న్యాయశాస్త్రవేది యై యింగితాకార। చేష్ట లెఱిఁగి జనుల శిష్టదుష్ట
తావిశేష మరసి దండనీతి యొనర్చు। పతికి నెల్లమేలు వడయ వచ్చు. 203

క. అరి యాఱవపా ల్గొనుచుం। గరుణ గలిగి ప్రజలఁ దండ్రిగతి మధ్యస్థా
చరణంబునఁ బాలించుట। పరమపదముఁ జేర్చు (నోడుచు) భయసంశయముల్ 204

చ. క్రమమున నెట్టిశాత్రవులఁ గ్రిందున నైనను జావఁ జేత ధ
ర్మము విను పాపకర్ము లగురాజులతోఁ దగ సంధి సేఁత దో
షము విభుఁ డుర్వి యమ్మకొని సంగరముం దొలఁగింపఁ గూడునే
సమరజితావనీభరణశాలితఁ బోలునె యొండుధర్మముల్. 205

తే. కల్లు ద్రావుట గురుపత్ని గవయుటయును। విప్రుఁ జంపుట బ్రహ్మస్వవిషయమైన
ముచ్చిలుటయునునివి గలక్రూరజనులఁ। బ్రీతిఁబొందుటయును మహాపాతకములు.

క. వినుఁడీ సుఖమును దుఃఖము। ననిత్యములు గాన వాని యాగమకాలం
బున ముదమును శోకము మొగ। కొనమియ చు మ్మఱవు శాంతి గోరుజనులకున్

తే. మూఢతమబుద్ధు లగువారుఁ బ్రౌఢతమవి। వేకు లగువారు సుఖు లట్లు గాక కొంత
ప్రజ్ఞ గలవార లై యపప్రతిభు లైన। జనులు దుఃఖార్తు లగుట నిస్సంశయంబు. 208

తే. పాదలుఁ దఱుఁగుటకై పాడ వెదుగుఁబడుట। కైకడుం జేరుఁ బాయుటకై జనించు
బోలియుటకునై సుఖంబులఁ బొందుమురిఖ। మొందుటకునై పదార్థము లెందునధిప.

చ. పల నధికంబుగాఁ గలుగువైద్యులు శాస్త్రము లభ్యసించి మం
దుల నొడగూర్ప నేర్చి తనుదోషము లారయుబుద్ధి గల్గి యా
ర్తులకుఁ జికిత్స సేయుదురు రోగము వాయమి లేదె వారు రో
గు లగుట గాన మెట్లు ప్రతికూలవిధిన్ నరు సేర్పు దోఁచునే. 210

క. జననజరామరణగ్రా। హనిబిడకాలాబ్ధిమగ్న మని జగము నెఱిం
గినవాఁడు ధర్మవిశ్వసనము। నుండుం జింత దక్కి భూపవరేణ్యా. 211

క. తనయెడ లెర వనినను మను। జానసును బంధుతతి సతమె శోకించిన వ

చ్చునె చచ్చినజంతువు సె। య్యన మధికము నొచ్చుఁ గాక మహితవిచారా. 212

తే. మాతృపితృదారపుత్త్రికభ్రాతృశతస। హస్రికంబులు సంసృతి ననుభవింపఁ

బడియె నం దెవ్వరికిననియుడలువాఁడు। నరుఁ డనిత్యత యూహించు టగయ నుఱవుఁ

క. నరవర సరసాన్నంబులుఁ। బరిమళసద్వస్త్రవులును బరమశయనవి

ష్టరములుఁ గాలాధీనఁగ। నరుఁ బొందుం బాయు వాని నమ్మమియ యగుఁ జున్.214

మ. మనుజులు సేయ నెవ్వరు సమస్తము నీశ్వరునాజ్ఞఁ జేసెదుర్

వినుము కుఠారపాణి ధరణీరుహముల్ నఱకంగఁ బాప మొం

దు నొకో కుఠారముర్ జనులు దోసముఁ బొందరు కర్త యీశ్వరుం

డనియెడినిశ్చయంబు దృఢ మై మది నిల్చినఁ జాలు భూవరా. 215

క. దురమునఁ గైదువుఁ గొని తను। బొరిగొన నే తెంచునట్టిపురుషుని వేదాం

తరహస్యవేది నయినను। బొరిగొనినం బాతకంబు పొందరు వత్సా. 216

తే. అతిథిపితృదేవతాపూజ లాచరించి। కాని గృహమేధులకు భోజ్య మైనఁ గుడవఁ

దగదు యజ్ఞశిష్టం బమృతంబు గాఁగ। నార్యజనములు సెప్పుదు రధిపవర్య. 217

క. ఆలును బిడ్డలు బంధులు। నై లీలఁ జరించుచును గృహస్థుఁడు దత్త

ల్లోలత్వరహితచిత్తత। మేలుగ నలపఱుప వలయు మీఁ దెఱిఁగి నృపా. 218

తే. పండునకు బిడ్డ నిచ్చినచంద మొందు। బూదిలో నేయి వేల్చిన పోల్కి నోటి

కడవలో నీళ్ళు వట్టినకరణి యగు న। పాత్రిజనులకుఁ బెట్టుట పారవేంద్ర. 219

క. శిల చేవమ్రాను దెప్పగ। జలనిధిఁ గడవ దొరఁకొనినచా డ్పగుఁ బాత్రిం

బులు గానియెడల దానం। బులఁ బాపము నిస్తరింప బుద్ధిఁ దలఁచినన్. 220

ఆ. పునకఁ గుక్కతిత్తిఁ బోసినపాలు నీ। ళ్లధికనిందఁ బొరయునట్లు దుష్ట

మై యపాత్రివిషయ మగునీగి వృథవోవు। నిచ్చుచోటఁ బాత్రి మెఱుగవలయు221

ఉ. రాజటె రాగహీనుఁ డటె రాజితసుందరమూర్తి యట్టె వి

భ్రాజితసంపదున్నతివిభాసితవర్తనుఁ డట్టె కామినీ

రాజిమనోజ్ఞభంగిచతురత్వధనుం డటె బ్రహ్మచర్యదీ

క్షాజితమన్మథుండు నటె జన్మము లిట్టివి యెందుఁ గల్గునే. 222

క. తరణి వొడిచి తమము పెఱుచు౹ కరణిని లోకమునఁ గలుగుకల్మష మెల్లన్
ధరణిపతి ధర్మమార్గ౹ స్ఫురణంబునఁ జెఱుచు విమలబోధచరిత్రా. 223

క. దాంతియుఁ బ్రియవాదిత్వముఁ౹ శాంతియు శీలంబుఁ గలుగుజగదీశుఁడు శ్రీ
మంతుండు యశస్వియు నై౹ యెంతయు సౌఖ్యంబు నొందు నిభపురనాథా. 224

తే. ప్రకృతు లేడింటిఁ దగ నడపంగవలయు౹ దాని కార్జవసత్యముల్ దావలములు
దండనీతివిధాన మంతటికి రక్ష౹ యగ్ర్య మగు మెల్పుతోఁ జేయ నది వెలుంగు. 225

క. గురుతల్పగు భ్రూణహనునిన్౹ నరేంద్రవిద్వేషి బ్రాహ్మణఘ్నునిఁ బెలుచన్
ధరణి వెడల నడువవలయు౹ శరీరనిగ్రహము సేయఁ జనదెయ్యెడలన్. 226

మ. పరిహాసంబునఁ దేలి భృత్యులయెడం బ్రహ్లాదముం బొందుభూ
వరునాజ్ఞం జన రీగి మెచ్చరు పనిన్ సంచింతు రగ్గాడఁ జొ
త్తురు కౌతూహలవేషభాషణములం దుల్యత్వముం బొంది యే
తురు వా రెల్లపదంబుఁ గోరుదురు గొందుర్ భూమి మాటొడ్డులన్. 227

క. అవక్షేపంబునఁ గర్త౹ వ్యావివేకము లేక వలసినట్టుల యెవ్వాం
డవినీతి సేయు ధరణీ౹ ధవుఁడు విడువవలయుఁ దన కతఁడు గురుఁ డైనన్ 228

క. పొనరిచి యాడెడుమాటలఁ౹ గొనఁ దలఁపక దుర్వినీతకోటిఘనంబుల్
దన కెక్కొనట్టితప్పులఁ౹ గొని సుజనుల కీగి నృపతి గుణ మండ్రు బుధుల్. 229

క. ధన మపహరించుటయు౹ తన కనిశముఁ బనిగాఁగ బ్రదుకు నతిలుబ్ధకునన్
విను శత్రులచే నొటకు౹ మును దనప్రజచేతఁ జేటు మూఁడు నరేంద్రా. 230

ఆ. ధర్మరతులు సర్వనిర్మాణచతురులు౹ లౌల్యరహితులును నలంఘితాజ్ఞు
లును సునీతినిపుణులును గులజులు నగు౹ పరిజనములఁ బెనుపు పతికి హితము. 231

ఉ. కానిపథంబునం జనక కారుణికత్వము గల్గి శాంతిమైఁ
దా నడపంగ విప్రిన కుదాత్తధనం బొడగూడె నేని సం
తానము గూర్పు కర్షులకు ధర్మనిరూఢతఁ బంచి పెట్టి దు
ర్మానవిదూరుఁ డై పరఁగఁ బ్రాప్తుఁడు కౌరవవంశదీపకా. 232

చ. యజనము దానకర్మమును నధ్యయనంబును దస్యుహింసయుం
బ్రజ కనురాగ మొందఁ బరిపాలనసేఁతయు సంగరంబునన్
విజితవిభీతి మై నురవణించుటయున్ నృపధర్మముల్. గురు
ద్విజతిలకాయమాన సమరంబు సుధర్మము వీనిలోపలన్. 233

మ. గురుశుశ్రూషయు నాగమాధ్యయనముల్ గోష్ఠీనిరాసంబుఁ ద
త్పరతం బొం దొరయంగఁ దాఁ జొరమియుక్ భైక్షాశనత్వంబు స
ద్వ్రతకర్మంబులయందు రాగభరగాఢద్వేషముల్ లేక యీ
వ్వరితోడం బగ గాక యున్కియును భవ్యబ్రహ్మచర్యోక్తముల్, 234

శా. తానుక్ భార్యయు నేఁగుఁ జేరడవికిం దా నొక్కఁడైనం జనున్
మానాహంకృతు లూడ్చి నింద్రియములక్ మర్దించు నచ్చో జడల్
పూనుం దాపసశాస్త్రముల్ సదువు సల్పున్ గోష్ఠి తజ్జ్ఞాళితో
వానప్రస్థవిధాప్రవిష్టుఁడు ప్రజావాత్సల్యనిష్ఠాత్మకా. 235

శా. ఎచ్చో నైనను నిల్చు నాతలికి నేమేనిం గొనుక్ రాత్రి యై
నచ్చో నెమ్మి శయించు నగ్నిపరిచర్యం బాసి వర్తించుఁ దా
నిచ్చం గోరఁ డొకండు నింద్రియజయం బేపారుభోగంబులక్
మెచ్చుక్ మొక్కను నొల్ల కుండు యతి పేర్మిన్ నిర్మలుం డై నృపా. 236

క. తరణిశశాంకుల తేజః స్ఫురణము లేకున్నయట్లు భూజనములు ని
ష్ఫురదురితతఁ జెడ్పడుదురు। నరపాలకహితపాలనము లేకున్నక్. 237

క. రాజునకుఁ బ్రజ శరీరము। రాజా ప్రజకు నాత్మ గాన రాజుం బ్రజయుక్
రాజోత్తమ యన్యోన్యవి। రాజితులై యుండ వలయు రక్షార్చనలక్. 238

క. తనుఁ దాన తొలుత గెలువన్। మనుజపతికి వలయుఁ బిదప మార్తుర గెలువన్
మనమునఁ దలంచునది మును। దను గెలువనిపతికి గెలువఁ దరమే పగఱన్ 239

క. ఆరామాదికనిజసం। చారస్థలములకు దేశసంధులకుఁ బురీ
ద్వారములకు నగరికిని ధ। రారమణుఁ డొసగ్వఁలయు రక్షలు నియతిన్. 240

తే. అరులకడ నిజభూమియం దనుజతనుజ। బాంధవామాత్యమిత్త్రుల పాల వేవ
ధగుల వేగులఁ గాఁ బెట్ట ధరణిపునకుఁ। వలయు నొండొరు నెఱుఁగనివారు గాఁగ

ఆ. కయ్యమునకు నలదు కాల్దృవ్వ నధిప సా। మమున ఖేదమునను మార్దమనము
మైత్త్రిఁ జేసి చెఱిచి మేనడిఁ దప్పించు। కొను తెఱం గెఱింగికొనుట మేలు 242

చ. జనకుఁడుఁబోలె నర్మిలిఁ బ్రజం బరికించుచు షష్ఠభాగముం
గొనునది వారిచేత నరిఁ గోటివిధంబుల నాస్తదత్తులం
గని వనగోకులాకరవనగప్రముఖార్థకరంబు లారయం
బనుచుచు నన్నిటన్ ధరణిపాలుఁడు గన్నిడి యున్నఁ జెం పగున్ 243

శ్రీ

# మీ రా బా యి.

శా. కాలిందీతటి నిల్చి, ఱాలును గరఁగం జేయు నా వేణురా
గాలాపంబునఁ జొక్కి, లోకముల కాయాసంబు వోకార్చు నా
శ్రీలావణ్యమయస్వరూపమును, రాశీభూతకారుణ్యమున్
లీలాఖేలము, నామనఃపటమునన్ జిత్రింతు నశ్రాంతమున్. ౧

ఉ. శాంతుఁ, గృపానిశాంతు, నతసంసృతిగాఢతమోనిశాంతు, సా
చాంతసుధారసస్మృతయువచఃపరితోషితసర్వకోవిద
స్వాంతుని, బ్రహ్మతంత్రకలివైరి యతీశపదాభిషిక్తు, నే
సంతత మెంతు, ధూతరిపుషట్కనివేశకుఁ, గృష్ణదేశికున్. ౨

శా. శ్రీవత్సాంకపదంబుజాతవిలసచ్చేతస్కు, లోకోత్తర
శ్రీవత్సాన్వయదుగ్ధవారిధిలసచ్ఛీతాంశు, సౌశీల్యపా
రావారున్, వరసంస్కృతాంధ్రమధురవ్యాహారసత్సాహితీ
భావజ్ఞున్, శుభచర్యు, మజ్జనకునిన్ భావింతుఁ గృష్ణార్యునిన్. ౩

చ. పరమకృపావిశేషమునఁ బావనదైవతభాష నెంతయున్
దిరముగ నాకు నేర్పెడుసుధీవరులన్ గురులన్ దలంచి, సుం
దర మగుతిక్కనాదులయుదారకవిత్వరసంబుఁ గ్రోలి, యీ
చిఱుతతెనుంగుఁగబ్బమును జెప్పెదువాఁడ "ననంతకృష్ణుఁడన్" ౪

## కృతిసమర్పణము.

శా. నీకై పుట్టెను దొల్తనుండియును ని
న్నే భక్తిమీఱంగ నే
కాకారంబుగ సన్నుతించెను, ద్వదీ
యశ్రీపదాంభోజసు
శ్లోకస్థానముఁ జేరఁ గోరెఁ దుద, నీ
చ్చో నీ "మీరాబాయి" కృ
ష్ణా! కారుణ్యము మీఱ, లే దనక, దే
వా! యింత చోటీయవే! ౬

శ్రీ

# మీ రా బా యి.

క. సిర కిర వై యీభారత
ధర కంతయు నొక్క రాజధానిగ జగతిం
బరగుచు నుండెడుఢిల్లీ
పురమున నొకరాత్రి కొంతపొద్దరుగంగన్. ౬

క. ఒకయూరు గాక యొక్కొక
రొక దేశమునుండి వచ్చి యుండెడు దేశా
టకు లగువిరాగు లచ్చట
నొకసత్రమునందు విడిసి యుండి యొకటిగన్. ౭

శా. ఆయాసంబును దీర్ప నొండొరులతో నామోదము ల్మీఱ గో
సాయీ లందఱు నేపురంబున విశేషం బెద్దియో, మున్ను దా
మేయే దేశముఁ గాంచినారొ, యిఁక నేయేరాజు లెట్లుందురో,
యాయాచిత్రము లన్నియున్ వినుచుఁ దా మారీతిగాఁ జెప్పుచున్. ౮

వ. వినోదముగ నుండ నం దొకగోసాయి తనకనినవిచిత్రము నెల్లరకు వినిపింపఁ
దలంచి వినుం డని యి ట్లనియె. ౯

ఉ. ఎన్నియొ పట్టణంబుల మహీస్థలిఁ గంటిని గాని, యందుఁ బే
రెన్నికఁ గాంచి వైభవసమృద్ధులతోఁ గడు రాజభూమికిన్
వన్నె గడించునొక్క పురవర్యముఁ గంటి నయారె! యెన్న, మీ
రన్నగరంబు పేరు విని యైనను నుందురు చూడ కుండినన్. ౧౦

చ. కదలనినీటఁ గుల్కెడునగడ్తలు, చెల్వపుఁబూవుఁదోఁట లిం
పొదవెడుసౌధరాజములు నొప్పఁగ నప్పురరాజ మెంతయున్
జదు రగు నొక్కపర్వతవిశాలశిలాస్థలిపైన నుండి సం
పదఁ బొలుపారుచుండుఁ దలమానిక మై నగరంబు లన్నిటన్. ౧౧

తే. పేరఁ 'జిత్తూరు' నాఁగ నొప్పారు చుండు
నప్పురంబున, నొప్పలు సిప్పిలంగఁ
జిత్రతర మగు తెల్లతాచెక్కడములఁ
దీరి యుండెడునొక చిన్ని దేవళమున. ౧౨

ఉ. ఎల్లజగమ్ము లోలి జనియింపఁగఁ, బెంపఁగ, నొంపఁ గర్త యై
చల్లనిమాపులన్ వినతసంతతిఁ బ్రోచెడుదైవరత్న మా
వల్లవబాలమూర్తి గనుపండువుగాఁ బురణించు చుండెడున్
మెల్లన నాడుచున్ హొయలు మీఱఁగఁ బిల్లనగ్రోవిఁ బాడుచున్. ౧౩

చ. ఘన మగుప్రీతి మైఁ జరణకంజములన్ గొనవాల్క నాకుచున్
వెనుకల నున్నయావుపయి నీటుగ నిల్చి, కృపామృతంబులన్
జిలికెడుమందహాసములఁ జిందుచుఁ బిల్లనగ్రోవి నూదున
య్యనఘునివిగ్రహంబుఁ గనులారఁగఁ జూచిరొ తీరఁగా వలెన్. ౧౪

ఉ. అట్టిముకుందుమంజుచరణాంబురుహద్వయ మెప్పుడున్ మదిం
గట్టిగ నిల్పి యన్యమహికాంతులకుం దనయాన యాదలం
బెట్టినసొమ్ము గాఁగ, భుజవిక్రమసంపద నొప్పుచుండి య
ప్పట్టున మేలు నొక్కనరపాలకుఁ డిప్పుడు 'కుంభసిం' గనన్. ౧౫

తే. సరససంగీతసాహితీసరణి మిగులఁ
జతురుఁడై, హిందిభాషలో నతఁడు లలిత
మధురపదముల నొప్పెడుమంజుకవితఁ
జెప్ప నేర్చెను బుధులు నప్పప్ప! యనఁగ. ౧౬

ఉ. ఆయతసద్గుణాళి శ్రవణామృతకోమలగానచాతురిన్
బాయనికృష్ణభక్తి నతిమంజులసత్కవితన్ దలంపఁగా
నాయవనీశుకన్నఁ బదియంతలు మిన్న యనం దగున్ 'మీరా
బాయి' యనంగ రాణి యగు భామిని సర్వసతీలలామ యై. ౧౭

చ. అనుదిన మాసతీమణి హృదంబుజపీఠి ముకుందు నిల్పుచున్
జనపతిపత్ని తా నని మనమ్మున నెంచక కృష్ణసన్నిధిన్
దనయొనరించునట్టికవితన్ ఘనభక్తిని పాడు సుస్వర
మ్మున, వినువార లందఱును బొమ్మలచందము నొందునట్లుగన్. ౧౮

ఉ. కోమలవల్లకీధ్వనులకున్ నునువన్నెలు వెట్టు సుస్వర
శ్రీమహితంబుగా నితరచింతలు వీడి యపారభక్తి నా
భామలమిన్న నిశ్చలతఁ బాడుచు నుండెడుసొంపు నయ్యొ! నే
నే మనువాఁడ! దానిఁ దరమే పొడిమాటల నింత యం తనన్? ౧౯

—రసపుత్త్రప్రదీపకు లగురత్నసింగు మహారాజా గారికి.—
మహీపాలదేవుఁడు నమస్కరించి వ్రాయువిజ్ఞాపన.

రాణాసంగుఁడు మనకు చేసినయుపకారములను నేను మీకు జ్ఞాపకము చేయ నక్కఱ లేదు. మనము దురాచారములకు లోనై యంతఃకలహములఁ బెంచుకొని యిది వఱకే చెడిపోయినాము. రాజపుత్త్రస్థానము భరతఖండమున క్షాత్త్రమునకుఁ బేరువడి యుండియు నేఁడు దుర్మార్గుఁడు నీచుఁడు నైనవనవీరునకుఁ జేతులార రాజ్య మొసంగి యాతఁడు పెట్టుబాధలకు లోనై యుండవలసినదేనా? మానధను లైనరసపుత్త్రసంతతి వారిని వనవీరుఁడు బాధించుచుండ మనవంటిసంస్థానాధిపతులు చూచుచు నూరకుండవల సినదేనా? సంగునిపై విశ్వాస ముంచి మనయుద్ధరణమునకు నైన మనము పాటుపడ వలయును. రాణాసంగునిపుత్త్రుఁడు మహారణ్యమున దినఁ దిండియుఁ గట్టఁ గుడ్డయు లేక సంచరించుచుండ, మనము రసపుత్త్రుల మయ్యు పౌరుషము చంపుకొని వానికి లోఁబడి యాబాలునిదురవస్థను దొలఁగింప కుండుట న్యాయము కాదు. అజమీరుమహా రాజు మానసింగు మిమ్ముఁ బరీక్షింపవలయు నని పన్నినపన్నుగడ కాని నిజముగ మీరు వనవీరునకు సాయము చేయవలయు నని యాతనియుద్దేశము కాదు. ఒకవేళ మీరు తోడు సూప కున్న మీవారురాజ్యమునఁ గలరసపుత్త్రు లందఱు నుదయసింగునకు బాసట యై నిలిచి చిత్తూరుసింహాసనమున నతని నధిష్ఠింపఁ గంకణము కట్టుకొని యున్నారు. కావున మీరును వారితోఁబాటు బాలునిపక్షమునఁ బోరవలయు నని కోరుచున్నాఁడను.

ఇట్లు, మహీపాలదేవుఁడు.

అని మంత్రి జాబు చదివినతోడనే వనవీరుఁడు మండిపడి "ఏమీ! మహీపాలుఁడు మాపట్ల ద్రోహము దలఁచెఁ గా! అట్లైన నాతని నిప్పుడే రావించి చెఱసాలలో నుంచెద. నాపై నింత శత్త్రుత్వము వహించినయానీచునిఁ బరిమార్చినను బాపము లే దని కోపముతోఁ బలికి, యీలేఖ మీ కెట్లు లభియించె నని మానసింగు నడిగెను. అంతట మానసింగు తన కాలేఖ మాధవసింగు చేసినప్రయత్నమువలనఁ జిక్కె ననియుఁ గ్రోధముఁ జూపుట కిది సమయము కా దనియు రసపుత్త్రులు క్రోధావేశపరవశులై సమయమున కెదురు చూచుచున్నా రనియుఁ గావున శాంతమునఁ గార్యము సాధింపఁదగు ననియు వనవీరున కుపదేశించెను. ఆయుపదేశముల విని వనవీరుఁడు కర్తవ్యమును గూర్చి యోజింపుఁ డని మానసింగుతోఁ బలికెను. అంతట మానసిం గిట్లుత్తరమిచ్చెను.

"మిత్త్రుఁడా! మించినదానికి వగచి యేమిప్రయోజనము? చారులవలన ననుదిన మును రసపుత్త్రులు చేయుప్రయత్నములు మనకుఁ దెలియుచునే యున్నవి కదా! జయపాలమహీపాలురు మీకు శత్త్రువు లని మీ రిదివఱకే యెఱుంగుదురు.

వన—అవును. నే నెఱింగియుఁ జేరఁదీసి సామవాక్యములఁ బలికి యెన్నఁటి కైన వారు మనకు లోఁబడుప్రయత్నములఁ జేయుచుంటిని.

మాన—అట్లు చేయఁ దగదు. వారు మీకు పక్కలోనిబల్లెమువంటివారు. మోసము వాటిల్లును. కాన నిఁక ముందు చేరఁదీయ వలదు. మఱియు హరిదాసుఁడు చారుఁడు గాక నిజముగ వర్తకుఁడే యై యుండవచ్చును. ఉదయసింగును జంపి తెచ్చి నచో వానిమాటలను మనము తప్పక నమ్మవలసినదే.

వన—ఆవిషయమై సందేహింపఁ బని లేదు. ఒకప్పుడు మనశత్రులు మిత్రులవలె మెలంగుచు మనపై నభిమానము జూపువారికిని మనకును మిత్రభేదము చేయఁజూతురు. మీ కావిషయముల నెఱిఁగించినవా రట్టివా రై యేల యుండఁగూడదు?

మాన—అట్లు చేయుటయు సహజమే. ఆకారణముననే హరిదాసునివిషయమై నాకు సంశయము వొడమినది. మిముబోటి రాజనీతివిశారదులు వానిని బరీక్షించినఁ గాని చేరదీయ రని యెఱింగియు నిట్లు సందేహించితిమి.

వన—మన మందఱను సంశయింపవలసినదే. మనమనోభావమును వెల్లడి చేయక పెరవారియాంతరంగికము లైనభావములఁ దెలిసికొనుటకై యొకప్పుడు ప్రేమాస్పదము లైనమాడ్కులఁ జూచి తియ్యనిమాటలఁ బలికి వారిహృదయమును గరగించి మనపైఁ బ్రేమ గలుగునట్లు మెలంగినఁ గాని కార్యములు చక్కఁబడవు. కావున నెల్లరను నే నట్లు చూచుచుందును. కాని మనము ముందు చేయవలసిన ప్రయత్నములఁ దెలియఁ జేయవలయు.

మాన—ప్రయత్నముల కే మున్నది? కమలమియరుకోటసమీపమున నరణ్యములో నున్నయోగివద్ద బాలుఁడు పెరుగుచుండె నని తెలిసినది కదా! మనము చారులఁ బంపి యావిషయమును దెలిసికొనవలయు.

వన—అట్లు చేయుట మంచిది. మన మీదినముననె చారులఁ బంపవలయు.

మాన—మే మీదినమునఁ దిరిగి పోవలయును. నే నిరువురు సేవకుల మాఱువేసములతోఁ బంపెదను. వారికిఁ దోడు మఱి యిరువుర నిచ్చి కమలమియరునకుఁ బంపుఁడు.

అని మానసింగు పలికినవచనముల నాలించి వనవీరుఁ డట్లు పంపుట కియ్యకొని వారిని లోనికిఁ దోడ్కొనిపోయి యుచితమర్యాదల'' సాదరించెను. మానసింగుమాధవసింగు లిరువురు నాదిన మచ్చట గడపి మరునాఁ డుదయమునఁ బయన మై జయపురమునకుఁ బోయిరి. వారు చనినయనంతరము వనవీరుఁడు సోనిగుఱ్ఱసంస్థానాధిపతిని తనవద్దకు రావించి దండింపవలయు నని నిశ్చయించుకొని తగినప్రయత్నములఁ జేయుచుఁ బ్రొద్దులు పుచ్చుచుండెను.

# పదియవ ప్రకరణము

"మ. హాలికుం డోపి సమస్తబీజముల నయ్యైవేళలం జల్లుచో
నెలమిం బుట్టినకోమలాంకురముల న్వీక్షించి మున్మున్నె దాఁ
దెలియున్ సస్యఫలంబు; లాకరణి నర్థిన్ బుద్ధిమంతుండు మ
ర్త్యులయాకారము చూచి నిశ్చయము సేయున్ దన్మనోవృత్తముల్."

(పంచతంత్రము)

నాఁ డారావళీపర్వతమునఁ గలమందిరమునుండి బయలువెడలి మహారణ్యమునఁ బడి భైరవునితోఁ బ్రయాణము చేసనవీరసేనుఁడును, పున్నాబాయియు, బాలుఁ డగునుదయసింగును గమలమియురుకోట కుత్తరమున నున్నకాంతారమున వసియించిననారాయణస్వాములవారిమఠమును జేరిరి. నారాయణస్వామి దేశసంచారము చేసి లోకజ్ఞానసంపన్నుఁడై దయాసత్యములు గలిగి ప్రవర్తించుమహానుభావుఁ డనియు సకలశాస్త్రపారంగతుఁ డనియు విశేషించి రసపుత్త్రియౌన్నత్యమునకుఁ బాటుపడుచుండె ననియు విని మీవారురాజ్యమునఁ గలరసపుత్రవీరులు వానిపై భక్తి గలిగి మెలంగుచుండిరి. కమలమియారుకోటలో నాఁడు వసియించి యున్న 'అసాసా' యనువర్తకుఁడు నారాయణస్వాములవారియెడ భక్తి గలిగి మెలంగుటయే గాక వానికి వలసినయాహారపదార్థముల నొసంగుచు వివిధోపచారములఁ జేయుచుండెను. పున్నాబాయి బాలుని వెంటఁ బెట్టుకొని భైరవునితోఁ దనమఠమును జేరిన దాదిగ నారాయణయోగి బాలునియెడ దయ గలిగి యెట్లైన నాతనిఁ జిత్తూరురాజ్యమునఁ బ్రతిష్ఠింప వలయు నని సంకల్పించుకొనెను. ఉదయసింగు నారాయణయోగిమఠమును జేరిననాటనుండియు విద్యాభ్యాసముఁ జేయుచు స్వాములవారియాజ్ఞ శిరసావహించి మెలంగుచుండెను. నారాయణస్వామియు వానికి విద్య గఱపుటయే గాక సమరధర్మములఁ గూడ నుపదేశించి వీరజనాగ్రగణ్యునిఁగఁ జేసెను. స్వాములవారియనుగ్రహమున నుదయసింగు తనజీవయాత్రలోఁ బదునెనిమిది వత్సరము లిట్లు గడపెను. ఆ యేండ్లప్రాయమునాఁడు చిత్తూరుకోట బాసి, మహాసాహసమును జూపి వీరాధివీరులకు మార్గదర్శిని యైనపున్నాబాయిపోషణమున నిట్లు దినదినాభి

వృద్ధిఁ గాంచుచున్న యుదయసింగును నారాయణయోగి కన్నపుత్త్రుని వలెఁ గాపాడుచుండెను. స్వాములవారిబుద్ధిబలమును బున్నాబాయిమనోధైర్యమును భైరవునిసంఘబలమును దోడ్పడి యుదయసింగును దినదినాభివృద్ధిఁ జేయుచుండఁ జారులవలన నుదయసింగు వార్తల వినుచున్న వనవీరుని దేహబలము నానాఁటికి క్షీణించుచుండెను. నారాయణయోగిమఠమున నున్న యుదయసింగునకు సామంతరాజులలోఁ గొందఱు సాయపడియున్నా రనియు, వారిసాయమున నుదయసింగు తనపై దాడి వెడలు ననియు నెఱింగిన నాఁటనుండి వనవీరునిపరితాప మతిశయించెను. కాని చిదానందయోగి వానిని సంహరించి తెచ్చెద నని వాగ్దానము చేసి యుండుటచే వనవీరుఁ డించుక మనశ్శాంతి గలిగి మెలంగుచుండెను.

ఇట్లుండ నొకనాఁటిసాయంకాలము నారాయణయోగి తనమఠమున కెదుట నొకసహకారముక్రింద వేదికపైఁ బున్నాబాయియుదయసింగులతో నాసీనుండై వీరసేనభైరవులు తన కెదురుగఁ గూర్చుండ వనవీరునిమాయోపాయంబులఁ జిక్కువడక మెలంగునుపాయంబుల యోజించుచుండెను. ఉదయసింగు పున్నను చూచి "అమ్మా! చిత్తూరుకోటరామణీయకము చెన్నుతరిగి యుండె నని నుడివితివి. అది యెట్లుండెనో తెల్లియఁ జేసి నన్నానందింపఁ జేయుము" మని యడిగెను. ఆపలుకుల నాలించి పున్న బాలుని జూచి "చిత్తూరుకోటసౌందర్యము వర్ణనాతీతమై యీవంశమువారి కానందము గలిగించినది. నీవును నాకోటలో విహరించి వినోదించుదినములు సంప్రాప్తించును. అప్పుడు కోటగోడలయౌన్నత్యము రాచనగరులరామణీయకము నీవ చూడఁ గలవు. నేను వర్ణించి చెప్పిన నేమి ప్రయోజనము? ఎట్లైన నాకోటలో నారత్నసింహాసనమున నిన్ను బ్రతిష్ఠించి తీరవలయు" నని నుడివెను. ఆనుడువుల విని యుదయసింగు "మొన్న నీవు పోవునప్పుడు నన్నేల నీవెంటఁ గొంపోవైతివి? నీవెంట వచ్చినచో నీకుఁ దోడ్పడి యుండుటయే గాక చిత్తూరుకోట చూచుభాగ్యము గూడ నాకు లభించి యుండును గదా" యని పలికెను. ఆపలుకుల విని పున్న యుదయసింగుతో నిట్లనియె.

"నాయనా! నీ కట్టిభాగ్యము తప్పక లభించును. కాని యాదినములలోఁ నిన్ను జిత్తూరునకుఁ గొంపోయినచో మోసము వాటిల్లకుండునా? వనవీరుఁడు నీరాక నెఱింగినచో నిన్ను బ్రాణములతోఁ బోనిచ్చునా?"

ఉద — మనపక్షము బూనినరాజపుత్త్రులసాయమున వనవీరుని నేనే తెగటార్చి సింహాసనమునఁ గూర్చుండుట తటస్థించు నేమో యని నీ వేల తలంపఁ గూడదు?

పన్న — అట్లు జరుగుట సులభముగఁ బొసంగదు. రాజనీతివిశారదుఁడ వయ్యు లోకజ్ఞాన మంతగ లేకుండుటచే న ట్లనుచుంటివి. కాని వనవీరుని నేన తిరుగ బడినచోఁ జిత్తూరుజను లేమి చేయ గలరు? సమయము వచ్చువఱకు శాంతము వహించి మంచితరుణమునఁ దిరుగఁబడుట రాజధర్మము. కార్యముల సాధించువారు సమయోచితము లైనమాటలఁ జెప్పి తమయుద్యమముల మాటుపెట్టి మార్తురఁ బరిమార్చుట యుత్తమోత్తమ మని నీ వెఱింగియు ని ట్లనఁ జెల్లునే?

ఉద — ఆవిషయము లన్నియు నే నెఱుంగుదును. గురువు లగునారాయణస్వాములవారును జిన్నతనమునుండియుఁ బెంచి పెద్దఁ జేసిననీవును బోధించినరాజధర్మముల నెఱింగియుఁ జిన్నతనపుచాపల్యమున న ట్లంటి. అది య టుండ మాధవసేనుఁడు మనపక్షము బూని పని సేయుచుండుట వనవీరునకుఁ దెలియ లే దని తలంచెద.

పన్న — ఆవిషయము వనవీరుఁ డెఱింగియుఁ దెలియనివాఁడ పోలె నటించుచున్నవాఁడు. మాధవసేనుఁడును వనవీరునిమనోభావము నెఱింగి వర్తించుచున్నవాఁడు.

ఉద — అజమీరురాజు దుర్వినీతుఁ డై మెలఁగుటయే గాక నన్ను సంహరింపఁ బ్రతిన వట్టినాఁ డని విన్ననాఁటనుండియు వానిని సంహరించి తీరవలయు నని సంకల్పించుకొన్నాను. కాన మీరు పోవునపుడు నన్ను గొంపోవలయు.

నారా — బాబా! నీ వెంత సాహసికుఁడ వయినను నిట్టికార్యముల సాధించుసమయమున మావెంట రాఁ జనదు. నిన్ను సంరక్షించుటకై యిన్ని పాట్లుపడుచుంటి మని నీవుమాత్రము నెఱుంగవా?

ఉద — స్వామీ! పక్షులు తమపిల్లలకు ఱెక్కలు వచ్చువఱకుఁ బెంచి పిదప వాని యండనుండి యేయపాయము రాకుండఁ గొంతకాలము కాపాడి యావెనుక వానిని విడిచిపుచ్చును. గాన మీరును న ట్లె చూచుచు నాచే నన్నిపనులఁ జేయించుట సమంజస మని తలంచుచున్నాను. కాన నేనును మారువేసముతో మీవెంట రావలె నని యున్నది.

నారా — (చిఱునగవుతో) బాబా! నీ వింతవాఁడ వైతివి గదా యని సంతసించుచున్నాను. కాని కొంతకాలము నీవు వేచి యుండుము. వనవీరుఁడు రాజనీతివిశారదుఁడు.

మ్లానిమహాయోపాయంబుల నెఱుంగుటకు నీకు శక్తి చాలదు. ఇంతకాలమునుండియుఁ జేసినకృషి యంతయు నొక్కలోపమున నిష్ఫల మై పోవును. కాన నీవు నానుడువుల నాలించి యట్టికోరికె మాని యాభిల్లులతోఁ జరియింపుముఁ బ్రొద్దులు పుచ్చుట యుచితము. మఱియు జయపాలుఁడు, మహీపాలదేవుఁడు మున్నగుసంస్థానాధిపతులు నీకు దోడై సంకులసమరము గావించి చిత్తూరుసింహాసనమున నిన్నుఁ బ్రతిష్ఠింపుదినము లచిరకాలమున సంప్రాప్తించు. అంతవఱకు వేచి యుండుము.

భైర — స్వామీ! సమయమున కే మున్నది? రాణావారు దాడివెడలినచో మా భిల్లు లందఱును వెంట రా సంసిద్ధు లై యున్నవారు. కాన నెప్పు డైనను వనవీరుని బరిమార్పఁ గలము.

ఉద — భైరవా! ఈఖడ్గము నాహస్తమున నుండ నేమియుఁ గొఱంత లేదు. పగతురఁ బరిమార్చి రాజ్యమును సురక్షితముగఁ జేయుటకు సంసిద్ధుఁడ నై యున్నాను. కాన స్వాములవారియనుమతిని బడయుము.

నారా — భైరవా! నీవు లోకజ్ఞానము లేనివాఁడవు. ఆతఁడు చిఱుతప్రాయమువాఁడు. కాన మీయిరువురవచనములు సమంజసములుగ లేవు.

అని యేదియో నుడువుచుండ గుఱ్ఱములడెక్కలచప్పుడు వారికి వినవచ్చెను. తోడనే భైరవుఁడు లేచి చూచునప్పటికి ముువ్వురుమనుజులు హయములపై నధిరోహించి మఠమువైపునకు వచ్చుచుండిరి. నారాయణయోగియుఁ బున్నాబాయియు వారిని పరీక్షించి వా రెవ్వ రై యుందురా యని తలంచునంతలో వారు మఠమును సమీపించి ఘోటకంబులనుండి దిగి నారాయణయోగిని జూచి సమస్కరించి యెదుట నిలిచిరి. తోడనే యోగి మీ రెవ్వ రనియు నెందుండి వచ్చుచుండి రనియు నడుగ నందొకఁ డిట్లు ప్రత్యుత్తర మిచ్చెను.

"అయ్యా! మేము చిత్తూరుపురవాసులము. నా పేరు వసంతసింగు. నేను రాజపుత్రుఁడను.

రెండవవాఁడు — అయ్యా! నా పేరు కుమారసింగు. నేనును నామిత్రుఁడు మదనసింగును గలిసి వసంతునితోఁ గూడ మీదర్శనార్థము వచ్చితిమి. దేవరసందర్శనమునఁ గృతార్థుల మయితిమి.

సారా—మీరు నాకడకువచ్చుటకుఁ బని యేమి కలిగెఁ?

మదన—(చిఱునగవున) ఏమియు లేదు. మహారాణాసంగుఁడు దేశమును బరిపాలించినకథల మానారాయనగారును మఱికొందఱు పెద్దలును వినిపింప విని యట్టిమహానుభావునివంశమును దుర్మార్గుఁ డైనవనవీరుఁడు నాశము చేసె నని మిక్కిలి దుఃఖించి నాము. కాని—

వసం—స్వామీ! పున్నాబాయి బాలుఁ డగునుదయసింగును రక్షించె ననియు నతఁడు రసపుత్త్రిలసాయమున నెక్కడనో పెరుగుచుండె ననియు మాపురవాసు లనుకొనుచుండ విని సంతసించితిమి.

కుమా—అట్లు వినుటవలన గలిగినసంతసము దినదినాభివృద్ధి యై యుదయసింగును జూడవలయు ననుకాంక్షను బలపరుప మేము వాని నెట్లు జూడఁ గలమా యని తలంచుచు నొక్కనాఁడు మంత్రియగు మాధవసేనునితో ముచ్చటింప నాతఁడు మాయెడఁ గరుణ కలిగి—

మదన—"చిఱుకాలమునుండి రసపుత్త్రిలయౌన్నత్యమునకు బాటుపడుచు దుర్మార్గుఁ డగువనవీరునిమాయోపాయంబుల జిక్కు పడక మేవడి దప్పించుకొని మెలంగుమీరు కోరినకోరికె నచిరకాలమునను దీర్చెదను. ఉదయసింగును మీరు చూచుదినములు సమీపించుచున్నవి." అని పలికెను.

వసం—ఆపలుకుల నాలించి మహాత్మా! వారు వసియించినతావు మా కెఱింగించిన నొక్కతూరి యుదయసింగును బున్నాబాయిని జూచి రాఁ గల మని మేము బతిమాలాడ నామహానుభావుఁడు దయాంతరంగుఁ డై మా కెఱింగించె.

కుమా—స్వామీ! మీదర్శనమునను బున్నాబాయియుదయసింగులదర్శనమునను మేము కృతార్థుల మయితిమి. ఇప్పటికి మాహృదయములు శాంతమును బూని స్వస్థతఁ జెందినవి.

పున్నా—అయ్యలారా! కూర్చుండుఁడు. చాలదూరమునుండి ప్రయాణము చేసి యుండుటచే నలసినారలు. పానీయంబున కుదకము గొని వత్తునా?

వసం—అమ్మా! నీ వాసలగు శౌర్యరసమును గోత్రి రాజస్థానము నుద్ధరింపవలయు ననియే వచ్చినాము. కావున మాదప్పి తీర్పవలయు.

సారా—ఉదయసింగు నాకడ నున్నాఁడని మాధవసేనున కెట్లు తెలిసెను?

మదన — హరిదాసునివలనఁ దెలిసెను.

నారా — హరిదాసుఁ డెవ్వఁడు?

కుమా — ఆరహస్యము లన్నియు మాకుఁ దెలిసియే యున్నవి. మీ మేలుంగనిది యొక్కటియు జరుగుట లేదు. కాన దేవర యావిషయమున ననుమానింపఁ బని లేదు. ఈబాలుని జూచి యానందించితిమి. అదియ చాలును. మేము మీ రనుమానించినచో నిప్పుడే పోవుటకు సంసిద్ధుల మై యున్నాము.

నారా — అయ్యా! చాలదూరమునుండి యాయాసపడి వచ్చినారు. కాన మీరు నేఁడు నే నిచ్చు నాతిథ్యమును గ్రహియించి మీ యిచ్చఁ జరియించుట న్యాయము.

అని నారాయణయోగి పలికినతోడనె యాపురుషులు సమ్మతించిరి. అంతట యోగి యుఁ బున్నాబాయియు మఠమును బ్రవేశించిరి. ప్రవేశించి బాలుఁ డగునుదయసింగును లోనికిఁ బిలిచి యాముప్పురను గూర్చుండుఁడని నియమించి యుదయసింగుతో నేవియో కొన్నిరహస్యముల ముచ్చటించి నారాయణయోగి కొంతసేపటికి నాముప్పురను లోనికిఁ గొంపోయి భైరవుని గుమ్మముకడఁ గూర్చుండఁ బనిచి వారితోఁ గలిసి భుజియించెను. అనంతరము నారాయణయోగి వారిని పన్నుండ నియమించి కొంతవడికి మఠము వెలుపలకు వచ్చెను. తోడనే పున్నాబాయియుదయసింగులు వానివెన్నంటి వచ్చిరి. అప్పుడు రెండుజాములరాత్రి యయ్యె. నక్షత్రములు మినుకుమినుకున మెఱయుచుండె. ఆమహారణ్యంబున బలిసినవృక్షములనడుమ నిరికియున్న చీఁకటు లానాఁడు విజృంభించి లోకమును గాఢాంధకారము గావించెను. ఆసమయమున నారాయణయోగి యుదయసింగును బున్నాబాయియుఁ దన్ను బరివేష్టించి యుండ భైరవునిఁ బిలిచి "భైరవా! వీరు రసపుత్రులు కారు. వీరిపలుకుల నాలకింప నాకు వీరు వనవీరునిచేఁ బంపఁబడినవారు లనియు, మాధవసేనునిచేఁ బంపఁబడినవారు కారనియుఁ దోఁచుచున్నది. ఆవిషయమున సందేహింపఁ బని లేదు. వనవీరుఁ డుదయసింగును జూచి రమ్మనియు మనప్రయత్నములఁ దెలిసికొనవలసిన దనియు నిదివఱ కెందఱినో బంపినాఁడు. నేఁడు వీరిని గూడఁ బంపి కొన్నిరహస్యములఁ దెలిసికొనఁ బ్రయత్నించుచున్నాఁ డని నేను నమ్ముచున్నాను. కాన తప్పక వీరిని బంధింపఁ వలయు" నని పలికి భిల్లులఁ గొందఱను వెంటఁ బెట్టుకొని తక్షణము రావలసిన దని భైరవున కాజ్ఞాపించి వీరసేనుని తోడిచ్చి పంపెను.

నీవు వచియించినవిధంబున మేము త్రిపథగావిహారశాలినుల మగు రాయంచలము. రుక్మిణీతనయా! ఏవిషయమునం దైనను నీచూపునకుఁ దప్పు గలుగునా? మేము కాశ్యపుల మగుటచే మమ్ము జిష్ణుండును మాజనకుం డగుకృష్ణుండును మాయెడ నావంతయు సంకోచము నందక యెట్టికార్యంబున కైనను నిట్టుల నియోగించి పంచి పడుపుకొనుచుందురు; నీ వనఁగ జనార్దనుం డనఁగ భేదము లేదు. కాన నేను బోయెడు కార్యంబును నీవంటియోగ్యునకు విన్నవించిన మోసంబు కా దని యాయేకాంతంబు విన్నవింప సాహసించితిని. మే మిచ్చటఁ బ్రసంగవశంబునఁ దడయుటకు వీలు కాదు; మేము పోయి వచ్చెద'' మనిన బ్రద్యుమ్నుండు ''మీ రరిగెడుకార్యం బేరికి నుడువ నర్హంబు గా కున్న పోనిండు. ఆతం డె యితం డనుకొంటిరి; పూర్వ మాప్రసంగం బెచ్చట నేకారణంబున రాఁ గారణంబు గలిగె; అది యైనను వచియింపఁ దగినదేని ప్రయాణంపుజాగు వికారంబు నుద్భవింపఁ జేయ దేని వినువుకొనక నాయం దనుగ్రహించి నిమేషం బాగి వివరింపు'' మనుడు నా రాయంచగరిత ''రహస్యం బైనదియు వచియింపఁ గూడనిదియు నగు; భవదీయప్రశ్నంబున కనుగుణం బగుప్రత్యుత్తరం బొసంగ కుండుట మేలు గాదు. నీవు మాధవపుత్రుండ వగుటఁ జేసి నీ సందేహ నివృత్తికై మేము పోయెడుప్రయోజనంబును నీప్రసంగవిశేషసౌభాగ్యంబును వివరించెద నాలకింపు''మని వచియింప నుంకించి శంకించి నలువంకలకుం దిలకించినదానిసూచనఁ గ్రహించి మీనకేతనుండు తనపరివారసముదాయంబునకు సన్న నేయ దానివెంబడి పరిజనపరిహాస కాదిబృందం బాముఖవికాసోచితంబుగ నడివడిఁ గడు నెడముగఁ గడువ, నంత రాయంచ గంతు నుపలక్షించి పంచదారను మించుతనమంచిమాటలసంచు నంచితంబుగఁ గాంచి సంతసించుట నెఱింగి ''కందర్పా! వజ్రనాభుం డనుదనుజుని వధియింప బహుదినంబుల నుండి యింద్రుఁడు నుపేంద్రుఁడుఁ బ్రయత్నించుచున్నవారు; తమకంటె ముందుగ వాఁ డేమి కీడు మూఁడఁ జేయ నున్నవాఁడో కడు వడి నెఱింగి వేగ నడప నన్ను నియమించుటచే నే నిప్పు డచ్చటి కరిగెద'' నని వక్కాణింప విని యాతం ''డాహా! యీకార్యంబు దుర్ఘటం బైనదిగ నెంచి వారిరువురు భీతిల్లుచున్నచందంబు గానుపించు చున్నది. మే మున్నసంగతి మఱచిరా లేక నిర్వహించుసమర్థత మాయెడ లే దని తలఁచిరా? ఏల వీరి కీవెఱ్ఱి? ఇది యేపాటికార్యము? తమహితంబు తా రెఱుంగరు కాని యందులకు న న్నొక్కనిని నియమించినచో నిమేషంబునఁ దమనియోగంబుచే నాపలుగు

రక్కసియుం క్క్రడఁగింప కుందునా?'' అని పొంకంబుగ బింకంబు లాడి ప్రద్యుమ్ను నవలోకించి శుచిముఖి యంతరంగంబున నుప్పొంగుచు "నింద్రమాధవులచే ననయంబు బిట్టుగ గట్టియోజనముఁ జేయఁబడుదానవుం డెట్టిబలాఢ్యుండో యనికోచవాఁడు చందంబున డెందంబున మందంబు నొందక ధీరుండ వై న న్నొక్కనిఁ బంపిన వాని నంతంబు నొందింతు నని పలికిన నీబంటుతనం బెంతయు వర్ణనీయంబు. రణశూరుండవు తనతో నెనుదియ్యాక సమానంబుగ యుద్ధంబు జేయ సమర్థుం డగు పోటుబంటు జాణతనంబునకు కౌతుకంబుఁ జెంద కుండునే? నీ వయ్యసురేంద్రుతోడ సమరంబుఁ గావించుట యుచితంబె. యోగ్యా లయోగ్యం బగుకయ్యంబున కియ్యకొనరు గాని సహేతుకంబుగ నుండెనేని తమంతఁ దామె యుద్ధంబునకు సిద్ధం బగుదురు. ఇదియ్యె గదా పిరికికండ లేనిబిరుదుమగలలక్షణంబు. అది యటుండ, నీప్రసంగంబు మున్ను వచ్చిన తెఱంగు వివరించెద నాలకింపుము.

కొండొకకాలంబునుండి యనారతంబు వజ్రపురంబున కాహారంబునకై యే మరుగుచుందుము. ఒక్కనాఁ డాపురీపరిపాలనాధ్యక్షుం డగు రాక్షసునిపుత్రిక యంతఃపురసామీప్యవిహారవనవృక్షచ్ఛాయల స్వేచ్ఛావిహారలాలస యై యొక్కలతాకుడుంగంబున వయస్యతోడం గూడి బహువిధంబుల రసోదంచితసల్లాపంబు లాడుచున్న యవసరంబున, నాయన్నులమిన్నం గాంచి తిర్యగ్జాతి నయ్యు నమందానందకందళిత హృదయారవింద నైతి. ఆవధూసౌందర్యసౌకుమార్యం బే మని వర్ణింతు? అవిశేషంబు వర్ణింప నావిద్యాచాతుర్యంబు తడబా టొందెడి మాన దైనను నానేర్చుకొలంది నభివర్ణింతు నాలకింపుము. అజవరాలి దేహకాంతి జాళువాపసిండిని నిరసించుచుండ మందస్మితసుందరవదనారవిందంబున కందం బగుచందంబున నాసాభరణంబున నెలకొని యున్నయాణిముత్యం బుత్తరోష్ఠంబుపై నటియింప, శ్రీకారంబుల కిర వగుకర్ణంబుల నమర్చినరత్నభూషణంబులకాంతి చెక్కుటద్దంబులఁ బిక్కటిల్ల, నింద్రనీలంబుల నపహసించుముంగురులు లలాటపార్శ్వంబులఁ జిందులాడ, రక్తవర్ణంబు కపోలంబులపైఁ జెంగలింపఁ, జందనాగరుచర్చలపరిమళంబుతోడం గూడి దేహసౌరభంబు వెలువడి పద్మినీజాతి నిరూపణంబు జేయుచుండె. ఆమోహనాంగిగాత్రమాధుర్యసుధారసధారల నెన్న వాగ్దేవతోపాసనాపుణ్యంబున నానైపుణ్య మలవడినట్లు పొడకట్టు. నడలం దలంచిన మాకును బరాభవంబు సిద్ధించక మానదు. శరీరమృదుత్వంబు శిరీషపుష్పంబుల

నీరసించు. శుకశారికాహారంబును వీరువలుకులును, చిలుకంపుచెలువలం గేరునూగారును రమణీయవరాంగంబును గలిగి మెఱయుచుఁ త్రిలోకసంస్తవనీయం బగుచున్నది. ఈయంశం బెఱుంగక సరసాగ్రేసరు లగుకవికులశ్రేష్ఠు లొకవేళ శృంగారరసప్రధానం బగునటుల నెట్టివస్తువులతో నామెయంగంబులఁ బోల్చి వర్ణించినను హాస్యాస్పదంబుఁ బొనరించుట యగును గాని పొగడుట కాదు. ఒకవేళ నాకలోకవాస్తవ్యురా లగురతిసతి యాకాంతాతిలకంబున కీడగు నని చెప్పినఁ జెప్ప నొప్పును గాని మానవలోకసంచార తిర్యగ్జంతుసమవచోవైభవ యనియుఁ, గ్రూరవ్యాళసదృశరోమాళి యనియు వచింప, నీచోపమ యగుం గాని స్వభావోక్తి గాదు. ఆయమృతంపుఁబావి, ఆసొగసులదీవి నభివర్ణింప శేషునికైన నలవి కాదు. ఆత్రిలోకసుందరియవయవంబుల నభివర్ణింప మానవులోపుదురా? అట్టియెడ నావంటితిర్యగ్వనిత యీయంశంబు వర్ణింప బూనుట మిక్కుటం బగునాయాసంబునకే కారణం బైనను నాసుదతీశృంగారవాహినిలో నీవంటిమోహనాకారుం డీదులాడుచుండఁ జూచువారలకనుదమ్ముల కెంతయు నొప్పిదంబుగ నుండు ననునమ్మికచే నాయసమానవిలాసంబు వేఱువిధంబుగఁ జెప్పు తెఱవు సిద్ధింపమిం జేసి స్థాలీపులాకన్యాయంబుగఁ దేటతెల్లంబుఁ గావించితి. అంతియె కాని వేఱు కాదు. అపూర్వశృంగారకళావిలాసంబుచే నొప్పుపరిపూర్ణావయవంబులఁ బ్రపంచానుభవపరిజ్ఞాతలు సహితము డోలాయమానమానసులు కాఁ గలరు కాని యీయవయవసౌకుమార్యసౌందర్యం బేవస్తుసముదాయమున కీడు వచ్చు నని నిశ్చయింప నేరరు. ఆపద్మగంధిని పద్మభవుండు నేరెకేటిపసిండిధాళధళ్యంపు లగ్గును, వెన్నెలతేటనిగ్గును, నరవిందమృదుత్వంపుజగ్గును పోదివి యమృతంబు పదునిడి తనహస్తనైపుణీవిశేషంబు బయల్పడ నిర్మించెఁ గా కున్న నింత విడంబించునా? ఇట్టిరామణీయకం బెందును గానరాదు. నాప్రజ్ఞాప్రభావంబున నావరవర్ణినియవయవసౌకుమార్యంబు వర్ణింప లేకుంట సామర్థ్యంబు లేమిం జేసి కాదు. నన్ను భారతీమతల్లి వాఙ్మహిమంబునఁ దనయంతటిదాని నొనరింప నిచ్చవొడమి హంసవంశావతంసుం డగు సారంధరుం డనునాజనకుని రావించి నన్ను దనయొద్ద నుంచున ట్లొడంబరచి ముద్దుగఁ బెనుపఁ బెఱుగుచు నాయమప్రసాదంబున సమస్తవిద్యలసారం బెఱింగి సమయానుకూలవచస్సందర్భంబున వరలుచుండునాముఖవచోవైఖరి శబ్దసౌష్ఠవపూరితం బని గ్రహించి నాకు శుచిముఖి యని నామం బిడియె.

అంతఁ గొండొక కాలంబున వాణీమహాదేవి రాణివాసనివాసి యగునొక్క రాజకీరంబుతో వాగ్వాదంబునకై కవిత్వంబుఁ జెప్ప నియోగించిన నేనును నందుల కియ్యకొని సరసవచోవిభవంబున నుపక్రమింపఁ దలపడి వాదించిన నాసామర్థ్యంబున కెంతయు వింత నొంది మంతనంబున సంతసం బంది నాదు రెక్కల నాయమ మృదుహస్తంబున నిమురుచు నాదరంబున నా కుపమాతిశయోక్తి కామధేనుబిరుదం బొసంగి యాభువనైకమాత తల్లిఖితనూపురంబు మదంఘ్రి నలంకరించె. "చూడు మిదియె నాబిరుదం" బని తనపాదాలంకృతనూపురంబును వర్ణనీయనికాయంబును దిప్పి నారాయణనందనునకుం జూపి "ఇట్టి నాపలుకులను సహిత మా దనుజకన్యాసౌందర్యంబు వర్ణింప నసాధ్యం బయ్యె. ఆజగన్మోహనాంగియాకారంబు చిత్రపటంబున నైన లిఖియించి చూపుద మన్న నేయుపయంబును భావన చేయుద మన్నను నాయంగరామణీయకంబుచే మనం బానందంబునం దొప్పదోఁగి నయనంబులం దానందాశ్రులు గ్రమ్ముటచే బుద్ధి పరాయత్తంబుఁ జెందుతరి నాలలనామణిరూపు రచియింప నేరితరంబు? ఆతరుణీమణిరూపురేఖలఁ జిత్తరువున వ్రాయు నేర్పు నీశ్వరున కైన నలవడ దే నేనిఁ దత్తుల్యనారీరత్నము నెందేని శతానందుండు సృజియింపక యుండునా? చతురాననుం డక్కన్యకాలలామంబు తనసృష్టియందలిది కాదనియు, కాత్యాయని యద్భుతమహిమంబుచే సృజియించె ననియు మున్ను ప్రసంగవశంబున వచియింప వినియున్నదాన. ఆపువ్వుఁబోఁడి పురాకృతపుణ్యఫలంబున విరాజిల్లు నేమహాభోగికి భార్య యగునో, యామేటి చిరసౌఖ్యంబును బొంద గలఁడని ముమ్మాటికి నొక్కి వక్కాణింపఁ గలను. నాబోటిపక్షులమాటలు నిశ్చయంబుగ నిక్షేపంబు లని తలంపుము. ఆవరాంగిసద్గుణప్రభావంబు వర్ణనాతీతం బగుటచే ప్రభావతి యనునర్థంబున కెంతయుఁ దగి యున్నది. ఓయదుకులకలశాబ్ధిపూర్ణనిశాకరా! యాదనుజేంద్రకన్య తనకల నంబిక పరిపూర్ణానుగ్రహంబున వ్రాసి యిచ్చె నని చిత్రఫలకాభిలిఖితుండగుపూరుషవరువిగ్రహంబు ననుగ్రహపూర్వకంబుగ వేడుచున్నతనచెలికత్తియకుం జూపనెంచి యొక్కచిగురుటీరంబుఁ జేరి యాఫలకంబును విలోకించి సంతసించుతెఱంగుఁ గని నివ్వెఱఁ గంటిమి. ఆచిత్రప్రతిమరమ్యాకృతిం దిలకించి యున్నకలిమిం జేసి నిశ్చయంబుగ భవదాకృతి యాచిత్తరువున ననుబింబించినచందంబున లేశంబును భేదంబు లేకుండుట విలోకించి యాతండె యితం డనుకొంటిమి. ఇంతియె గాని వేఱొండు కాదు. మే మీప్రసంగవశంబున నిచ్చోటఁ జాలకాలము నిలిచి యుండుట కార్యభంగంబు.

# శివాజీ పట్టాభిషేకము.

నవీనేతిహాసవాఙ్మయమునందు శివాజీపట్టాభిషేకమహోత్సవ మద్వితీయ మై యున్నది. పదిరెండవశతాబ్దమునందు మహమ్మదీయాగమనముతోడనే భారతసామ్రాజ్య మంతరించిన దని చెప్ప వచ్చును. తల్లికోటయుద్ధమునందు 1565 వ సంవత్సరమున మహమ్మదీయప్రభువు లేకమై, అప్పటికి స్వతంత్రరాజ్యముగ మిగిలియున్న విజయనగర సామ్రాజ్యమును గూడ విధ్వంసము జేసిరి. ఆంధ్రదేశనాయకమణి యై విలసిల్లి యున్న యీరాష్ట్రముదక్క, శివాజీకాలమునకు ననేకశతాబ్దములువెనుకటినుండియు ప్రాముఖ్యత గన్నసామ్రాజ్య మెద్దియు భారతవర్షమున నిలచి యుండ లేదు. ఉత్తరహిందూ దేశీయు లగురాజపుత్రు లొకవిషయమున దురదృష్టు లని చెప్పనగును. మహమ్మదీయ వాతావరణమున కెదురుగ నుండుట దటస్థించినందున వారు తమస్వాతంత్ర్యమును నిలుపు కొనుటకే విశేషశ్రమకు లోను గావలసి వచ్చెను. ఆకాలమునందుఁ బ్రసిద్ధివహించి యున్నరాజపుత్రరాజ్యములు మూఁడింటిలో జయపురజోధుపురరాజ్యములు రెండును నత్యల్పకాలముననే లొంగిపోయెను; ఢిల్లీయందు ప్రభుత్వము జేయుచున్నమహమ్మదీయప్రభువులయధికారముక్రిందఁ బడి యనపేక్ష్య మైనగౌరవమును బొందుటకే యీరాజ్యాధీశ్వరులశౌర్యమును, రాజనీతినిపుణత్వమును దైవముచే నిర్దేశింపఁబడినవి. మిక్కిలి యద్భుతం బగుపట్టుదలతో నుదయపురరాజ్యము మాత్రము స్వతంత్రత వహించియుండెను. ఈరాజ్యాధిపతులు మిక్కిలిపరాక్రమముతోడను ధైర్యముతోడను పోరాడుచుండిరి. అయినప్పటికిని వీరిస్వాతంత్ర్య మెప్పటి కప్పుడు పోట్లాటతోఁ గూడినదియే యై యుండెను. అందుచే నుత్తరహిందూస్థానము మహమ్మదీయులయధికారముక్రిందనే యుండి యున్న దని చెప్ప వచ్చును. నక్షత్రములవలె నప్పుడప్పుడు ప్రకాశించి యున్నయొకరిద్దఱు వీరులు దక్క మహమ్మదీయులు పరిపాలించినపంచశతాబ్దములయందును వంగదేశచరిత్ర శూన్య మై యున్నది. ఇఁక దక్షిణాపథమునం దున్నరాజ్యములు మాత్రము మహమ్మదీయులనిరంకుశాధికారమున కెప్పుడును పూర్తిగ వశ మై పోలేదు.

అయినప్పటికిని విజయనగరరాజులు దక్క విశాలహృదయు లగుప్రభువు లెప్పుడును బరిపాలించియుండకపోవుటచే నీదేశము ఏకఛత్రాధిపత్యముక్రింద వచ్చియుండలేదు.

భారతసామ్రాజ్యప్రతిష్ఠాపనాచార్యుం డగుశివాజిప్రభువునకే యేకఛత్రాధిపత్యమను యశము దక్కెను. తపతీకావేరీనదులమధ్యమున నున్నదేశమునంతను నాతఁడు తన రాష్ట్రమునందుఁ జేర్చుకొనెను. హిందూమతమునకుఁ బ్రబలవిరోధు లగుఢిల్లీ, బీజపూరు మహమ్మదీయప్రభువులతో నాతఁడు పోరాడవలసియుండెను. కొన్నిసమయములయం దీమహమ్మదీయప్రభువు లిద్దఱును దమలోఁ దాము పోరాడుచుండిరి. కాని మఱి కొన్ని సమయములయందు వారిద్దఱు నేకమై శివాజీమీదికి వచ్చుచుండిరి. అయినప్పటికిని శివాజీ వారినిద్దఱి నేకసమయమునందే నిరోధింపఁగలిగెను. విశేషపరిశ్రమవలనను, విడువనిపట్టుదలవలనను నాతఁడు భారతరాష్ట్రనిర్మాణమును గావింపఁ గలిగెను. మహమ్మదీయదండయాత్రకుఁ బూర్వ మీదేశమంతయుఁ జిన్నచిన్నసామంతరాజులచే నిండియుండెను; అందుచే వారు దీనిని సులభముగా జయింపఁ గలిగిరి.

ప్రాచీనకాలమునందు రాజులు దిగ్విజయయాత్రను సల్పినపిమ్మట రాజసూయయాగమును జేయుచుండిరి. దిగ్విజయ మనఁగాఁ బ్రపంచము నంతను జయించుట గాదు, సామ్రాజ్యాధిపత్యమునకై పోరాడుచుండినరాజుల నందఱిని జయించి తనయాధిపత్యమును వారిమీద స్థాపించుట. తనయసమానప్రజ్ఞావిశేషమువలనను, కార్యధురంధరత్వమువలనను, శివాజీ యిరువదియైదువత్సరములు తదేకనిష్ఠతోఁ బాటుపడి 1674వ సంవత్సరమునను హిందూరాజుల నందఱిని లోఁబరచుకొనుటయే గాక మహమ్మదీయప్రవాహమున కడ్డకట్టఁ గట్టి తనయధికారమును స్థాపించెను. పాశ్చాత్యదండయాత్రికులపదతాడనము నరికట్టి భారతవర్షము నుద్ధరించినశివాజీ భారతసామ్రాజ్యచక్రవర్తిగఁ బట్టాభిషేకింపఁ బడుటకు వలయునుగుణగణములను గలిగి యుండె నని వేఱ చెప్పవలయునా? సద్వంశీయు లగురసపుత్రకుటుంబమునందు జన్మించి యుండుటచే, సింహాసనము నధిష్ఠించుట కాతఁడు తగఁ డని చెప్పుటకు వీలులేదు. ఒకవేళ శూద్రకులజుఁ డైనను ఇట్టియద్భుతపరాక్రమకృత్యము లొనర్చినమహానుభావుని క్షత్రియునిగాఁ బరిగణించుట కెంతమాత్రమును నాటంకము లేదు. కాని శివాజీవిషయమునం దాతఁడు క్షత్రియకుటుంబమునకుఁ జెందినవాఁ డని నమ్ముట కెంతమాత్రమును సందియము లేదు.

ఇట్లు దిగ్విజయయాత్రను సల్పినవాఁడై సకలసద్గుణసంపన్నుఁడగు శివాజీమహారాజు గొప్పసభ నొకదానిని సమకూర్చి యందుఁ దనకు లోఁబడి యుండుసామంతప్రభువులనందఱిని రావించి, తనపట్టాభిషేకమహోత్సవాభిలాషను దెలియఁ బరుపగా వారందఱత్యంతసంతోషస్వాంతులై తమయామోదమును దెలియఁ బరచిరి. పిమ్మటఁ దనగురువర్యుం డగురామదాసస్వామియొక్క యనుజ్ఞను గూడ గైకొని యాతఁ డీమహోత్సవమునకుఁ గడంగెను. పట్టాభిషేకవిధులను శాస్త్రోక్తముగా నిర్ణయించుట కాతఁడు వేదవేదాంగవిదు లగుమహాపండితులను రావింప వారందఱు యోజించి యభిషేకవిధులను నిర్ణయించి ఆనందనామసంవత్సరజ్యేష్ఠశుద్ధత్రయోదశీగురువారము 1674 వ సంవత్సరము జూను నెల ఆఱవదినమును పట్టాభిషేకసుముహూర్తముగ నేర్పరచిరి. శివాజి కప్పటికి నలువదియేడుసంవత్సరముల వయస్సుండియున్నను ఉపనయనాదిసంస్కారములు జరుపఁబడి యుండలేదు. క్షత్రియునకు ఇరువదినాలుగేండ్లవఱకును ఉపనయనము జరుపనియెడల యాతనికులభ్రష్టునిగఁ జూతురు. అందుచేత శివాజికిఁ బ్రాయశ్చిత్తకర్మకాండను జేసి ఉపనయనాదిసంస్కారములను గావించిరి. పిమ్మట దైవజ్ఞు లేర్పరచిన ఆనందనామసంవత్సరజ్యేష్ఠశుద్ధత్రయోదశీగురువారమునాఁడు «శివాజీ మంగళస్నానము లాచరించి భవానీదేవి, తల్లి, కులగురువు, ఋత్విజులు మొదలయినవారికందఱికి నమస్కరించి యనుజ్ఞాతుఁడయి యభిషేకముఁ జేయించుకొనుటకు శుభముహూర్తమున సింహాసనాసీనుండయ్యెను. భార్య లిద్దఱును బటబంధన మాచరించి పట్టమహిషులుగా నభిషిక్తలగుటకు శివాజియొద్దకు వచ్చి కూర్చుండిరి. కొమాళ్ళిద్దరును వచ్చి మఱియొకప్రక్కను గూర్చుండిరి. ఎనిమిదిదిక్కులను అష్టప్రధానులు నొక్కరు ఛత్రమును, నొక్కరు చామరమును, నొక్కరు సువర్ణకలశమును, నొక్కరు రౌప్యకలశమును బట్టుకొని సింహాసనమునకు జుట్టు నిలుచుండిరి. వైదికబృంద మంతయు వేదఘోష చేయుచు మంత్రోదకములను రాజుపయిఁ జల్లుచు నిలిచిరి. మంగళవాద్యములు భేరీమృదంగములు, నృత్యగానములు, వందిమాగధజయశబ్దంబులు, పిరంగిమోఁతలు మొదలగువానితో నలుదిక్కులు ఘూర్ణిల్లె. అప్పుడు మూర్ధాభిషిక్తుఁడయినరాజు తులాపురుషదానము చేసి పదునాఱు వేలవరహాలు బ్రాహ్మణులకుఁ బంచి పెట్టెను. పట్టాభిషేకముహూర్తమును నిర్ణయించినగాగాభట్టునకు లక్షరూప్యములదక్షిణ యొసంగె. ఋత్విజున కొక్కనికి నయిదువేలరూపాయిలు సంభావనగా నిచ్చెను. ఇతరవిద్వాంసుల వారివారియోగ్యతానుసారము గౌరవించె,

తనమంత్రులకు నికరసేవకులకు నేనుంగులు గుఱ్ఱంబులు పల్లకులు, బంగారుకంటెలు, బహుమతిగా నొసంగె'' తనయష్టప్రధానులకు సంస్కృతనామములను బెట్టి వారివేతనములను విశేషముగా నభివృద్ధిపరచెను. తనపేరిట శకమునుగూడ నేర్పరిచెను. గోలగొండనవాబును, సామంతప్రభువులును, ఆంగ్లేయపోర్చుగీసువర్తకులును ధనకనకవస్తువాహనంబుల ననేకంబులను గానుకలు పెట్టిరి.

---

మఱియుఁ బాండుకుమారు లందఱు విద్యాధికులు ప్రాప్తయౌవనులు నై యున్న యప్పుడు, దుర్మార్గుఁడు ధృతరాష్ట్రుఁడు పాండురాజరాజ్యము హరించి తనపుత్రుని యువరాజుగా నైనఁ జేయ లేదని లోకములో నపఖ్యాతిం బడ లేక లోపల నిష్టము లేనివాఁ డయ్యును యుధిష్ఠిరునకు యౌవరాజ్య మిచ్చియు వారియౌన్నత్యమునకు నోర్వఁ జాలక కణికునితో దురాలోచనము చేసి దుర్యోధనునియాలమున వారణావతమున జతుగృహము నిర్మించి పాండవుల నటకుం బుచ్చె. లక్క యింటఁ జిచ్చు పెట్టఁబడియె. అట్టిచో వారణావతములోనివారు పాండవు లందుఁ జచ్చిర ని వగచి ధృతరాష్ట్రున కిట్లు వార్త పంపిరి:—

"శ్లో॥ సంవృత్త స్తే మహాన్ కామః పాండవాన్ దగ్ధవానసి
సకామో భవ కౌరవ్య భుంక్ష్వ రాజ్యం సపుత్రకః"

(నీకోరిక ఫలించినది. పాండవులను దగ్ధము చేసితివి. కోరిక దీరఁ గొడుకులతో సుఖముగా రాజ్య మనుభవింపుము.) దీనిం బట్టి విచారింపఁగా ధృతరాష్ట్రునకుఁ బాండుపుత్రులను హతము చేసి రాజ్యము నిరంకుశముగాఁ దనపుత్రుల కీయవలె నని యభిప్రాయ మున్న ట్లూహింప నై యున్నది. రాజ్యము పాండుపుత్రులది గనుకనే యిట్లు దురాలోచనము చేసె ననుట స్పష్టము.

యువరాజ్యపట్టము ధర్మజునకుఁ గట్టినప్పుడుఁ బ్రజలు:—

"శ్లో॥ ప్రజ్ఞాచక్షు రచక్షుష్ట్వా ద్ధృతరాష్ట్రో జనేశ్వరః
రాజ్యం నప్రాప్తవాన్ పూర్వం సకథం నృపతి ర్భవేత్
తథా శాంతనవో భీష్మ స్సత్యసంధో మహావ్రతః
ప్రత్యాఖ్యాయ పురా రాజ్యం నసజాతు గ్రహీష్యతి
తేవయం పాండవజ్యేష్ఠం తరుణం యుద్ధశీలినం
అభిషించామ సాధ్వద్య సత్యకారుణ్యవేదినం"

అని చెప్పుకొనిరి. దీనిం బట్టి ధృతరాష్ట్రుఁడు రాజు గా లే డనుట స్పష్టము గదా. ఈసందర్భమున బ్రహ్మయ్యశాస్త్రులుగారు "పౌరులు పాండవపక్షపాతముచే ననిన యీ మాటలు ధర్మనిర్ణయమునకుఁ దగవు" అని మొదలైన పెక్కుసంగతులు వ్రాయించినారు. దానికి బదులు వ్రాయుట నిరవసరము. కాని ప్రజలు పాండవపక్షముచే "ధర్మజుఁడు కొండంతవాఁడు; అతఁడు రాజు గావలెను; మనము చేత నైనపని చేసి చేయుదము."

అని యనవచ్చును గాని "ప్రజ్ఞాచక్షు రచక్షుష్ట్వాత్ ధృతరాష్ట్రో జనేశ్వరః రాజ్యం నప్రాప్తవాన్..." (ధృతరాష్ట్రుఁడు పుట్టుగ్రుడ్డి గనుక రాజ్యము పొంద లేదు.) అని, సాహసించి రాజ్యము పొంది యుండఁగా నిట్లు లే దని చెప్పఁ గలరా? చెప్పుదురా? ఇది పాండవపక్షపాతవాక్యమా? ఇట్టిపౌరులమాటలు రాజులు పాటిచేయు దురా? కావునఁ బక్షపాత మని వ్రాయుట ప్రమాద మని నాయభిప్రాయము. "అభిషిం చామ" యనుటకు మొఱ్ఱ పెట్టుకొని యభిషేకము చేయింత మనియే యభిప్రాయ మని యూహించునది కాని విమర్శకులు వ్రాయించినట్లు రాజ్యస్థాపనాధికారము వారిదే యనుట పరిహాసపాత్రమే.

అట్టిపౌరులమాటలు విని దుర్యోధనుఁడు తండ్రిపాలి కరిగి ప్రజలమాటలు చెప్పి మొఱ్ఱ పెట్టుకొని:—

శ్లో॥ పితృతః ప్రాప్తవాన్ రాజ్యం పాండురాత్మగుణైః పురా
త్వ మంధగుణసంయోగా త్ప్రాప్తం రాజ్యం నలబ్ధవాన్
సఏవ పాండో ర్దాయాద్యం యదిప్రాప్నోతి పాండవః
తస్యపుత్రో ధ్రువం ప్రాప్తః తస్య తస్యాపి చాపరః॥

(పూర్వము పాండురాజు పితృధన మగురాజ్యమును బొందెను. నీవు గ్రుడ్డివాఁడ వగుటచేతఁ బొంద లేదు. దానం జేసి యిపుడు పాండుదాయాద్యము పాండవుఁడు పొందినరాజ్యము వానికొడుకు, వానికొడుకును బొందుదురు. మేము దాసుల మగుదుము.)

అని వెండియు:—

శ్లో॥ యదిత్వంహి పురా రాజ న్నిదంరాజ్య మవాప్తవాన్
ధ్రువంప్రాప్స్యామచవయం రాజ్య మప్యవశేజనే॥

(తొల్లి నీవు ఈరాజ్యమును బొంది యున్నయెడల ప్రజ లెట్లు పడినను నిశ్చయము గా మేము రాజ్య మిపుడు పొందఁ గలము.)

అనిన ధృతరాష్ట్రుండు:—

శ్లో॥ ధర్మనిత్యః సదాపాండు స్తథాధర్మపరాయణః
సర్వేషు జ్ఞాతిషు తథామయిత్వాసీ ద్విశేషతః
నాస్య కించిద్విజానాతి భోజనాది చికీర్షితం
నివేదయతి నిత్యంహి మమరాజ్యం ధృతవ్రతః

తస్యపుత్రో యథాపాండు స్తథా సత్యపరాయణః
సకథం శక్యతే స్మాభి రపాకర్తుం బలాదిహ
పితృపైతామహాద్రాజ్యా త్ససహాయో విశేషతః॥

(పాండురాజు ధర్మాత్ముఁడు. నాయందు మిక్కిలి ప్రీతి గలవాఁడు. నిత్యమును రాజ్యమును నాకు నివేదించుచుండును. అతనికొడుకు నట్టివాఁడే. పితృపితామహమైన రాజ్యమునుండి వానిని వెడలఁగొట్టుట మనకు శక్యము కాదు.)

అని చెప్పినాఁడు. దీనివలన ధృతరాష్ట్రుఁడు తాను రాజ్యాభిషిక్తుఁడు గాలేదని యుఁ బాండుఁడే రాజనియు నొప్పుకొనినట్లు తేలుచున్నది.

మఱియు వారణావతములోనిపాండవులు దగ్ధులైనట్లు విని హస్తిపురిలోని బ్రాహ్మణులు:—

"శ్లో॥ తాన్ రాజ్యం పితృతః ప్రాప్తాన్ ధృతరాష్ట్రో నమృష్యతే
పితే వహి నృపో స్మాకమభూ చ్ఛాంతనవః పురా
విచిత్రవీర్యో రాజర్షిః పాండుశ్చ కురునందనః
ఏతస్మిన్ పురుషవ్యాఘ్రే దేవభాగం గతే పతి
రాజపుత్రానిమాన్ బాలాన్ ధృతరాష్ట్రో నమృష్యతే"

(తండ్రిరాజ్యమును బొందినపాండుపుత్రులను ధృతరాష్ట్రుఁ డరయుట లేదు. మనకుఁ దొల్లి శంతనుపుత్రుఁడైనభీష్ముఁడు, విచిత్రవీర్యుఁడుఁ, పిదపఁ బాండురాజును తండ్రులం బోని రాజులు. అట్టిపాండుఁడు స్వర్గమునకు నిర్గమించుటంజేసి ధృతరాష్ట్రుఁడు పాండవుల క్షేమ మరయుట లేదు.) అని పలికిరి.

ఇవియును సాక్షికములు, ధర్మనిర్ణయాయోగ్యము లనియే నామిత్రులు వాదింతురు గాఁబోలు. సరే. వీనిని విడువుఁడు. పాండవులు జతుగృహమునుండి బయట వచ్చి హిడింబుని జంపినవెనుక వ్యాసులు ప్రత్యక్షమై కుంతితో:—

"శ్లో॥ పితృపైతామహం రాజ్య మిమేభోక్ష్యంతి తేసుతాః
స్వరాష్ట్రే విహరిష్యంతి..............."

అని చెప్పినాఁడు. ఇదియు నప్రమాణమే యని కొట్టివేయుదురా? మఱియొక యర్థము చెప్పి సమర్థింతురా?

మఱియుఁ బాండురాజరాజ్యస్థాపనము చేయునవి యిత్యాదులవి వ్యాసభారతము నుండి వేనవేలు ప్రమాణములు చూపవచ్చును గాని గ్రంథవిస్తరభయంబున నింక విరళము చేయుచు దాయభాగనిర్ణయముం గూర్చి ఖాండవప్రస్థము పాండవుల కిచ్చినపట్టునం గొంత యవ్వల వ్రాయ నెంచి ముందు దాయభాగవినిర్ణయములో నిమిగిలినవిషయములం గూర్చి చర్చించుచున్నాను.

1 "గ్రుడ్డివానికి రాజ్యార్హత లే దంటి మేని ధృతరాష్ట్రుఁడు పాండురాజానంతరమున నైన రాజ్యము స్వీకరించెను గద. మొదటఁ బనికిరానివాఁ డప్పు డెట్లు పనికి వచ్చెను?" అని ప్రశ్నము.

ధృతరాష్ట్రుఁడు పాండురాజానంతరము పట్టాభిషిక్తుఁ డై మకుటము ధరించి రాజ్యపాలనము చేయ లేదు. అట్లు చేయుట కర్హుఁడుం గాఁడు. రాజ్యానుసంధానము చేసినాఁడు. అది రాజు లేనప్పుడు భీష్ముఁడు రాజ్యము చేసినటువలెనె యని యూహించునది. అని సమాధానము.

2 "పాండురాజు తన్ను భక్తితోఁ జూచినాఁడు గనుక ధృతరాష్ట్రునకుఁ బాండవులందు స్థిరసౌహార్దము గలవాఁడు గనుకనే ధర్మజుని యువరాజుగా నొనర్చినాఁడు" అని వ్రాసిరి.

ఇది తప్పు. ధృతరాష్ట్రునకుఁ బాండవులయం దెట్టియభిప్రాయము గలదో భారతము చదివినవారికిఁ దెలియకపోదు. ధృతరాష్ట్రుఁడు గజదొంగ. పైకి మెత్తనిమాట లాడును గాని లోలోఁ బాండవులవినాశనమునకై ప్రయత్నించె ననుట నిశ్చయము. ప్రజలు, భీష్మాదులు పొడిచి చంపిపోదు రనుభయముచేత ధర్మజునకు యౌవరాజ్య మిచ్చెను. అది నిశ్చయముగా గ్రుడ్డివాని కిష్టము లేదు. పాండునిచావు దీనికిఁ బంధువ మయ్యె ననినను దప్పు లేదు.

3 "అస్త్రసందర్శనకాలమందు దుర్యోధనుఁడు కర్ణున కంగదేశ మిచ్చెను. రాజ్యాధికారము తనకు లేనప్పుడు దుర్యోధనుఁ డె ట్లిచ్చినాఁడు?"

అప్పటికి ధర్మరాజునకు యౌవరాజ్యాధికార మైనను రాలేదు. రాజ్యము మున్నెవరి కైనను ధృతరాష్ట్రుఁ డాక్రమించుకొనియెఁ గనుక, తండ్రిసొత్తునందుఁ గొడుకునకు స్వాతంత్ర్యము గనుక, తనచేసినదానికిఁ దండ్రి యూఁకొనువాఁడు గనుక, మిత్రుఁ డగు కర్ణునకు దుర్యోధనుఁ డంగరాజ్య మిచ్చెను. అది చెల్లుబడి యయ్యెను. చేయునది లేక భీష్మాదులు తూష్ణీంభావ మూనిరి.

దాయభాగవినిర్ణయముం గూర్చి విమర్శకులు మిక్కిలిగా వ్రాయించిరి. దాని నంతయు నిటఁ జర్చించినచో నొకపెద్దభారత మగును గావున నందలిముఖ్యాంశములను మాత్రము సూచింపుచున్నాను.

4 "పరంపరాగత మైనరాజ్య మవిభాజ్యము గావున ధృతరాష్ట్రుఁడు తమ్ముని యందుఁ గలప్రేమచే నతఁడు మున్ను దిగ్విజయము చేసి సంపాదించినరాజ్యము పాండున కపుడే యిచ్చియు నిపుడు మఱల పాండవులకుఁ బంచిపెట్టె ననియు, నది రాజ్య విభాగ మనిపించుకొన దనియు, నిట్లు పెక్కురు చేసి యుండి రనియు, నిట్లిచ్చినరాజ్యమే పాండవులకుఁ బైతృక మయిన దనియు, దానికి యుధిష్ఠిరుఁడును దమప్రాప్తిరాజ్యమునకు దుర్యోధనుఁడును యువరాజు లనియు, నిట్లు పంచుకొనుటచేత సగబాలు రాజ్యము కౌరవులు సగబాలు పాండవులు ననుభవింపవలసి యున్న దనియు, దీనింబట్టి శ్రీకృష్ణభగవానులు రాయబారము పోయి పాండవులపైతృక మైనసాబాలు (ఖాండవప్రస్థరాజ్యము) మాత్రమే యిమ్మని కోరె" ననియు మొదలైనవిషయములు విస్తరించి వ్రాసియున్నారు.

పాండురాజు రాజ్యపాలనము చేయుకాలమున నానాధనము లార్జించి తెచ్చినట్లును బరాపహృతకురురాష్ట్రభాగములు చక్కఁజేసికొనినట్లును నున్నది కాని రాజ్యములు సంపాదించినట్లు లేదు. లేకున్నను రాజ్యములు సంపాదించె ననియే యనుకొందము. అప్పుడు ధృతరాష్ట్రుఁడే రాజయినయెడ నవి యన్నియు నతనివియే కదా. (రాజుసేన జయించినను రాజుదే విజయము.) న్యాయమునకుఁ బాండురాజు జయించి తెచ్చిన దంతయుఁ దనది (ధృతరాష్ట్రునిది) యే యైనను దమ్మునియందలిప్రేమచే నతనికిఁ గానీయవచ్చును గదా! అట్లిచ్చినట్లును బాండురాజు దానిని స్వీకరించి యనుభవించినట్లును నెక్కడను జెప్పి యుండ లేదు. పాండురాజు తెచ్చి ధృతరాష్ట్రున కిచ్చినట్లు మాత్రము భారతమం దున్నది. ఇట్టిచో ఖాండవప్రస్థము పాండవులకుఁ బైతృక మైనధన మనిపించుకొనునా? కానిచోఁ బితృరాజ్యము, పైతృకపదము, పితృధనము, అని యనుట కవకాశ ముండునా? పితృధన మనుటకు నిది కారణ మనుట బలవత్తమ మైనయుక్తియా? మఱి యీకురురాజ్యమందుఁ బాండవులచే సంపాదింపఁబడినది కొంత యున్నదనుట మాత్రము నిశ్చయము. చిత్తగింపుఁడు:—

"శ్లో॥ ఏవం సర్వే మహాత్మానః పాండవా మనుజోత్తమాః
పరరాష్ట్రాణి నిర్జిత్య స్వరాష్ట్రం వవృధుః పురా॥"

ఇది పాండవులకుఁ బైతృకము కాదు గనుకనే కృష్ణభగవానులు రాయబారము పోయి:—

శ్లో॥ అధర్మయుక్తం నచకామయేత రాజ్యం సురాణా మపి ధర్మరాజః
యత్తు స్వయం పాండుసుతైర్విజిత్య సమాహృతం భూమిపతీ న్నిపీడ్య
తత్ప్రార్థయంతే పురుషప్రవీరాః కుంతీసుతా మాద్రవతీసుతౌ చ॥

(భూపతులను జయించి తాము స్వయముగా సంపాదించినదానిని గోరుచున్నారు) ఇది పిత్ర్యము కాదు గదా. స్వార్జితము. దీనిని మాత్రమే నా కోరినారు. ఇది యర్ధరాజ్య మనిపించుకొనునా? (భీష్మాదులచే నేర్పరుపఁబడి తొల్లి మా కిచ్చినమాసగము మా కిమ్ము. అట్లు గాకున్న నైదూ ళ్లిమ్ము. అట్లు గాకున్న మేము సంపాదించుకొనినది యైన మా కిమ్ము) అని కోరినా రనుట సమంజసము.

5 ‚‚తాము సంపాదించుకొనినరాజ్యమును (ఖాండవప్రస్థమును)...అరణ్యస్థ మగు ఖాండవప్రస్థమును వీరు పోయి యడవిని గొట్టి స్వయముగా నచ్చటఁ బురమును గట్టుకొని రాజ్యమును బెంపు చేసికొనిరి.'' అని వ్రాయించిరి.

ఖాండవప్రస్థ మడివఱకె యున్నది. పాండవు లటకుఁ బోయి యది విడఁదీసి సమీపములో మంచిపురము నిర్మించినారు. ఇది పాండవులకుఁ బిత్రార్జితమా? స్వార్జితమా? ఇదియే గా పరరాజును నిర్జించి సంపాదించినది! ఏరాజును నిర్జించి సంపాదించిన రాష్ట్రము? హస్తినాపురరాజ్య మెంత వైశాల్యము గలది? ఖాండవప్రస్థమునకును హస్తినాపురమునకును దూర మెంత? ఇంతలోనె యున్నమఱియొకపరరాష్ట్రము కురురాష్ట్రమున కొడ్డి యుండునదియా? అది పాండురాజు లేక పాండవులు జయించినారా? హా హా! కురుదేశ మన నెంతపెద్దదియో యనియు ఖాండవప్రస్థము కురుభూములలోనిదే యనియు ననుకొంటిమి. విమర్శకులవ్రాఁతలవలనఁ గాదని తెలియ వచ్చినది. గ్రాంథికులు (Historians) ఇట నిర్ణయించి వ్రాయుటకుఁ గర్తలు. అని విన్నవించుచుఁ బాండవులకు నర్ధరాజ్య మైనఖాండవప్రస్థము వచ్చుటకుం గలకారణముల వివరించుచున్నాఁడను.

ద్రుపదపురంబున మత్స్యయంత్ర మేసి రాజుల నెల్ల నోడించి ద్రౌపదిం గ్రహించినవారు పాండవు లని తెలిసికొని దుష్టచతుష్టయ మను దుర్యోధనదుశ్శాసనకర్ణశకునులు మంత్రాలోచనము చేసి యావృత్తాంతము ధృతరాష్ట్రునకుఁ జెప్పఁగా నతఁడు భీష్మాదులతో నాలోచించె నప్పుడు భీష్ముఁడు ధృతరాష్ట్రునితో నిట్లనియె:—

సీ॥ ...ధృతరాష్ట్ర పాండునినుతులును నీసుతుల్ తెలియంగ నా కొక్క తెఱంగు గాద
పితృధనం బగుకురుక్షితి మీకు నెటొ వారి కటె స్వత్వ మై యొప్పు నరసి చూడ
గీ॥ నీవు జాత్యంధుఁడవు గాన నీకు రాక। వారితండ్రికి వచ్చుట వారు రాజ్య
మునకు నర్హులు తండ్రిసొమ్మునకుఁ బెద్ద వీవ యర్హుఁడ వది గాన నిట్లు వినుము
తే. శాస్త్ర మెటు లుండనీ గాని సదమలాత్మ
వారు మీరును సమముగా భూరిరాజ్య
మనుభవించుట పాడి........."

శ్లో॥ "తేషా మపీహా ప్రపితామహానాం రాజ్యం పితుశ్చైవ కురూత్తమానాం
దుర్యోధన యథా రాజ్యం త్వ మిదం తాత పశ్యసి
మమ పైతృక మిత్యేవం తేపిపశ్యంతి పాండవాః
యది రాజ్యం న తేప్రాప్తాః పాండవేయా యశస్వినః
కుత ఏవ తవాపీదం భారతస్యాపి కస్యచిత్
అధర్మేణ రాజ్యం త్వం ప్రాప్తవాన్ భరతర్షభ
తేపిరాజ్య మనుప్రాప్తాః పూర్వ మేవేతి మేమతిః
మధురేణైన రాజ్యస్య తేషామర్ధప్రదీయతాం
ఏతద్ధి పురుషవ్యాఘ్ర హితం సర్వజనస్యచ
నచాపి తేషాం వీరాణాం జీవితాం కురునందన
పితోర్యంశ శ్శక్యఆదాతు మపిపృథ్వితా స్వయం
తేసర్వేవస్థితాః ధర్మే సర్వేచై వైకచేతసః
అధర్మేణ నిరస్తాశ్చ తుల్యే రాజ్యే విశేషతః
యదిధర్మ స్త్వయాకార్యో యదిరాజ్యం ప్రియంచ మే
క్షేమంచ యదికర్తవ్యం తేషామర్ధం ప్రదీయతాం॥

దుర్యోధనునితో భీష్ముఁడు:—

శ్లో॥ రాజాతుపాండు రభవ న్మహాత్మా లోకవిశ్రుతః
సరాజా తస్య తేపుత్రా పితుర్దాయాద్యహారిణం
మాతాత కలహంకార్షీః రాజ్యస్యార్ధం ప్రదీయతాం॥

అని చెప్పఁగా దానికి ద్రోణుఁ డంగీకరించె నపుడు విదురుండును సమ్మతించె. అంత ధృతరాష్ట్రుఁడు:—

శ్లో॥ యథైవ మమపుత్రాణా మిదంరాజ్యం విధీయతే
తథైవ పాండుపుత్రాణాం మిదంరాజ్యం నసంశయః

(భీష్ముని చెప్పినప్రకారముం బట్టి యీ రాజ్యము నాకొడుకులను నాతమ్మునికొడుకులను బొందఁ దగినదియే) అని చెప్పి పాండవులను బిలిపించి—

శ్లో॥ భ్రాతృభి స్సహకౌంతేయ నిబోధ గదతో మమ
పునర్నో విగ్రహో మాభూత్ ఖాండవప్రస్థ మావిశ
నచవోవసత స్తత్ర కశ్చిచ్ఛక్తః ప్రబాధితుం
సంరక్ష్యమాణాన్ పార్థేన త్రిదశానివవజ్రిణా
అర్థంరాజ్యస్య సంప్రాప్య ఖాండవప్రస్థ మావిశ॥

(రాజ్యములో సగము పుచ్చుకొని ఖాండవప్రస్థము వెళ్ళి సుఖముగా నుండుము. అక్కడ నున్నచో విరోధములకుఁ జోటుండదు.) అని చెప్పినాఁడు. విరోధము లేక సుఖముగా నుండుటకు వెళ్లుమనెను గాని మఱియొకటి కాదు. దీనివలన పైతృకరాజ్యమే సగమిచ్చె నని తేలుచున్నది. అర్థంరాజ్యస్య అనునదియే దీనికి ప్రమాణము. ఇందులో నెక్కడను ఖాండవప్రస్థము క్రొత్తగా సంపాదింపఁబడినదని సూచింపఁబడియుండ లేదు.

మఱియు నీదాయనిర్ణయముం గూర్చియుఁ బట్టాభిషేకముంగూర్చియుఁ బెక్కురు పెక్కువిధములఁ జెప్పియున్నారు. నన్నయభట్టారకుండును నావాదమునకుఁ బ్రతికూలముగానే తనభారతమున వ్రాసియున్నాఁడు. దాని ననుసరించియే పింగళి సూరనార్యాదులును ద్రావిడకవులు నల్లపిళ్ళెలును వ్రాసియున్నారు. మఱి దేవీభాగవతమందు "రాజ్యయోగ్యో న సమ్మతః" అనియు, కృష్ణమాచార్యులవారు ముద్రింపించినభారతమందు "భీష్మేణ రాజా కౌరవ్యో ధృతరాష్ట్రోభిషేచితః" అనియు నిత్యాదులున్న వని విమర్శకులు వ్రాయించియున్నారు. ఇవి తప్పులో ప్రక్షిప్తములో యెట్టివో నిర్ణయించుటకు శక్యము కాదు. చర్చించుటకును నవకాశము లేదు. కాన విడిచిపెట్టినాఁడను.

నాయభిప్రాయము:—ధర్మశాస్త్రప్రకారము గ్రుడ్డివాఁ డగుధృతరాష్ట్రుఁడు పట్టాభిషేకానర్హుఁ డగుటచే నతనిం ద్రోసిరాజని యతనితమ్ముఁడును సమర్థుఁడు నగు పాండురాజును భీష్మాదులు సింహాసనాసీనుం జేసి పట్టభద్రుఁగా నభిషేకించిరి.

ఓం.

# బాబా నానకుని జీవనచరితము.

క్రీస్తుశకము ౧౪౬౯ సంవత్సరము కార్తికశుద్ధపూర్ణిమాదివసంబున లాహోరు నగరమున కనతిదూరమున నున్న తాలవండీనామక గ్రామమున మహాత్ముఁడగు నానాకు జన్మగ్రహణము చేసెను. ఆతనితండ్రి యగు 'కాలు' అనునాతఁడు వేదివంశీయక్షత్రియుఁడు. ఆతనితల్లిపేరు 'త్రిపతా.' తండ్రి యగుకాలు జాట్ జాతికి చేరినవాఁడు; కృషి వలనను స్వల్పవర్తకముమూలముననునాతఁడు జీవితయాత్ర గడపుకొనుచుండెను. నానాకు పుట్టుకయందే వైరాగ్యస్వభావము గలవాఁడుగ నుండెను. సాధారణముగ చిన్నవాండ్రికాలమున ధూళిదూసరములతో నిండి యాట లాడుకొనుచుందురో, యట్టిసుకోమల వయస్సునందే నానాకు చింతాశీలుఁడుగను, మితభాషిగను, ఉపాసనాపరాయణుఁడుగ నుండెను. అయిదుసంవత్సరములకాలమున నాతఁడు గ్రామములోని గోపాలోపాంధాయొక్కపాఠశాలకుఁ బంపఁబడెను. ఆచిఱుతప్రాయమునందే "ఈశ్వరుఁ డున్నాడనుటకు ప్రమాణ మేమి?" యనెడితత్త్వమూలకము లగుజటిలప్రశ్నలను వేసి పాఠశాలలోనియుపాధ్యాయులను భ్రమింపఁ జేయుచుండెను. పాఠశాలలో చదువుటకును వ్రాయుటకును నేర్చి వైద్యనాథపండితునివద్ద సంస్కృతభాషయును, కుతుబుద్దీన్‌మూల్లావద్ద పారసీభాషయును నభ్యసించెను. ఆబాలకునియొక్క ధీచాతురిమయును, చరిత్రమాధుర్యమును కనుగొనినవాయుపాధ్యాయు లిరువురును ముగ్ధు లయిరి. సంస్కృతపారసీవర్ణమాలలోని ప్రతియక్షరము నొక్కొకపంక్తికి మొదట వచ్చునటుల నానాకుచే ఆధ్యాత్మికభావాపన్నము లగుశ్లోకములు కవనము చేయఁబడె నని 'జన్మసాక్షి' యనెడిగ్రంథములోఁ జెప్పఁబడి యున్నది. ఈకవన మాయుపాధ్యాయులను విస్మితు లగునటులఁ జేసె ననిన నొకవింతయా ?

నానకునిబాల్యజీవనమునం దనేకము లగునలౌకికక్రియలు **(Miraculous deeds)** ఆతనిచే జరుపఁబడినటుల సెప్పఁబడుచున్నవి. కానిమనము వానినివిశ్వసింపఁజాలము.

అంతే గాక వాని నిచ్చుట పేర్కొనుటయు ననావశ్యకమే. అందులో విశ్వాస యోగ్య మగునొక్క ప్రసిద్ధఘటనమును మాత్ర మిచట వివరించెదము.

ఒకనాఁడు బాలుఁ డగు నానాకు విపాశా (Bias) నదికి స్నానము చేయుటకు వెడలెను. సమీపమునఁ గొందఱుబ్రాహ్మణులు తర్పణము చేయుచుండుటను జూచి తానును చేతులతో నదీతీరమున జలసేచనము చేయుచుండుట కారంభించెను. అల్పవయస్కుఁ డగుబాలుఁడు కారణ మేమియు లేకయే యీవిధముగ జలసేచనము చేయుచుండుటను జూచినబ్రాహ్మణులు "నీవు బాలుఁడవు, నీళ్లతో నీ వేమి చేయుచున్నా" వనిరి. బుద్ధిమంతుఁ డగునాబాలుఁ డాప్రశ్నకు జవాబు చెప్పక "యీవిధముగ మీరందఱును జలమును చేతులలోఁ దీసికొని యేమి చేయుచున్నా" రని యడుగ, బ్రాహ్మణులలో నొకఁడు "మేము మాపరలోకగతపితృదేవతలకొఱకై జలదానము చేయుచున్నా" మనెను. ఆమాటలు వినిన నానాకు వెంటనే తానును తాళవండీగ్రామమున నుండుకూరపాదులకు నీళ్లు గట్టుచున్నా ననెను. అందున కాబ్రాహ్మణు డాశ్చర్యపడి "నీవు మూర్ఖుఁడవు, కానిచో తాళవండీలోనికూరపాదు లెక్కడ? నీవు నీళ్లను పోయుట యెక్కడ? ఒకటి కొకటి సంబంధము లేదే., నీవు నీళ్ల నిక్కడ పోసిన నీకూరపాదులు తడియుట యెట్లు పొసగు" నని యధిక్షేపించెను. సమయమునకై వేచి యుండిననానాకు తక్షణమే దానికి బదులుగ "మూర్ఖుఁడవు నీవా లేక నేనా? మనలో పరమమూర్ఖుఁ డెవడు? కొన్నిక్రోసులదూరమున నుండు తలవండిగ్రామమునకే యీనీళ్లు చేరవే, నీచే ప్రదత్తమగునీజలము పరలోకగతు లగునీపూర్వపురుషుల కెట్లు చేరఁ గలదు?" అని యుత్తర మిచ్చెను. ఆబాలునిమాటలను వినిన యాబ్రాహ్మణులు మఱుమాటాడక పోయిరి.

నానాకు తొమ్మిదవసంవత్సరమున కులపురోహితుఁ డగు పండిత హరిదయాళుని వద్ద నుపవీతునిగఁ జేయుటకు వానితండ్రి యత్నింప, నానాకు జన్నిదమును స్వీకరింపక యే యాకులగురువును స్తంభితునిగఁ జేసెను. తొమ్మిదిసంవత్సరములప్రాయముగలఁ డయ్యు నుపవీతమును మెడను ధరించుటకు పూర్వ మాహరిదయాళుపండితు నీవిధముగ ప్రశ్నించెను. "మీ రేయుపవీతము నిచ్చుటకై తెచ్చితిరో, దానిని మెడలో ధరించుకొనిన నా కేమిలాభము? ధరించనియెడల నష్ట మేమి?"

పండితునియుత్తరము:—“ నీ కుపనయనసంస్కార మయినయెడల నీవు పరిశుద్ధుఁ డగుదువు. యావద్ధర్మములకును కర్మలకును నీ కధికారము జనించును.” పండితుని యుత్తర మేమాత్రమును నానాకునకు సంతృప్తికరముగ నుండలేనందున నాతఁడు యుక్తియుక్తముగ నాపండితునివాదమును ఖండించి యీక్రిందిభావము నిచ్చుశ్లోకమును రచించెను:—

దయ యనెడిప్రత్తి, సంతోష మనెడిసూత్రము, ఇంద్రియదమన మనెడిగ్రంథి సత్యరూప మగుదండి యేయుపవీతమునకుఁ గలదో, అదియె యాత్మయొక్క యదార్థ మయినయుపవీతము. ఓపండితుఁడా! ఇటువంటియుపవీత మున్నయెడల ధరించుము. ఇది తెగిపోదు. మురికి గాదు. అగ్నిచే దగ్ధము గాదు. ఏమానవుఁ డిట్టియుపవీతమును ధరించి సంసారమున చరించునో వాఁడు ధన్యుఁడు.

నానాకునకు వయస్సు హెచ్చినకొలఁదిని ధర్మానురాగ మతిశయించుచు వచ్చెను. ఆతనికి సాధువులు, బైరాగులు, పకీరులు మున్నగుమతసన్న్యాసులయెడ నతిభక్తి. సాంసారికకృత్యములందును, ధనోపార్జనమునందును నానాకు అతియుదాసీనుఁ డయి యుండెను. పుత్రునికిఁ గలసంసారమునందలియౌదాసీన్యతను జూచి మిక్కిలి ధనలోభముచేతను, సంసారేచ్ఛతోడను కట్టుపడిననానాకునితండ్రి యగుకాలు మిక్కిలి పరితపించు చుండును. ధర్మభావముచే విహ్వలుఁ డగుతనపుత్రుని భూతగ్రస్తునిఁగ నెంచి మధ్యమధ్య దుఃఖించు చుండును. నానాకునిమనస్సును ధనము గడించునుపాయముల నరయునిమిత్తమై వానితండ్రి నాతనిని గోమహిషములను మేపి కృషికార్యములందు ప్రవేశపెట్టఁ దలఁచెను. నానాకు తండ్రియాజ్ఞానుసారము పశువులను మేపుచు బయళ్లకుఁ జని యచ్చట పశువులను స్వేచ్ఛగా వదలి తా నొకతరుతలమున నాసీనుఁ డై ధ్యాననిమగ్నుఁ డగుచుండును. ఇట్లుండ నాతనిపశువు లితరులపొలములపైఁ బడి నాశనము జేయ నానాకునకు వానిని వెదకి మఱలఁ దెచ్చుట కయినను సమయ ముండునది కాదు. తండ్రి యగుకాలు మిక్కిలి విసుగు జెందినవాఁ డై నానాకు నాకార్యమునుండి తొలఁగించెను. కాని అప్పు డప్పుడు మాత్రము నానాకును కృషికర్మయందు శ్రద్ధ యుంచు మని బోధించుచు వచ్చెను. ఇట్లుండ నొకానొకదినమున యథారీతిని నానాకును వ్యవసాయమునందు దృష్టి యుంచు మని చెప్ప నాతఁ డందుల కిట్లనెను:—

"ఓతండ్రీ! నే నొకనూతన క్షేత్రమును సంపాదించితిని. ఆక్షేత్రముయొక్క సాగుబడి యారంభ మైనది. అందులో నూతనము లగునంకురములు బయలువెడలుచున్నవి. ఈసమయమున నేను మిక్కిలి జాగరూకుఁడ నై యుండవలయును. ఇటువంటిసమయములో నే నితరులయొక్క క్షేత్రములపై దృష్టి యుంచ నవసరము లేదు. అంతియే కాదు, నే నాభారమును సహితము వహించ లేను."

ఈవిధముగ నానాకు తనతండ్రికి తనయొక్క నవీనధర్మానురాగమును నానాప్రకారములుగఁ దెలియఁబఱచు చుండెను. కాని సంసారమున పూర్ణముగ మునిఁగి యుండినయాతనితండ్రి యాభావములయొక్క గభీరతను తెలిసికొన ప్రయత్నించినవాఁడు కాఁడు. అందుచే నతఁడు నానాకును కేవలము పనికిమాలినవానిఁగా నెంచెను.

ఈనూతన మగునీశ్వరప్రేమచే నానాకు ప్రమత్తుఁ డై మృతజీవునివలె రాత్రింబగళ్లు నొక్కస్థానముననే కూర్చుండి యుండుటచే నాతనిశరీరము క్షీణదశకు వచ్చెను. అప్పుడు జనని యగు త్రిపతాయొక్క యనురోధముచే కాలు వైద్యుని పిలిపించెను. చికిత్సకుఁడు వచ్చి రోగియొక్క నాడిని పరీక్షింప మొదలుపెట్టినంతమాత్రముననే నానాకు ఒకగీతమును పాడ నారంభించెను. దానియొక్క భావ మిది:—

"వైద్యుఁడు వచ్చి చేతిని పట్టుకొని నాడి పరీక్షించు చున్నాఁడు; కాని భ్రాంతిమతి యగువైద్యుడు తనహృదయము దుఃఖముతో నిండి యున్న దని తెలిసికొన నేరడు. ఓవైద్యుడా! నీవు మంచివైద్యుఁడవు. మొట్టమొదట యేమిరోగమొ దానిని స్థిరపఱచుకొనుము. దేనిద్వారా సమస్తరోగములును, దుఃఖములును నివారణ మగునో యట్టి యౌషధము కావలసి యున్నది. కాన నీవు మొట్టమొదట నీరోగమును తొలగించుకొనుము. అప్పుడే నీవు సుచికిత్సకుఁ డగుదువు."

నానాకునివంటిసుచికిత్సకులు లేకయే మనదేశజనుల నావరించి యుండుభవరోగములకు నౌషధము లేక యున్నది. "భగవన్నామామృతము గొనుఁడీ, భవరోగము మందు" అని యేమహనీయుఁడు ౪౦౦ సంవత్సరములకు పూర్వము మనపవిత్ర ఆర్యావర్తమునఁ బాడి కఠినహృదయులమనంబుల సహితము కఱగునటుల తనమధురగానముచే నాబాలగోపాలమును భక్తినదీప్రవాహమున ముంచివేసెనో, యట్టి మహాభక్తపరాయణులు నేఁ డెచట నున్నారు?

నానాకునితండ్రి మఱల నొకపర్యాయము తనపుత్రుని సంసారకార్యములందు ప్రవేశపెట్టవలయు ననెడితలంపుతో మఱియొకపర్యాయము ప్రయత్నించెను. ఈసారి నానాకునకు కొన్నిరూపాయల నిచ్చి యొకమూట యుప్పును గొని విక్రయించుకొని రమ్మనెను. నానకు అందుకు సమ్మతించి రూపాయలను దీసికొని బాలసింధు అనుపేరు గలయొకసేవకుని వెంటఁ బెట్టుకొని యుప్పును గొనుటకయి బయలుదేరెను. అప్పుడు దారిలో కొందఱుఫకీరులను నానకు చూచుట తటస్థింప నాసాధుపురుషులను జూచి యాతఁడు పరమానందభరితుఁడయి వారితో ధర్మాలాప మొనర్ప నగు నని వారిని సమీపించెను. వారన్నము మూఁడుదినములనుండియు నుపవాసము చేసి యుండుటచే నానాకునితో మాట్లాడుట కయినను శక్తి లేకుండిరి. వారియొక్క వాడినముఖములను జూచి ధర్మానురాగి యయిననానాకునకు వారలయందు దయ గలుగుట సహజమే గదా? అప్పుడు తనభృత్యుఁడగు బాలసింధును జూచి “నాతండ్రి ధనాకాంక్షితుఁడై నన్ను ఉప్పువ్యాపారము చేయ నియోగించినను ఆలాభమువలన సమకూఱుధన మెంతకాలము నిలుచును? ఈనిరుపేద లగు సాధుపుంగవులదుఃఖమోచనము చేసి యనంతకాలమును స్థాయిరూపమున నుండుపుణ్యము నుపార్జించెద” నని నానకు భయపడుచు చెప్పెను. బాలసింధుయును నానకునియొక్క మంచియాలోచనకు సమ్మతించినందున నాతఁడు తనధన మంతయును ఫకీరులకు దానము చేసెను. వారును నాపైకముతో నాహారసామాగ్రిలను తెచ్చుకొని బాగుగా భుజించినతరువాత నానాకునకు ధర్మసంబంధ మగుమధురసంభాషణమును వినిపించిరి. ఇక నానాకునియానందమును గూర్చి చెప్పవలయునా?

నానాకునితండ్రికి తనకొమరునిచేఁ గావింపఁబడిన యీదానము సంతృప్తిని గలుగఁ జేయనందున నాతఁడు నానాకుని నతితీవ్రముగ దండించెను.

నానాకునకు బాల్యకాలము దాటినది. అతని కిప్పు డిరువదివత్సరములప్రాయ మగుటచే వయోవృద్ధితోఁ బాటు ఈశ్వరభక్తియును నాతనికి హెచ్చుచుండెను. తండ్రి కుమారునిసంసారమునందు ప్రవేశపెట్టవలయు ననెడియుద్దేశముతో తలపెట్టిన కార్యములలో నొక్కటి యయినను సఫలత నొంద లేదు. అతనికి (నానాకునకు) సన్యాసులతోడను, ఫకీరులతోడను కలసి మెలసి యుండుటయందు మిక్కిలి ప్రీతి. మఱియొకసమయమున నాతఁ డొకానొకసన్యాసి కొకపైడియుంగరమును నొక కమండలమును దానము చేసెను. కుమారుఁ డీదానము చేసె ననెడివార్త తండ్రియొక్క

చెవినిఁ బడినంతమాత్రమున నాతఁ డతిక్రుద్ధుఁడై నానాకును గృహమునుండి వెడలఁగొట్టెను. ఆహా! కాలుని (నానాకునితండ్రి) యొక్క భాగ్యము! ఈకాలమున తండ్రి మంచిపనులను చేయునటుల పురికొల్పినను పుత్రులు దుష్కార్యములందే నిరతు లయి యుండుటను మనము చూచుచున్నారము. "ఏకోపి గుణవాన్ పుత్రః నిర్గుణేన శతైరపి ఏకచంద్రప్రకాశేన నక్షత్రైః కింప్రయోజనమ్" అనునట్లు గుణహీను లగుపుత్రులు నూర్గు రుండుటకంటె సద్గుణోపేతుఁ డగు నొక్కపుత్రుఁడు చాలఁడా? భూమండలము నంతటిచల్లనికాంతులతో నింపివేయఁ గల్గుచంద్రునకు బదులుగ కోట్యానుకోటి నక్షత్రము లుండినంతమాత్రమునఁ బ్రయోజన మేమి?

తాళవండీగ్రామమునకు భూస్వామి యగు రాయిజలారువద్ద మననానాకునితండ్రి యగుకాలున కుద్యోగము. జలారున కన్ననో, నానాకు పరమసాధు వని యెఱిఁగి యుండుటచే నాతని మిక్కిలి గౌరవపరచుచుండును. కావున నాతఁ డీసమయమున నానాకును సుల్తానుపురములో నుండెడు నానకీ యనెడిసోదరివద్దకుఁ బంపెను. ఆతని నీసమయమున దగ్గఱ చేరఁ దీయఁ గల్గునాత్మబంధు నాసోదరి యొక్కతియే. బావ యగు జయరాముఁడు నవాబు దౌలతుఖాన్‌లోడీయొక్క కమిశారేట్‌కు సంబంధించిన మోదీఖానాకు యజమానుఁడుగా నుండెను. కొంతకాలము నానాకు ఈమోదిఖానలో నౌకరీచేసి తాను సంపాదించిన దంతయు సాధుసేవార్థమై వినియోగపరచుచుండెను.

ఇట్లుండ నానాకునితండ్రి యగుకాలు తనకొమరుని కేమాత్రమును సంసారమునందు మనసు తిరుగకుండుటను జూచి సులఖ్నాచౌని యనుపేరు గలబాలికను తెచ్చి నానాకునకు పరిణయము చేసెను. వివాహ మయినపిదపఁ గొంతకాలమువఱకు నానాకు తనభార్య యగుసులఖ్నావిషయమై యుదాసీనుఁ డయి యుండె నని ప్రతీతి. వివాహము చేసినప్పటికిని కాలూయొక్క మనోరథ మీడేరినది కాదు. నానాకుయొక్క మనస్సు పరివర్తన మగుట బహుదుష్కరముగ నుండెను- ఆతఁడు మునుపటివలెనే సంపూర్ణోదాసీనభావముతో ముదీఖానాలోనే మఱికొంతకాలము పని చేయుచుండెను. ఇట్లుండ నొకానొకసమయమున నానాకునకు ఈశ్వరునిదర్బారునుండి యాహ్వానమువచ్చెను. ఆతనిజీవితమునందలి యుత్కృష్టాదర్శమును నాతఁ డొక్కసంఘటనమువలననే లోకులకు తెలియఁ జేసెను. పుష్పము లున్నచోట తావియు, తేనె యుండుచోట ఈఁగలును నుండుట యెట్లు స్వాభావికమో, యటులనే భక్తు లుండుస్థలమున సహితము భక్తినది

ప్రవహించుట సహజ మయి యున్నది. నానాకున కీశ్వరసాక్షాత్కార మయిన దనుట కేస్థలమున వ్రాయఁబడుసర్వఘటనమే తార్కాణము. ఒకానొకదినమున నానాకు తన కార్యస్థాన మగుమోదీఖానాలో కూర్చుండియుండ నచ్చటి కొకసన్యాసి రాఁదటస్థించెను. అతఁడు ప్రసంగవశమున నానకునితో "భగవంతుఁడు నిన్ను మహాత్కార్యముయొక్క భారమును వహించునిమిత్తమై యీవిశ్వసంసారమునకుఁ బంపి యున్నాఁడు. నీపేరు నానాకునిరహంకారి. నీవు నిరాకారపరబ్రహ్మముయొక్క మహాత్మ్యమును కీర్తన జేసెదవా, లేక యీమోదీఖానాలో నీజీవితమును గడపెదవా?'' యని యడిగెను. సన్యాసియొక్క మాటలు నానాకునియొక్క హృదయమును నంటి నాతనియంతరతమ ప్రదేశమును స్పర్శించెను. ఆతఁడాశుభముహూర్తమునందే యీశ్వరునియొక్క యభిప్రాయమును తెలిసికొనఁ గల్గెను. ఆతనియొక్క మోదీఖానానౌకరి యాక్షణములోనే యంత మయ్యెను. పైఁ గనినరీతిని పరిత్యాగిష్టుఁడై నానాకు తనముప్పదిరెండవ సంవత్సరమున తనజీవితమును ఈశ్వరుని కర్పించెను. ఆహా! ఈశ్వరవాణిని వినుట యన్న నిట్టిదే కదా! మన మందఱమును నిట్టివాణిని వినుట లేదా?

నవాబు దౌలత్ ఖానులోడియును, నానాకునియొక్క బంధువర్గమును నాతనిచే గావింపఁబడిన యీకార్యమునకు సమ్మతింప రైరి. ఆతని పలువిధముల నిందింపసాగిరి. కాని నానాకుమాత్ర మెవరిమాటలను వినిపించుకొనలేదు. అతఁడును, అతనిపత్ని యగు సులఖ్ఖాని, నాల్గువత్సరములువయస్సు గల పుత్రుఁడు శ్రీచందు, చిన్నిపాప యగు లక్ష్మీదాసు, అందఱును ఆత్మబంధువర్గమును విడనాడి యొక్కక్షణమున। ఈశ్వరుని పాల్బడిరి. ఈశ్వరుని నమ్మినవారికి కొఱత యేమి? సమయాసమయంబు లెఱుఁగక ఆధ్యాత్మికరహస్యములను గూర్చి వక్కాణింప నేర్చి నంతమాత్రమున లాభ మేమి? "అనన్యాశ్చిన్తయన్తోమాం యేజనాః పర్యుపాసతే, తేషాం నిత్యాభియుక్తానాం యోగ క్షేమ వహామ్యహం'' అని శ్రీకృష్ణులవారు గీతయందు "ఎవరు ఇతరుల సాయిని నాశ్రయింపక, స్వశక్తిని నమ్మకొనక, యెల్లప్పుడును నీశ్వరునియందే చిత్తమును జేర్చినవారై యాతనినే కొలుచుచున్నారో, యట్టివారియోగక్షేమములను నాతడే వహించుచుండు''నని చెప్పియుండుటను అందఱు నెఱింగినవిషయమే. కాని ఈశ్వరుని కొఱకు సర్వస్వమును అర్పించి యాతనిసేవకై ఆత్మసమర్పణము జేసినవారు మాత్రము బహుఅరుదు. నానాకు, కబీరు, తుకారాం, చైతన్యాదిమహాభక్తు లుదయించిన యీ పవిత్రార్యావర్తమున ప్రస్తుతము సాధుపుంగవులు కనఁబడకుండ యెట్లు తటస్థించెను?

నానాకుని చరిత్రమునం దొక యాశ్చర్యమగు విషయము కలదు. ఆతఁ డింటిని వదలినను ఆతనిని మాత్ర మెవరును వదలకుండిరి. భృత్యుడగు బాలసింధు నానాకుతోడనే యుండెను. తండ్రి యగు కాలు కొమరుడు గృహత్యాగమును జేసినవార్త విని మర్దానా మిరాసి యనువానిని నానాకునొద్దకు పంపెను. ఆతఁడు నానాకును పట్టుకొనవలయు నని వెళ్లి యాతఁడే నానాకుచే పట్టుపడెను. నానాకుతోబాటు మర్దానాయును సంసార త్యాగము జేసెను. మర్దానా మంచిపాటకు డగుటచే నానాకుచే రచియింపబడిన శ్లోకములును, గీతములును నాతఁడు మిగుల శ్రావ్యముగా రాబాబ్ అను వీణ మీటుచు బాడుచుండెడివాడు. సంగీతసహాయమున మానవులయందు భక్తి నెటుల పురిగొల్పనగునో యనుటకు నానాకుమర్దానాలపరస్పరసహకారముచే నుద్బోధితము లయి శిఖ్ మతము నవలంబించిన వేనవేల భక్తాగ్రణులే పరమనిదర్శనములు.

భక్తిరసమును జిల్కుచు మానవుల నొక్కపెట్టున నానందరసాబ్ధిని ముంపగల్గునది సంగీతము గాక మఱియేది? కావుననే భక్తులగు చైతన్య, తుకారామ, కబీరు, త్యాగరా యాదులు తమస్తోత్రములను, తమధర్మభావముల నతిశ్రావ్యముగాఁ బాడిరి.

నానాకు ఫకీరువేషముతో దేశదేశములు గ్రిమ్మరి నానామతములవారిని దర్శించి వారితో తర్కవితర్కములు జేయుచు సర్వమతములలో శ్రేష్ఠ మగుదాని నరయుటకయి సింహళము, మక్కా, పరిసియా, కాబూలు మొదలగు ప్రదేశములలో యాత్రజేసెను. ఆతడు మక్కానగరమునకు వెళ్లినపుడు ఒకదినమున మసీదువంక కాళ్లు చాచి నిద్రించుచుండెను. దీనిని చూచిన మందిరాధ్యక్షులలో కొందరు నానాకుపై కోపగించి ఆతనిని నిద్రనుండి లేపి "నీ వేమి మూర్ఖుడవుగ నున్నావు. ఈశ్వరునిమందిరము వైపు కాళ్లు చాచవచ్చునా" యని ప్రశ్నింప "నేను మార్గాయాసముచే కడుబడలి వచ్చితిని. నేను ఈశ్వరునిమందిరమువైపు కాళ్లు చాచినందున నపరాధి నైతి నని నీవు చెప్పితివిగదా! మంచిది. ఈశ్వరుడులేనివైపే దైనయుండిన దానిని నాకు చూపుదువేని నే నావైపున కాళ్లు చాచుకొనెద"నని నానాకు ప్రత్యుత్తరము చెప్పెను. ఆయధికారులు నానాకునకు బదులుచెప్పలేక నిశ్చేష్టితులయిరి. మొగల్ సామ్రాజ్యాధిపతియగు బాబరు ఒకపర్యాయము నానాకుని చూచుట తటస్థించెను. చక్రవర్తి నానకునియొక్క సాధుభావముచే ముగ్ధుడై ఆతనికి విశేషపురస్కారములీయ నుద్యమింప నానాకు వానిని స్వీకరింపక "ఏయీశ్వరుడు అందరికిని యాహార మొసంగుచున్నాడో, ఆతనివద్దనుండియే నేను దండనము గాని లేక పురస్కారమును గాని స్వీకరింతును, కాని మఱియెవరివద్దనుండియు స్వీకరించ"నని చెప్పెను.

# రెండవ ప్రకరణము.

## మానవుఁడు.

---

దేవుఁ డెట్టివాఁడో నుడివినమీఁదట మానవుఁ డెనగో వివరించుట యత్యంత ముఖ్యము. భగవత్స్వభావమును గూర్చి భిన్నాభిప్రాయములు గలిగి యుండినట్లే "మానవుఁ డెవరు" అనువిషయమును గుఱించియు తత్వజ్ఞులు నానావిధములుగా భావించియున్నారు. ఈయభిప్రాయభేదము లనేకవివాదములకుఁ గారణము లయ్యెను. లోకాభివృద్ధిఁ గోరెడుసన్మతము మానవుని గుఱించి యుక్త మైనయభిప్రాయమును వెల్లడింపవలెను. అట్లు కానిచో గొప్పప్రమాదము వాటిల్లక మానదు. దీర్ఘ విచారాభిలాషు లగుతత్వవేత్త లీవిషయమును జర్చించి చర్చించి యయోమయము చేసి యుండిరి. ఆత్మ యనుపదము నాధారము చేసికొని యెన్నియో వివాదములు చెలరేఁగెను. జీవాత్మను గూర్చి వాదించువా రందఱు ముఖ్యముగా నిరుతెఱంగులుగా నుండినా రని చెప్పవచ్చును. దేహమునకు భిన్న మైనజీవాత్మ లే దని కొందఱిమతము. ఆత్మయొక్క కర్తృత్వమున కారోపించెడుకార్యము లన్నియు, శరీరమునందలికొన్ని సూక్ష్మావయవముల వలనఁ గలుగుచున్న వని వీ రందురు. మానవునియొక్క బుద్ధి, యంతరాత్మలమూలమున జరగుచున్న వని చెప్పెడుకార్యజాలమున కంతకు మెదడును, నాడులునే కారణము లని వీరు నుడువుచున్నారు. శరీరధర్మములనుండి యవి యెంత వేఱుగాఁ గాన్పించినను వానికిని, నొకయంత్రములోనినానాభాగములు చేసెడుచలనములకును నేవిధ మైనభేదము లే దని వీరియభిప్రాయము. జీవాత్మ శరీరమునకు భిన్న మైనది గా దని దేహాత్మవాదు లిట్లు వక్కాణించుచుండ, జీవాత్మయే పరమాత్మ యని మఱికొందఱు వాక్రుచ్చుచున్నారు. ఉత్తరదక్షిణధ్రువములవలె నుభయమతస్థులయభిప్రాయములకు నేవిధ మైనసంబంధమును గాన్పింపదు. జీవుఁడే పరబ్రహ్మ మనుభావమును మనతత్వజ్ఞులు చిరకాలమునుండి కలిగి యున్నారు. ఈసిద్ధాంతము మనభరతఖండములోనే యుద్భవించిన దని చెప్పవచ్చును. జీవాత్మ యని ప్రత్యేకముగా లే దనియు, మానవుఁడు తాను వేఱని యెంచుకొనుట వట్టిమాయ యనియు వీరిమతము.

ఈసిద్ధాంతములనిజానిజముల నిప్పుడు పూర్తిగాఁ జర్చింప వలసినపని లేదు. బ్రాహ్మమతప్రకారము జీవాత్మ (మనుష్యుఁడు) యనఁగా నేమియో తెలుపుటయే యావశ్యకము. శరీరముకంటె భిన్న మైనయాత్మ లే దను మొదటిపక్షము వారిలోఁ గాని, యాత్మకంటె వే అయినభగవంతుఁడే లే డను రెండవపక్షము వారిలోఁ గాని చేరక బ్రాహ్మసమాజము మానవతత్వమును నాధారము చేసికొని, యాత్మ యొకటి కల దనియు, నది శరీరమునకును నీశ్వరునకును భిన్న మైన దనియు నుడువుచున్నది. ఎండకు నెండుచు వానకుఁ దడియుచు నేదో కొంతకాలము పని చేసి తనయందలియంతర్భాగములు చెడిపోఁ గానే యంత మొంగెడుయంత్రమువంటివాఁడు మనుష్యుఁ డెన్నటికినిఁ గా నేరఁడు. మనవ్యాపారముల నిర్వర్తించుకొనుటకు శరీరమును, ఇంద్రియములును, నాడులును, నావశ్యకము లనుటకు సందియము లేదు. నేత్రము చూచుటకును, మెదడు యోజన చేయుటకును గావలసినవే. ఐనను, వాస్తవముగ యోజించితి మేని, చూచునది చక్షువు గాదు; యాలోచించునది మెదడు గాదు. ఈయవయవములద్వారమున నాయా వ్యాపారముల జరగించెడు "నేను" అనునది యొకటి గల దనుట నిర్వివాదాంశము. ఈభౌతికశరీరయంత్రమునకు భిన్న మైనయాజీవాత్మ యాధ్యాత్మిక మైనది. అవయవలోపముచే నష్టపడునది గాదు; దేహయంత్రి మాగిపోయినను, నది నాశము నొందక నిలిచి యుండును.

సృష్టికర్త యగుభగవంతుఁడు గలఁ డనువిశ్వాసమును గలిగి యున్నటులె, బ్రాహ్మమతావలంబకుఁడు మనుష్యుఁ డాత్మస్వరూపి యని నమ్ముచున్నాఁడు. మనుజుఁ డాత్మస్వరూపి యని యొప్పుకొనినచో నతఁడు మరణరహితుఁ డని గూడ సమ్మతింపక తప్పదు. తాను వికల్పము లేక కలకాలము జీవించి యుండు నని ప్రతిమానవుఁడును సహజముగా నమ్ముచున్నాఁడు. సర్వస్వాభావిక మైనయావిశ్వాసమును మానవుని నైతికమానసికాదియనుభవములు బలపఱచుచున్నవి. యుగయుగములనుండి యిప్పటి వఱకు మనుష్యులు తమబుద్ధివ్యాపారములలో నెట్టిమహోత్తరము లైనమార్పులను బొందినను, తమహృదయమూలలను మాత్రము నిశ్చలముగా నావిశ్వాసమునందు నిలిపి యుంచిరి. మిక్కిలి వినాశకర మైనదుర్జ్ఞేయవాదము (Agnosticism) ప్రబలినయాకాలము నందుఁ గూడ ప్రజలు దానిని విడువ లేదు. ఈనూతనాభిప్రాయములవలనఁ దమకు గలిగినసంశయములను నివారణ చేసికొని తమహృదయముల కత్యంతప్రీతిప్రద మైన యావిశ్వాసమును నిలువఁబెట్టుకొనుటకు జనులు ప్రయత్నములు చేయుచున్నారు.

పరలోకమును గుఱించి మనుజులకు విశ్వాస మేర్పడక పోవుటకు నొకగొప్ప యాటంకము గలదు. పుట్టినది యెల్ల గిట్టు ననునభిప్రాయము హిందువు లందఱిలో బాగుగ వ్యాపించి యున్నది. పయికి నిది యెంత సహేతుకముగాఁ గాన్పించినను, జాగరూకతతోఁ బరీక్షించితిమేని యెల్లవిషయములందును నది యథార్థము కా నట్లు తోఁపక పోదు. మీఁదుమిక్కిలి దానికి విరుద్ధ మైనయభిప్రాయమే వాస్తవ మయి నట్లు సకలశాస్త్రములు నుద్ఘోషించుచున్నవి. పదార్థవిజ్ఞాన మంతగా వ్యాపింపని పూర్వకాలమునందు ప్రపంచములోనివస్తువు లన్నియు గతించు నని సకలజనులును సాధారణముగా భావించుచుండిరి. గతించినపదార్థము లెల్ల నాశముఁ జెందుట లే దనియు, నదృశ్య మయ్యెడువస్తువు లన్నియు మాఱురూపమును దాల్చుచున్న వనియు ప్రకృతిశాస్త్ర మిప్పుడు నిరూపించినది. కనుక "జాతస్య మరణం ధ్రువం" అనునార్యోక్తి పదార్థప్రపంచమునందు సార్థక మగుట లే దని మనము గ్రహింపవచ్చును. అంకురించి నవి యెల్ల నంతు లేక సాగుచుండుటే మనము చూచుచున్నాము గాని యంతరించుచున్నట్లు గాంచము. మహాశాస్త్రజ్ఞుఁ డగు న్యూటను నొడివిన మొదటివిధాన మేమి బోధించుచున్నది? "చలనమునందుఁ బెట్టినప్రత్యాణువును నాటంకము లేవియుఁ దటస్థింపనిచో నొకేవేగముతో నెప్పటికిని సమముగాఁ బోవుచుండు" నని గదా! "విశ్వముయొక్క-ప్రయోజనార్థమై యాకర్షణశక్తి యొసంగఁబడిన దని మన మెంచుచో, నది యెన్నఁడో యాగిపోక మాన దని భావింపవలసినయావశ్యకము లేదు." అని తత్త్వజ్ఞానవిశారదుఁ డగు మార్టినో నుడువుచున్నాఁడు. స్థూలప్రపంచమునందే వాస్తవము కానట్టి "జాతస్య మరణం ధ్రువం" అనులోకోక్తి సూక్ష్మప్రపంచమునం దంతకంటె నిజము కానేరదు. స్థూలపదార్థములవిషయమున భారపరిమాణములను గూర్చి చెప్పవచ్చును గాని సూక్ష్మపదార్థములను గుఱించి యట్టి వనుటకు వీలు పడదు. స్థూలము లైనవస్తువు లుపయోగించినకొలఁది తఱుగును కాని యధ్యాత్మికవిషయములు వినియోగముచే వృద్ధి నొందును. ఇచ్చినకొలఁది పెరుగుటయు, కూర్చినకొలఁది తఱుగుటయు నీసూక్ష్మప్రపంచమునందు వాస్తవ మై జరుగుచున్నది. కనుక అది యున్నహేతువుచే నంతము గూడ నుండక తీఱ దని మన మాత్మవిషయమున నొప్పుకొన నావశ్యకము లేదు.

వస్తుప్రపంచమును వదలి యించుక మానవతత్త్వమును బరీక్షింతము. సకలమనుజులకును సాధారణముగాఁ గలవిశ్వాసమును నాకాంక్షను నిరాకరించుటకు వీలు లేదు గదా!

మానవప్రకృతియొక్క నిర్మాణమే జీవాత్మయొక్క నిత్యత్వమునకుఁ బ్రబలనిదర్శనముగా నున్నది. మనుష్యుఁడు క్షణభంగుర మగుజీవి కాఁడు. శాశ్వతముగా జీవించుటకై యుద్దేశింపఁబడిన ట్లాతనిస్వభావమువలనఁ దెలియవచ్చుచున్నది. భూలోకములోనియీ స్వల్పకాలము మాత్రమే గడపుటకై యేర్పాటు చేయఁబడినచో, నద్భుత మైనయాతని బుద్ధియు, నగాధ మైనయాతనియంతఃకరణమును, గంభీర మైనయాతనియిచ్ఛాశక్తియు పరిహాసాస్పదము లగును. ఇంతయల్పకాలములో శ్మశానవాటికకు నప్పగించుటకై మహత్తరము లైనయిట్టిశక్తులను భగవంతుఁడు మన కనుగ్రహించి యుండఁడు. అట్లయినచో నొక్కతృణము నైనను నిరర్థకముగా విశ్వమునందు సృజింపనియాపరమేశ్వరుఁ డట్టి యమోఘము లైనశక్తులను వ్యర్థము చేసె నని చెప్పక తప్పదు. మరణమే మానవజీవితము యొక్కగమ్యస్థాన మయ్యెనేని, యీవిశ్వమును నడుపుచున్నభగవంతుఁడు క్రూరాత్ముఁడో చపలచిత్తుఁడో యై యుండవలె నని యూహింపవలసి యుండును.

గీ. తెల్పదే నాదుజీవిత మల్ప మయ్యు,
జీవితం బెన్నటికిని నశింపఁ దంచు?
నట్లు గా కున్న, నప్పు డీయవని యెల్ల
నంధకారము, ధూళియౌ నరసి చూడ.

గీ. గగనమునఁ దోచునట్టిప్రకాశ మెల్ల,
మహినిఁ గాన్పించుసౌందర్యమహిమ మెల్ల
బుద్ధియు వివేకమును లేక పొలుపు సెడిన
కవిమనోవిభ్రమముఁ బోలి కానఁబడదె?

గీ. ఇటుల కానిచో నా కేల యీశుఁ డేల?
అస్థిరము లైనవానికై యాశ యేల?
అయ్యవి లభించు నని యెంచి యాగ నేల?
వసుధపై నుండునింత కీబాధ యేల?

మరణముతోడనే మనము నాశము నొంద మనువిశ్వాసమును మనకు స్మృతిసిద్ధము లగునెల్లవిషయములును దెలుపుచున్నవి. న్యాయము గెలువక పోవుటయు, నన్యాయము జయించుటయు మనము తఱుచుగా లోకములోఁ జూచుచుందుము. దృగ్గోచర మగు నీవిశ్వమునందే యధర్మమును జక్కఁబెట్టుటకును, ధర్మమును నిలుపఁబెట్టుటకును, నెన్నియో సదుపాయములు చేయఁబడిన వని నుడువుటకు సందేహము లేదు.

పుణ్యాత్ముఁడు నిర్మల మైనయానందమును బొందుటయు, పాపాత్ముఁడు దుర్భర మైన సంతాపము ననుభవించుటయు మనము సాధారణముగాఁ గాంచుచున్నాము. ఈసంగతులను గూడ మనము లెక్కలోనికిఁ దీసికొనినను, దోషమునకు ననుగుణ మైనశిక్ష గాని సత్కార్యమునకుఁ దగినగౌరవము గాని యీప్రపంచములో జరగుట లేదని మనము సమ్మతింపక వీలు లేదు. అందుచేఁ బుణ్యశీలుఁడు తనమంచికార్యములకు నుచిత మైన బహుమానమును, దుశ్శీలుఁడు తనదుష్కార్యములకుఁ దగినదండనమును ననుభవించెడు పరలోక మొకటి యుండవలె నని బుద్ధిమంతుఁడు తలంపక మానఁడు. ధర్మసంరక్షణనిమిత్తమును, ధర్మవిజయమునిమిత్తమును నిట్టియేర్పాటును భగవంతుఁడు చేసి యుండ నోపు నని మనన్యాయదృష్టికి గోచరము గాఁ గలదు. మనుష్యునికిఁ గలయీన్యాయాన్యాయవిచక్షణాజ్ఞానముయొక్క తత్వమును జక్కగా యోచన చేసి మహాశయుఁ డగు మార్టినో యీదిగువసారాంశముఁ దెలియఁబఱచుచున్నాఁడు. "ఈలోకములో మనము పొందెడుననుభవముతోడనే మననైతికస్వభావము తనపని నెంతయు నెఱవేర్చిన దని యొప్పుకొనుటకు సాధ్యముగాదు. అది యొకధర్మపరిపాలనమును బ్రకటించుచు, దానినే తఱుచుగా మనస్సునకు స్ఫురింపఁ జేయుచు, నట్టిపరిపాలన మిపుడు తటస్థింపక పోయినను దానిని మాత్రము విస్మరించుటకు వీలు లేకుండఁ జేయుచున్నది. అది యొక పరమావధిని జూపెడు భావిసూచన. ఈసూచనప్రకారము నెఱవేఱుటను మన మిపుడే చూడ లేకపోయినను, నది విశ్వాసార్హ మైన దనుటకు నిదర్శనములు ముందుగానే కాన్పించుచున్నవి. పాపాత్మునకును పుణ్యాత్మునకును మరణమే కడపటివిమోచనము నొసంగు నేని, వారి కారోపింపఁ దగినియనేకము లైనయసత్యముల నంతరాత్మ వారకి బోధించె నని మనము చెప్పుట కాధార మేర్పడుచున్నది." ఈవిధముగా నుండు నని స్పష్టముగా నిరూపించుటకు వీలు లేకపోయినను, నేదో యొకరూపమున మరణానంతరమునఁ గూడ మనయాత్మ లుండు నని నమ్మక తప్పదు. ఎట్లయినను జీవాత్మ తన మానసికాదిసకలవ్యాపారములమూలమున సంపాదించినజ్ఞానధనమును పరలోకమునందును నిలువ చేసికొని యుంచుకొను నని భావింపవలసి యుండును. నిత్యుఁడును అనంతుఁడు నగుభగవంతునియందలివిశ్వాసమువలెనే యాత్మ నిత్య మని నమ్ముటయు మానవులకు సహజ మైనమతానుభవమే యని బ్రాహ్మసమాజ మెంచుచున్నది.

ఆత్మ శరీరరహిత మైన దని నమ్మినచో, నింతకుఁ బూర్వము గూడ నాత్మ యుండెనని యొప్పుకొననలె నని కొందఱుబుద్ధిమంతులయభిప్రాయము. మరణ మేరీతిగా జీవాత్మయొక్క యంతము కా నేరదో, యాతీరుననే యీలోకమునందలిజన్మమే యాత్మయొక్క ప్రారంభము గా దని వారు వాదించుచున్నారు. ఆత్మకుఁ బూర్వజన్మ ముండుటకు వీలు లే దని ఖండితముగా బ్రాహ్మసమాజము నుడువుట లేదు. అయినను మరణానంతరమున జీవాత్మ యుండు నని చెప్పుటకుఁ గలయట్టిబలవత్తరము లైన యాధారము లీపూర్వజన్మవిషయమునఁ గాన రావు. పరలోకము గల దని ఋజువు చేయఁ గలిగినంతసులభముగాఁ బూర్వజన్మము గల దని మనము నిరూపింపఁ జాలము. ఆత్మకుఁ బరలోకము లే దని చెప్పెడుపక్షమున ఆస్తికమతము గాని మఱి యేమతము గాని వర్ధిల్లుటకు వీలు లేదు. మృత్యువే మన కంత మయ్యెడునో, మనయధ్యాత్మిక భావములును నైతికాభిప్రాయములును నేవిధ మైనవృద్ధినిఁ జెందక యంతరింపవలసినదే గాని వానికి వేఱుగతి యేమియుఁ గాన రాదు. పొందఁ దగినయౌన్నత్యమును బొందకయే యీజన్మముతోడనే జీవాత్మ జీర్ణ మగు నని యెంచుటకంటె నిదియె యాత్మకుఁ బ్రారంభదశ యని నుడువుటయే యెక్కువ యుక్తియుక్తముగాను, యథార్థముగాను దోఁపక పోదు. తమయధ్యాత్మిక, నైతిక, రసజ్ఞానశక్తులమూలమున మానవులు పొందినయనుభవములను మనము జాగరూకతతోఁ బరీక్షించితిమేని, జీవాత్మయొక్క నిత్యత్వమును నిరాకరింపఁ జాలము.

కాని, యిట్టిబలవత్తరము లైనహేతువులు పూర్వజన్మవిషయమున మనకు గనఁబడుట లేదు. జనులలోఁ గలస్థితిభేదములే పూర్వజన్మమునందు మనము విశ్వాసమును గలిగి యుండుటకుఁ బ్రబలకారణము లనియు, నట్లు కానిచో నాభేదములకుఁ దగినసమాధాన మిచ్చుటకు వీలు లే దనియుఁ గొందఱు దురభిప్రాయపడుచున్నారు. మానవులలో ననేక స్థితిభేదము లుండుట వాస్తవమే. ఒకఁడు కూటికి లేనిపేదవాఁడుగను మఱియొకఁ డాగర్భశ్రీమంతుఁడుగను పుట్టుచున్నాఁడు. ఒకఁడు సకలరోగములకు నాశ్రయుఁ డై బలహీనుఁ డై యున్నాఁడు. వేఱొకఁడు నిరామయుఁ డై బలాఢ్యుఁ డై యున్నవాఁడు. మిక్కిలి ఘోరము లగునీభేదములను ధర్మస్వరూపుఁ డగుభగవంతునికి నారోపించుటకు వీలు లే దనియు, నివి పూర్వజన్మసంచితము లనుట యెంతయు సహేతుక మనియుఁ గొందఱు భావించుచున్నారు. మనుష్యులలోఁ గల యీస్థితిభేదములే హిందువులకుఁ బునర్జన్మము

నందు దృఢ మైనవిశ్వాస ముండుటకుఁ గారణ మై యుండవ నోపును. ఎవనికర్మఫలితము వాఁ డనుభవింపక తీఱ దని ప్రజలలోఁ గలనమ్మకము గూడ నీజన్మపరంపరతో సంబంధముఁ గలిగి యున్నది. కార్యకారణసంబంధముతో సమాన మైనయీకర్మవిధానము సకల జనులు నామోదింప వలసినయంశ మే. తాఁ జేసినకర్మముయొక్క ఫలితమును ప్రతిమనుష్యుఁడును న్యాయముగానే యనుభవింపక తప్ప దని బోధించెడుకర్మసిద్ధాంతమునకు విరుద్ధముగా బ్రాహ్మసమాజ మేమియుఁ జెప్పుట లేదు. సత్కార్యమునకుఁ దగినబహుమానమును, దుష్కార్యమునకుఁ దగినశిక్షయుఁ బ్రతిమనుష్యుఁడు ననుభవింపక తీఱదు. నీతి లోకములో నభివృద్ధిఁ గాంచుటకు నిట్టిసిద్ధాంత మావశ్యక మని బ్రాహ్మమత మొప్పుకొనుచున్నది. కాని, యీకర్మసిద్ధాంతమునకును పూర్వజన్మ, పునర్జన్మసిద్ధాంతములకును నేవిధ మైనసంబంధమును లేదు. కర్మసిద్ధాంతమునకును జన్మాంతరసిద్ధాంతమునకును సంబంధము లే దని చెప్పెడిచో, నీశ్వరకారుణ్యమును మనము శంకింపవలసి వచ్చు నని యెంచుట వట్టిభ్రమ. కర్మసిద్ధాంతప్రకారము పునర్జన్మమును నమ్ముటచే పరమేశ్వరుని నిష్పాక్షికత్వము స్థిరపడు నని తలంచుట యెంతటిగొప్పపొరబా టయినది కొంచె మోపికతో నీవిషయము నాలోచించినచో మనము తెలిసికొనవచ్చును. ఈజన్మమునందలి యవస్థాభేదములకు వెనుకటిజన్మమునందలికర్మము కారణ మైనచో, నాజన్మమునందలి స్థితిభేదములకుఁ గారణ మేమి? దానికి వెనుకటిజన్మమునందలికర్మ మని చెప్పవలసివచ్చును. తిరిగి యీవెనుకటిజన్మమునందలి స్థితిభేదములకుఁ గారణ మేమి యన్నచో, దానికి వెనుకటిజన్మమునందలికర్మమే యని యుత్తరము వచ్చును. ఇట్లు యోచించినచో, జన్మము లొకటికి పూర్వ మొకటి యున్న వని చెప్పుకొనవలసి వచ్చునే గాని స్థితిభేదములకుఁ దృప్తికర మైనసమాధానము చిక్కుట లేదు. భగవంతునికిఁ బక్షపాతము నారోపింపఁ దగినట్టిస్థితిభేదములే లోకములో నున్నచో, నవి నూరు గాని వేయి గాని సంవత్సరములకిందట నున్న వని యొప్పుకొనుటచే మనకుఁ జేకూరినలాభ మేమి? పరమేశ్వరుఁ డెల్లవారిని సమానముగా సృజించినచో మొట్టమొదట నట్టిస్థితిభేదము లేర్పడుటకుఁ గారణ మేమి? ఈజన్మమునందలిపరస్థితికి వెనుకటిజన్మమునందలికర్మమే కారణ మైనచో కర్మపరంపరకును, నానాజన్మములందలిస్థితిభేదములకును హేతుభూత మైనయాప్రథమకర్మ మెట్లు కలిగినది? ఈకాలమును దప్పించి పూర్వకాలమునకు నెట్టుటచే మన మెట్లు భగవంతుఁడు పక్షపాతరహితుఁ డని నిరూపింపఁ గలిగితిమి?

ఆక్రమములుగా మనము భ్రమించెడునీస్థితిభేదముల నేర్పఱచినపరమేశ్వరుని న్యాయబుద్ధినిఁ గూర్చి మనకుఁ గలిగినసంశయములను దీర్పలేకపోవుటయే గాక, యీ జన్మాంతరసిద్ధాంతము లోకములో ననుసరింపఁబడున్యాయపద్ధతికిని మననీతిజ్ఞానమునకును గొంతవఱకు విరుద్ధమై యున్నది. ఒకనిమీఁద శిక్ష విధించునపుడు, ఆశిక్షితుఁడు తన నేరము నెఱుఁగుట ముఖ్యావశ్యకముగా నెంచఁబడుచున్నది. చేసిననేరమునకుఁ గేవలము ప్రతికారముగా విధింపఁబడుశిక్షయైనను నేరస్థునివర్తనమును దిద్దుటకై యుద్దేశింపఁబడినశిక్షయైనను వాదండనము ననుభవించువాఁడు తనదోషము నెఱుఁగనిపక్షమున నేమాత్రము ప్రయోజనముండదు. ప్రతికారముగా విధింపబడినశిక్షయైనచో శిక్షితుఁడు తననేరమును దెలిసికొనవలె నని మనన్యాయదృష్టికి గోచరమగుచున్నది. మానవులచే నేర్పఱుపఁబడినశాసనమే తప్పును జెప్పకుండ శిక్షను విధించుట లేదు. నడతను సవరించుటకై యుద్దేశింపఁబడినశిక్షావిషయమున నేరస్థుఁడు తనదోషము నెఱుఁగనిచో నేమియు లాభముండదు. దోషి తననేరమును గ్రహింపనిచోఁ దనప్రవర్తనము నెటుల బాగుచేసికొనఁ గలఁడు?

మనహృదయములఁ గలవరపెట్టుచున్న మానవసంఘములోని యీన్యాయలోపములకు సహేతుకములైనసమాధానముల నొసంగక పోవుటయే గాక యీజన్మాంతరసిద్ధాంతము నూతనములైనసంశయశృంఖలలో మనలను దగిలించుచున్నది. జన్మాంతరమునందు విశ్వాస మున్నను లేకపోయినను బ్రాహ్మమత మంతగాఁ బాటిగాఁ దీసికొనదు. ఈ సిద్ధాంతమును గుఱించి, యవు నని కాని కా దని కాని నిర్ధారణ చేయుటకు బ్రాహ్మసమాజము పూనుకొనదు. తనజీవనచారిత్రము పూర్వ మెప్పుడో యారంభమైన దని యెంచినప్పటికి, నీజన్మముతోనే ప్రారంభించిన దని యెంచినప్పటికి బ్రాహ్మసమాజికుని యొక్క విశ్వాసము చలింపవలసినపని లేదు. ఈశ్వరునిధర్మశాసనమున కనుగుణముగా నున్నంతవఱకు నొకజీవి నిరంతరమైనయీమహాకాలప్రవాహములో నేక్షణమునందుఁ బుట్టినను నిబ్బంది లేదు. అందుచే బ్రాహ్మమతమునకు లాభము గాని నష్టముగాని కలుగదు.

పూర్వజన్మవిచారము నొక్కొక్కనిబుద్ధిప్రచారమునకుఁ దగినచందమున యోజించుకొనుటకు వదలి ప్రతిమనుష్యునకును గల "నేను" అనుజ్ఞానమునే బ్రాహ్మమతము ముఖ్యముగాఁ దీసికొనుచున్నది. ఒకఁడు పూర్వజన్మ మున్న దనినను, మఱియొకఁడు లే దనినను, హేతుజ్ఞానాదిశక్తులతోఁ గూడిన "నేను" అనుజ్ఞానము మాత్రము తనకుఁ గల దని ప్రతిమానవుఁడును నమ్ముచున్నాఁడు. బ్రాహ్మమతమున కింతయే చాలును.

మానవుఁ డనువాఁ డొకఁడు గలఁ డనియు, నతనియునికి మాయగా దనియు స్థిరపడుటయే యాస్తికమతమునకు ముఖ్యముగాఁ గావలసినది. ఒకవైపున దేహాత్మవాది శరీరవిలక్షణ మైనజీవాత్మ లే దనియు, ఆత్మ చేయునట్లు మనము భావించెడుకార్యములన్నియు మెదడు, నాడులమూలముననే జరుగుచున్న వనియు, శరీరము నశించినవెంటనే యాత్మకు నారోపించెడు వ్యాపారములు గూడ నాగిపోవు ననియు వాదించుచున్నాఁడు. మఱియొకప్రక్కన అద్వైతవాది పరమాత్మకు భిన్న మైనయాత్మయే లే దనియు, నాత్మ పరమాత్మ లొక్కటియే యనియు నొడువుచున్నాఁడు. 'జీవేశ్వరు లొకటియే' యనుటలో జీవునికి ఈశ్వరుడే యాధారుఁ డని గాని, పరబ్రహ్మముయొక్క లక్షణములు జీవుని యందుఁ గల వని గాని యభిప్రాయపడినచో నద్వైతవాదులతో బ్రాహ్మసమాజము గూడ నేకీభవించుచున్నది. అట్లు గాక భగవంతునికిని మానవునకును భేదమే లే దనియు నిద్దఱొకటియే యనియుఁ జెప్పఁ బూనుకొనినపక్షమున నట్టిభావములతో బ్రాహ్మసమాజ మేకీభవింపఁ జాలదు.

ప్రతిమనుష్యుఁడును బ్రత్యేకవ్యక్తి యనుభావమే మతమునకు మూలాధారము. దీనిని హేతువులమూలమున నిరూపింపవలసినయావశ్యకము లేదు. ఇది ప్రత్యక్షసత్యము. మానవుఁడు భగవంతునికి వేఱయినవాఁ డనియు, నతఁడు తనకార్యాకార్యములకు నుత్తరవాది యనియు, నొప్పుకొనినచో మతమును, నీతియు నర్థశూన్యము లై యంతరింపవలసి యుండును. మనుజుఁ డెన్నటికిని భగవంతుఁడు గా నేరఁడు. ఏపాటిజ్ఞానము గలమానవుఁడైనను తాను పరమేశ్వరునినుండి వేఱనుస్మృతినిఁ గలిగియే యున్నాఁడు. జీవాత్మయుఁ బరమాత్మయు నొక్కటె యని వాదించుట యతిసాహసమనియు, యుక్తిబాహ్య మనియు బుద్ధిమంతుఁ డగువాఁడు సమ్మతింపక మానఁడు. మనుష్యుఁడు భగవంతునినుండియే జన్మించుటయు, నతనియందే జీవించుటయు, నతనికి సంబంధించినవాఁ డగుటయు వాస్తవమనుటకు లేశ మైనను సంశయము లేదు. కాని యతఁడే భగవంతుఁడు గాఁడు. తత్వవేత్త యగునొకమహాశయుఁ డిట్లు నుడువుచున్నాఁడు. "మానవుని భగవంతునిలో

లీనము చేయునట్టియీయద్వైతసిద్ధాంత మసత్యమును, నష్టహేతువు నని నామనస్సునకుఁ దోఁచుచున్నది. జీవేశ్వరులు వే ఱనుదానినే వివేకుల మగుమనము నేర్చుకొనవలసిన ముఖ్య మైనసత్యము. దేవుఁడు న న్నెట్లు సృజించెనో నాకుఁ దెలియదు. భగవంతుని యందు లీనము గాక విడిగా నుండునేనొక జీవి నని యెఱుఁగుదును. మనుజుఁ డిట్లు పరమేశ్వరునినుండి వేఱుగా నుండుటయే సకలప్రార్థనములకును, సమస్తనయప్రవర్తనమునకును హేతుభూత మనియు, నిచ్ఛాకర్తృకవిషయములకును పశ్చాత్తాపమునకును, కృతజ్ఞతాభావమునకును, నున్నతాభిలాషలకును, ఈశ్వరసాంగత్యమునకును, ప్రార్థనమునకును, సాధార మనియు నాకుఁ దోఁచుచున్నది. భగవంతునిచే సృష్టింపఁబడి యనుక్షణమును నతనిచే సంరక్షింపఁబడుచు, నతనిసద్భావంబులోఁ బాల్గొనినవార మై, యావద్బలమును యావచ్ఛక్తియు నతనినుండియే పొందుచున్నవార మైనప్పటికి మనము మాత్ర మతనికి వే ఱయినయునికినిఁ గలిగి యుండి మనము చేసెడుకార్యాకార్యములయొక్క ఫలములను మనమే యనుభవించుచున్నారము. అనంతకాలమువఱకు నీయేర్పాటు జరుగునదే గాని నడుమ నంత మొందునది గాదు. బ్రాహ్మమతప్రకారము, ఆత్మాభివృద్ధి యాత్మవినాశము గాదు; ఈశ్వరునిలో లీనమగుటయుఁ గాదు; జీవుఁడు తనయిచ్ఛ నీశ్వరేచ్ఛతో నైక్యము చేసి నిరంతరాయముగా దయాసత్యశౌచములందు నభివృద్ధిఁ బొందుటయే యాత్మాభివృద్ధి యగును. ఏవేదములను బ్రమాణములనుగాఁ గొని జీవేశ్వరులయైక్యమును హిందువులు స్థాపించిరో, యావేదములే జీవాత్మపరమాత్మలు వే ఱని యిట్లు స్పష్టముగా బోధించుచున్నవి.

శ్లో॥ ద్వా సుపర్ణా సయుజా సఖాయా సమానం
వృక్షం పరిషస్వజాతే. [ముండకము]

[అర్థము] సుందర మైనపక్షములు గలరెండుపక్షులు (జీవాత్మపరమాత్మలు) జంటగాను స్నేహముగాను (శరీర మను) నొకవృక్షమును నాశ్రయించి యున్నవి.

రామమోహనుఁడు సహగమనమును మాన్ప ప్రభుత్వము వారిని వేఁడుట.

ఇట్లు దొరతనమువారు సహగమనము నాఁపుటకై చేయుచున్న ప్రయత్నములు, విధించినశాసనములు పూర్వాచారపరాయణులలోఁ గలవరము గలిగింప, వారా శాసనముల రద్దుపఱుపుఁడని వేఁడుచుఁ దొడ్డ సేఁ దొరతనమువారి కొకవిన్నపత్రికఁ బంపుకొనిరి. దానికిఁ బ్రతికూలముగా 1818 వ సం॥ ఆగస్టునెలలో రామమోహనుఁడును, నాతని స్నేహితులును ఘోరమగుసహగమనమును నిరసించుచు మఱియొకవిజ్ఞాపన మంపిరి. సహగమనమునుగూర్చి రామమోహనుఁడు కొన్నికరపత్రములను గూడ బ్రచురించెను. అందు స్త్రీలమంగళస్థలను గూర్చి సంతాపకరమైనకొన్నివాక్యములు గలవు. వాని నిందు సంగ్రహముగ లిఖించుచున్నాను.

మొదటిది — సాధారణముగా స్త్రీలు పురుషులకన్న బలపరాక్రమములందు నికృష్టులగుట యథార్థముగాఁ గొని పురుషులు వారిసహజసౌజన్యముల మాటుపఱిచి వీరు మిక్కిలి వారి కష్టియోగ్యతలే లేవని నిందించెదరు. వారికి దమనైసర్గికసౌజన్యములఁ జూపఁ దిరుణ మొసంగకయే, వారు జ్ఞానహీనలని నుడువుట మిక్కిలి అన్యాయము! పూర్వము లీలావతి, భానుమతి, మున్నగునారీరత్నములు శాస్త్రములపరిపూర్ణజ్ఞానము వొందినట్లు వినమే? మఱియు యాజ్ఞవల్క్యమునీంద్రుఁడు తనయర్ధాంగియైన మైత్రేయికి బ్రహ్మోపదేశంబు సేయ నద్దానిని గ్రహించి యామె సిద్ధిఁ బొందినట్లు యజుర్వేదమునఁ జెప్పఁబడి యుండ లేదా?

రెండవది — నారీమణులకు స్థిరచిత్తము లేదని దూషించెదరు. ఇది యెంతయు నాశ్చర్యకరము. మరణమనఁగానే గజగజ వణఁకుపురుషులచే నొప్పనీదేశముఁ గాంతలు తమపతుల శవములతో దగ్ధము కాఁబడుటకు దృఢమనస్కలై నిజశరీరముల నర్పించుచున్నారు. మీ రన్ననో వారికి దృఢనిశ్చయము లేదని వారిని నిందించుచున్నారు.

మూడవది — అబలలు విశ్వాసార్హలు కారని నుడివెదరు. ప్రతిపట్టణమునందును ప్రతిగ్రామమునందును బురుషులచే స్త్రీలు, స్త్రీలచే బురుషులున్ను, నెన్నఁడెక్కువగను తఱుచుగను మోసపోఁబడుచున్నారో విచారించిన నీవిషయము విశదమగుచున్నది. పురుషులందఱును సాధారణముగాఁ జదువను వ్రాయను నేర్చియుండి వ్యవహారములఁ

జక్కఁబెట్టియుండుటచేఁ జను వెఱుఁగని స్త్రీలస్వల్పలోపములను గోరంతలు కొండంతలు చేసెదరు గాని తాము వారయెడఁ గావించుదుష్కార్యముల మదిఁ దలంపరు. స్త్రీ లితరులను దమంతలెనే నిష్కపటులని నమ్మి వారికిఁ దమగుట్టుమట్టు నిచ్చెదరు. అది వారి తప్పితమే. అందుమూలమున వారు శిక్ష ననుభవించుచునే యున్నారు. ఇంతమాత్రపు స్వల్పనేరమునకే వారు భయంకర మగునగ్నిమరణమునకుఁ బాల్పడుట మిక్కిలి ఘోరము.

నాల్గవది—స్త్రీలకుఁ బురుషులకంటె నింద్రియనిగ్రహత్వము తక్కువ యనియుఁ గావున వారికిఁ బురుషులకంటెఁ గామ మెక్కుడనియు నొకనీచమైననింద వారిపై నారోపించెదరు. ఇది యెంతవఱకు సత్యమో, మనదేశమునందలి వైవాహికాచారములఁ బట్టియె నిర్ణయింపవచ్చును. ఒక్కపురుషుఁ డిద్దఱఁ ముగ్గురఁ గడకుఁ బదుగుర వేయేల యెంతమందిభార్యల నైన నొకరిపిదప నొకరిని గాని లేక యందఱి నొక్కసారిగఁ గాని పరిణయ మాడవచ్చును. కాని స్త్రీ యొక్కపురుషునిమాత్రమె వివాహమాడి యాతని మరణానంతరమునఁ బ్రాపంచికసౌఖ్యముల నెల్లఁ బరిత్యజించి యాతని ననుగమించుట యైనను, లేక విరాగిని యై తనజీవయాత్ర నత్యంతకఠినముగ గడపుట యైనను గోరుచున్నది. దీనివలన స్త్రీపురుషులలో నింద్రియనిగ్రహత్వ మెవ్వరి కధికముగఁ గలదో మీరలె నిర్ణయించుకొందురు గాక!

ఐదవది—నారీమణులు సద్గుణసంపన్నులు గారని యన్యాయముగా వారిని నిందించెదరు. వా రనుభవించుబాధలు, అగౌరవములు, తృణీకారములు, వ్యసనములు నపరిమితములు. వీని నెల్ల భరించుటకు వారికిఁ గలసౌశీల్యమే కారణము. వివాహకాలమందు భార్య భర్తలో సగముగాఁ బరిగణింపఁ బడుచున్నను వివాహానంతరము క్షుద్రజంతువులకన్న నధమముగాఁ జూడఁబడుచున్నది. భర్తవలనను అత్తమామలవలనను తదితరబంధువులవలనను నామె యనుభవించుబాధలు గణనాతీతములు. ఇవ్విధమున స్త్రీలు కష్టములకు లోనయి విధేయలై యుండుటయే గాకయు వారిని భయంకరసహగమనము నుండి రక్షించుటకు మీకు హృదయము కరఁగనందునకు మిక్కిలి చింతిల్లుచున్నాను.”

రామమోహనుఁడు వాక్శూరుఁడు మాత్రమే కాక కార్యశూరుఁడు గూడ నగుటచే విజ్ఞాపనలతోను వాదప్రతివాదములతోను చాలింపక తనయుద్యమమును గొనసాగించుటకై యొకసంఘము నేర్పాటుచేసి యందలిసభ్యులు మిక్కిలి చతురముగాఁ బని జరుపునట్లు చేసెను. ఇదివఱలో మేయరుప్రభువు సహగమనమును మాన్పఁ గొన్ని శాసనములఁ బ్రకటించి యుండె నని చెప్పియుంటిమి. ఆశాసనములు చక్కఁగా నమలులో నుంచఁబడుచున్నవో లేవో చూచుటయే యీసంఘమువారికృత్యము. కలకత్తాలోను దానిప్రాంతమునందును సహగమనము జరుగుప్రతిస్థానమునకుఁ జని యేవిధమైన బలవంతము గలుగకుండునట్లును శాసనమునఁ గలయితరాంశములు చక్కఁగా ననుకరింపఁబడునట్లును వీరు చేయుచుండిరి. 1829 వ సంవత్సరమున విలియంబెంటిక్కుప్రభువు సహగమనమును బూర్తిగా మాన్పువఱకు నీసంఘమువారతిశ్రద్ధతోఁ బాటుపడుచుండిరి.

మఱియు రామమోహనుఁడు 1822వ సంవత్సరమున 'కౌముది' యనుతనబెంగాలీపత్రికయందు వారసత్వవిషయమున హిందూధర్మశాస్త్రానుసారముగ స్త్రీలకుఁ గలప్రాచీనహక్కుల నూతనాక్రమణముగూర్చి యొకచిన్నవ్యాసమును బ్రచురించెను. అందాతఁడు బహుభార్యాత్వమును నిరసించుచు హిందూవితంతువులదురవస్థను వర్ణించుచు, వితంతువులు తామనుభవించుచున్నదౌర్భాగ్యదశకన్న ననేకవిషయముల మరణమే మేలని యెంచి యిట్టిస్వచ్ఛందమరణమున కొడిగట్టి యుందు రని సూచించి యుండెను. ఒకభార్య సజీవురాలై యుండఁగనె వేఱొకభార్యను స్వీకరింపఁ గోరుప్రతిమానవుఁడును నట్లు చేయుటకుఁబూర్వము బహుభార్యాస్వీకారమునుగూర్చి హిందూధర్మశాస్త్రములయందుఁ బ్రతిపాదింపఁబడిన నియమములలో నొక్కటియైనను బ్రకృతము తనవిషయమున వర్తించుచున్న దని యొకన్యాయస్థానమున ఋజువుపఱిచి పిమ్మట వివాహమాడవలయు ననునిబంధన ముండవలయు నని రామమోహనునివాదమై యుండెను. ఇది యల్పసంస్కరణమే యైనను, నియ్యది యనేకస్త్రీలను దుర్దశనుండి తొలఁగించుటకుఁ జాలి యుండు నని యాతఁడు దృఢముగ నమ్మియుండెను.

హిందూధర్మశాస్త్రములం దెందును వితంతువున కాత్మత్యాగము విధింపఁబడి యుండ లేదనియు భక్తివైరాగ్యములతో జీవనయాత్ర గడపుటే యుత్కృష్టధర్మ మని యవి యుద్ఘోషించుచున్న వనియు రామమోహనుఁడు ప్రభుత్వమువారికి నచ్చఁజెప్పెను

కావున నాతఁడు సహగమనమును నిర్మూలము జేయుటయందు వారికమిశనుసహకారి యై యుండెను. ఆతఁడు జూపినకారణములనే యాధారముగాఁ గైకొని గవర్నరుజనరలు సహగమనబంధనశాసనపత్రికను వ్రాసెను.

సహగమనమునుగూర్చి రామమోహనుని యుద్యమము లింతటితో ముగియ లేదు. ఆతనివిరోధు లందఱు ప్రతిఘటించి విలియంబెంటిక్కుప్రభువునకు దొరతనమువా రవలంబించినపక్షము ప్రతిపాదనీయము గాదని 1830వ సంవత్సరము 14వ తేదిని విజ్ఞాపన మంపిరి. అందు కలకత్తానివాసుల 800 మంది సంతకములును, 120 మంది పండితులయభిప్రాయములును వ్రాయఁబడి యుండెను. అట్టిదే మఱియొకటి 340 మందిచే చేవ్రాలు చేయఁబడి కలకత్తాపురప్రాంతములందలిజనులచేఁ బంపఁబడెను. రామమోహనుఁడు వెంటనే మేల్కొని రెండుదినము లయినపిదప ననఁగా 16వ జనవరి నాఁడు గవర్నరుజనరలు గారొనరించినఘనకార్యమునకు వందనము లర్పించుచు రెండు విజ్ఞాపనల నంపెను. అందు మొదటిదానియందు 300 మంది హిందువులును రెండవ దానియందు 800 మంది క్రైస్తవులును చేవ్రాలు చేసియుండిరి. రామమోహనుని యుద్యమమును నివారింప నామఱుసటిదినముననే యనగా 17వ జనవరినాఁడే యాతని విరోధు లొకపెద్దసభఁ గావించి యందు ఇంగ్లాండుదేశమునందలి యధికారులకు విన్నవించుకొనుటకుఁ దీర్మానము జేసికొనిరి. ఆతరుణముననే "ధర్మసభ" గూడ స్థాపింపఁబడెను. దానికి నాక్షణముననే రు 11260 లు చందాలు వసూ లయి ప్రారంభనిధిగా నేర్పడెను. ప్రతిపక్షులు చేసికొన్నతీర్మానములకుఁ గాని వారేర్పఱిచినసభకుఁ గాని రామమోహనుఁ డెంతమాత్రము వెఱవ లేదు. ఆతఁడు వెంటనే వితంతుదహనము హిందూమతధర్మ మని యెంచుచున్న వారి చెప్పెడిశాస్త్రప్రమాణముల నుదాహరించుచు నొకగ్రంథమును బ్రచురించెను. అందు 120 మంది పండితులవాదనలును ఖండింపఁబడెను. రామమోహనుఁడు ప్రతిపక్షులు చేయుచున్నప్రయత్నముల విఫలము గావింప సర్వవిధములఁ బ్రయత్నించుచుండెను. ఆతఁ డింగ్లాండుదేశమున కేగుట కదియు నొకముఖ్యకారణ మై యుండెను. ఇవ్విధమున రామమోహనుఁడు కడవఱకు హిందూస్త్రీ పక్షపాతి యై పోరాడెను.

## ఆంగ్లేయవిద్యాప్రచారణము.

రామమోహనుడు పారసీకసంస్కృతభాషలయం దమితపాండిత్యము సంపాదించి యుండియు దూరదృష్టి గలవాఁడయి స్వదేశీయులపునరభివృద్ధికి పాశ్చాత్యశాస్త్రజ్ఞాన మత్యంతావశ్యకమని యెఱింగి ఆంగ్లేయవిద్యావ్యాపనమునకై పాటుపడెను. 1816 వ సంవత్సరమున నాతఁడు స్వదేశబాలురకు నాంగ్లేయవిద్యను శాస్త్రములను బోధించుటకై యొకసంఘమును స్థాపించెను. 1823 వ సం. న తనస్వంతద్రవ్యముతో నొక యాంగ్లేయపాఠశాలను స్థాపించెను. దీనియందే బ్రహ్మసమాజద్వితీయనాయకుఁ డయిన మహర్షి దేవేంద్రనాథటాగూరు తనప్రారంభవిద్య నభ్యసించెను.

స్వదేశీయులవిద్యాభివృద్ధికై 1813 వ సం. న ఈస్టిండియాకంపెనీవారొసంగిన లక్షరూపాయలను 1823 వ సం.న విద్యావిషయికసంఘమువారిస్వాధీనము చేయఁబడెను. ఆసంఘమునందలిసభ్యులలో ననేకులు సంస్కృతపారసీకభాషావిశారదు లగుటచే వారి ప్రోద్బలమువలన నప్పటిరాజప్రతినిధి యయిన అమహర్స్టుప్రభువు సంస్కృతభాషాబోధనకై యొకకళాశాలను కలకత్తాపురమున స్థాపింప నిశ్చయించెను. ఆయేర్పాటు సరి యయినది కాదనియు, హిందువుల నజ్ఞానదశయందే యుంచుట ప్రభుత్వమువారియుద్దేశ మయినయెడల నట్లు చేయవచ్చు ననియు, నట్లు కాక వారియుద్దేశము హైందవాభివృద్ధియే యయినయెడల, నంతకంటెను జ్ఞానాభివృద్ధికర మైనట్టియు ప్రకృతిరసాయనాదిశాస్త్రముల బోధించునట్టియు విద్య నేర్పవలె ననియు రామమోహనుఁడు ప్రభుత్వమువారికి విన్నవించెను. స్వదేశీయులలో విద్యావిషయమై మిక్కిలి తక్కువయినయభిప్రాయము ప్రబలియున్న యాకాలమునందు నిట్టివిజ్ఞాపనము నొకవంగదేశీయుఁడు పంపుట మిక్కిలి యాశ్చర్యకరము. దీనినిబట్టియే రామమోహనుఁడు నూతనహిందూదేశమును నిర్మింప భగవంతునిచేఁ బంపఁబడిన మహాపురుషుఁడని నమ్మఁదగి యున్నది.

1830 వ సంవత్సరమున స్కాట్లాండుదేశక్రైస్తవమతబోధకుఁ డయిన అలెగ్జాండరు డఫ్ అనువాఁ డొకఆంగ్లేయపాఠశాలను స్థాపించి రామమోహనునిసాహాయ్యమువలననే మొదటియాఱుగురు విద్యార్థులను సేకరింపఁ గలిగె నని యిదివఱలోఁ జెప్పియుంటిమి. ఆపాఠశాల నుంచుటకు గృహమును గూడ రామమోహనుఁడే సంపాదించి యిచ్చి యుం డెను. ఇట్లాతఁ డనేకవిధముల మనదేశమున నాంగ్లేయభాష యభివృద్ధి జెందుటకై ప్రయత్నించెను. ఆప్రయత్నము లన్నియు 1835 సం. న అనఁగా నతఁడు గతించిన రెండుసంవత్సరములకు ఆంగ్లేయవిద్యావిషయికశాసనోద్ఘాటనమువలన సఫలీకృతములయ్యెను.

## భాషాభివృద్ధి.

ఆకాలమున వంగభాషలో గ్రంథము లతిస్వల్పముగా నుండెను. అవియు రెండు మూఁడుశతాబ్దములకుఁ బూర్వము రచింపఁబడినపద్యకావ్యములు గాని గద్యకావ్యములు గావు. వచనమున వ్రాయను జదువను జనులకు చేతగా కుండెను. ఈకాలంతను భాష శ్రీరామపురమునందలిమతప్రచారకులును పోర్టువిలియంకళాశాలాపండితులును ప్రయత్నించిరి గాని ప్రస్తుతబెంగాలీవాఙ్మయమునకు దిట్టమయినపునాది వేసి కీర్తి వడసినది రామమోహనుఁడే. పండితులకు మాత్రమే గ్రాహ్యమగుకఠినశైలిని విడిచి యాతఁడు తనగ్రంథముల నన్నిటిని సర్వజనాదరణమైనసులభశైలిని రచించెను. సామాన్యజనులు చదువుకొన వీ లగునట్లు బెంగాలీభాషయందు వ్యాకరణమును భూగోళమును రచించెను. కౌముది, మీరటు అనువార్తాపత్రికల నడపుటయందు జనులకు జ్ఞానదాయకము లయిన సంగతులఁ గఱపుటయే యాతనియుద్దేశమై యుండెను. ఆతఁ డవలంబించినమార్గమునే యాతనివిరోధులును త్రొక్కి, తాము సంస్కరణపక్షమువారితో సహగమనముగూర్చియుఁ దదితరవిషయములగూర్చియుఁ జేసినవాదనలను తమసమాచారచంద్రిక యనుపత్రికాముఖమునఁ బ్రకటించుచుండిరి.

రాజప్రతినిధి యయిన హేస్టింగ్సుప్రభువు ముద్రాయంత్రములకఠిననిర్బంధనల నించుక సడలించుటచే, పత్రికలు నిరాటంకముగా తమయభిప్రాయముల వెల్లడించుచు దేశమునకు మహోపకారము గావించుచుండెను. కాని వానిస్వాతంత్ర్యమునకు త్వరలోనే యిక్కట్టులు వాటిల్లెను. జానుఆదాము అనుసివిలుసర్వీసుఉద్యోగస్థుఁ డొకఁడు కొంతకాలము రాజప్రతినిధిగా నుండుట తటస్థించెను. ఆతఁడు ముద్రాయంత్రస్వాతంత్ర్యముల నణఁగఁద్రొక్కఁ గొన్నిశాసనములఁ జేసెను. "కలకత్తాజర్నలు" అనుపత్రికకు సంపాదకుఁ డయిన బక్కింగాము అనునతఁడు ప్రభుత్వమువారు చేసినపరిపాలనాసంబంధమైనశాసనము నొకదానిని తనపత్రికయందు విమర్శించుటచే నాతనికి దేశాంతరవాసశిక్ష విధింపఁబడెను. ఆతనికి సహకారిగా నుండిన సానుఫోర్డు ఆరునాటు అను వానిని అట్టినేరము చేసినందునకు ఇంగ్లాండునకు పంపివేసిరి. మఱియు పత్రికాసంపాదకులును పత్రికాధిపతులును ముద్రాయంత్రాధికారులును రాజప్రతినిధియనుజ్ఞను విధిగా పొందవలయు నని కొన్నినియమములు కూడ యేర్పాటు చేయఁబడెను. వీనిమూలమున పత్రికలయందు బహిరంగముగా దేనిని వ్రాయుటకును జనులు భయపడుచుండిరి.

రామమోహనుఁడా నిబంధనలఁ గొట్టివేయించుటకుఁ దనశక్తికొలఁది ప్రయత్నించెను. ఈదేశమున నాతఁడు చేసినప్రయత్నము లన్నియు విఫలములు కాఁగా కడకు ఇంగ్లాండు దేశరాజునకుఁ గూడ విజ్ఞాపన మంపెను గాని యదియు నిష్ప్రయోజన మయ్యెను. ఆతనిప్రయత్నము లప్పటికి ఫలింపకపోయినను సర్ చార్లెసు మెట్కాఫ్‌నకు చాల సహాయకరము లై యుండెను. ఈపుణ్యాత్ముఁడు ప్రయత్నించి 1835 సంవత్సరమున హిందూముద్రాయంత్రస్వాతంత్ర్యముల నొసంగుశాసనముల నిర్మించెను.

రామమోహనుఁడు రాజ్యాంగవిషయములఁ జర్చించుటకు మాత్రమె తనపత్రికల వినియోగింపక నానిమూలమున జనులకు జ్ఞానమును గలుగఁజేయుటకు ప్రయత్నించుచుండెను. ప్రజలన్యాయమైనహక్కుల నిరూపించుటకై యాతఁడు కరపత్రముల ప్రచురించుచుండెను. వారు తమస్వాతంత్ర్యములఁ గాపాడుకొనునిమిత్తము పురికొల్పుచుండెను. స్వాతంత్ర్యముపై రామమోహనునకు మిక్కుటమైనయభిమాన ముండెను. స్పెయినుదేశమందు ప్రజాపరిపాలనాప్రభుత్వ మేర్పడినప్పు డాతఁడు తన సంతోషమును వెల్లడిచేయుచు కలకత్తాపురమందిరమున పురజనుల కొక విందు చేసెను.

## రామమోహనుఁడు ఐరోపాసందర్శనార్థమై వెడలుట

రామమోహనుఁడు బ్రహ్మసమాజమును స్థాపించి యది నిర్వహింపఁబడుటకుఁ దగినయేర్పాటులఁ గావించి సహగమనము గూర్చి ద్వితీయవిన్నపము ప్రచురించి యూరపుఖండమును సందర్శింపఁ బ్రయత్నించుచుండెను. ఆసమయమున ఢిల్లీపాదుషా తన విషయమై ఈస్టిండియాకంపెనీయధికారులసమక్షమున వాదింప నాతనిని వేఁడి "రాజా" యని బిరుదు నొసంగి తనరాయబారిగా నేర్పరచుకొనెను. కావున నాతఁడు వెంటనే యింగ్లాండునకు పయన మయ్యెను. ఇట్లు వెడలుట కాతనికి రెండుముఖ్యోద్దేశము లుండెను. అందు మొదటిది, సహగమనము గూర్చి బెంటిక్కుప్రభువు చేసినశాసనముల రద్దుపరుపవలె నని యాతనివిరోధులు చేసిన ప్రయత్నముల నిష్ప్రయోజనము లగునట్లు చేయవలె ననునదియు, రెండవది, ఈస్టిండియాకంపెనీవారికి అధికారపత్రమును పునర్నిర్ణయింప పార్లమెంటుసభవా రాలోచించునపుడు తాను స్వయముగ నుండవలె ననునదియు నై యుండెను.

రామమోహనుఁడు 1815వ సంవత్సరమున నేట్సుదొరకు తనకు నింగ్లాండు దేశము చూడవలె నని యభిలాష గల దనియు నందలివిద్యాశాలలలో దేనియం దయినఁ జదువ నాసక్తి గల దనియు నుత్తరము వ్రాసి యుండెను. దీనిని బట్టి యాతనికి యూరపు ఖండమును జూడవలె నని యాతఁడు కలకత్తాలో ప్రవేశించినదాదిగా నుండె నని చెప్ప వచ్చును. ఆతఁడు 1830వ సంవత్సరమున నవంబరు 19వ తేదీని బయలుదేరి ఆఫ్రికాఖండమునకు దక్షిణమున నున్న "గుడ్ హోపు" అగ్రము చుట్టు ప్రయాణము చేసి 1831వ సంవత్సరమున ఏప్రిల్ 8వ తేదీని లివర్ పూల్ పట్టణమున ప్రవేశించెను. గుడ్ హోపు అగ్రసమీపముగా పోవునపుడు స్వాతంత్ర్యసూచక మగు జెండాను గలిగి యుండినయొక్క ఫ్రెంచియోడ యాతనికిఁ గనబడెను. ఇంతకుమున్ను ప్రమాదవశమువలన దగిలినగాయము వలన నాతఁ డనేకమాసములనుండి బాధపడుచు కుంటివాఁ డయి యుండియు తన్నా పడవమీఁదికి కొనిపొం డని పట్టు పట్టి ఆపడవమీఁదికి వెళ్లెను. అప్పుడు కీర్తివంతమై ప్రకాశించుచున్న యాజెండాను చూచి యాతఁ డమితోత్సాహము నొంది కొంతతడవు తన బాధను గూడ మఱచిపోయెను. ఆపడవనుండి మరలి వచ్చునపుడు తనబాధ నించు కయిన ను దలంపక "ఫ్రాన్సు దేశమునకు కీర్తి కలుగుగాక" యని ముమ్మాఱు కేక వేసెను. రామమోహనునకు స్వాతంత్ర్య మన్న నెంత యభిమానమో యెంత ప్రేమయో దీనినిబట్టి మనము దెలిసికొనవచ్చును.

ఇంగ్లాండు దేశమునందలి యూనిటేరియన్ సంఘముయొక్క సంవత్సరోత్సవమునకు రామమోహనుఁ డాహ్వానింపఁబడి గౌరవింపఁబడెను. ఈస్టిండియాకంపెనీవా రాతనికి పెద్దవిందు చేసి గౌరవించిరి. నాల్గవజార్జిపట్టాభిషేకమహోత్సవమున నితర దేశరాయబారులతో సమముగ నాతఁడు గౌరవింపఁబడి రాజదర్శనమునకు బ్రాప్తుఁ డయ్యెను. పార్లమెంటుసభవారిసమక్షమున హిందూదేశరెవన్యూశాఖను గూర్చి యొకపత్రమును న్యాయవిచారణశాఖను గూర్చి యొకపత్రమును హిందూదేశభౌతికస్థితిని గూర్చి మఱియొకపత్రమును చదివెను. 1832వ సంవత్సరమున సంస్కారప్రకటనము (Reform bill) చర్చింపఁబడినప్పుడు అందలియుద్దేశములు నెఱవేరనియెడల తా నింగ్లాండురాష్ట్రమును విడిచి అమెరికాఖండమున నివాస మేర్పరచుకొందు నని బహిరంగముగా నుడివెను.

# మెస్సర్సు ప్యారీ అండ్ కంపెని.

## ది ప్రెసిడెన్సీ మెన్యూర్ వర్క్సు (లిమిటెడ్) మేనేజింగు ఏజంట్లు.

---

### పాటిమన్నుకు ప్రత్యామ్నాయములు.

ఇప్పుడు దాదాపుగ అయిపోయిన పాటిమన్నుకు బదులుగ ఉపయోగించతగిన ఎరువుల (పెంట) విషయమై, భూస్వాములును, వరిపంటయందాసక్తి గలవారందరును జాగ్రత్తగ చూడవలెను. ఆయెరువులు మావద్ద దొరకును—

"సయన్‌టిఫిక్ మెన్యూరింగు" అను మాకరపత్రములలో వివరించియుండు ప్రకారము, పైరుకు సత్తువనిచ్చుటకు ముఖ్యాధారములైన వస్తువులన్నియు మావద్ద దొరకు సంపూర్ణయెరువులలోనే యున్నవి. మావద్ద వరిపైరుకు కావలసిన యెరువులు ఆ పైరుకు మిక్కిలి యనుకూలములైనవి. ఈయెరువులలో పాటిమట్టి సారము నిండియున్నది. కృష్ణ, గోదావరిజిల్లాల పల్లపుభూములకు తగిన యెరువు యిదే. (ఈకరపత్రములను, మద్రాసు-ఇ-పోస్టు బాక్సు నెం 12 రు గల మా హెడ్డు ఆఫీసుకుగాని, బెజవాడ నిడదవోలు, యీచోట్లలోగల శాఖాఆఫీసులకుగాని, వ్రాసి ఉచితముగ తెప్పించుకొనవచ్చును.)

సాధారణముగా భూములయొక్క రకములు స్వాభావికముగా భేదించియుండును. కాబట్టి, యెరువులను కొనగోరువారు, కొనుటకుపూర్వమే, ఉచితముగ మన్ను పరీక్షించే నిమిత్తము, తమభూములయొక్క మట్టి మచ్చుగ పంపవలెను. మావద్దనుండి యెరువులను కొనగోరువారు, తమభూములకు తగిన యెరువును యేర్పరచుకొనుటలో, వారికి తోడ్పడ తలచియున్నాము గాన, వారు పంపుకొను మచ్చుమట్టిని మేము మాపరిశోధనశాలలలో ఉచితముగనే (ఫీజు యేమియు లేకుండా) పరిశోధింతుము. ఇట్లుమచ్చుమట్టిని పరీక్షించుటవలన, ఆయాభూములకు తగిన యెరువు లివియని సలహా యివ్వగలిగియుందుము.

ఈమచ్చుమట్టిని రాణిపేటలోనుండు ప్యారీకంపెనివారి చిరునామాకు పంపవలెను. యెరువులుకోరువారికి, బెజవాడ నిడదవోలు డిపోలనుండి సప్లయిచేయుబడును.

మాకు పంపేమట్టిని పంపేటప్పుడు, జాగ్రత్తగా, భూమిగుణములను చక్కగ తెలుపగలరీతిని, మట్టినితీసి, వివరముగ తబిసీళ్ళను తెలుపుచు, పంపవలెను. ఒక పొలములో అనేకరకముల భూములుకలిసియుండినయెడల, ప్రతిరకమునుండి మచ్చు మట్టిని తీసి, గుర్తులుపెట్టి పంపవలెను. మచ్చుమట్టిని నేల బొత్తిగ తడిగాగాని, లేక బొత్తిగా పొడిగాగాని, యుండునపుడు, అనగా, అరితరకయుండునపుడు తీయవలయును. మచ్చుమట్టిని పంపునపుడు, యీక్రింది తప్సీళ్ళనుగల చీట్లనుకూడ పంపవలయును.

(a) పొలములయొక్కగాని, లేక, మడియొక్కగాని విస్తీర్ణము.

(b) నాగలి తెగునంత భూమియొక్కలోతు.

(c) వెనుకటిదఫాఉపయోగించిన యెరువుయొక్క స్వభావమును, పరిమాణమును

(d) బాగుగా పెరుగుపైర్లు, వానిసగటుపంట, వెనుకటిపంట.

(e) ఏయెరువువేసిన, పైరు సాధారణముగ వృద్ధియగును? గడ్డిపోచ అధికమా? లేక స్వల్పమా? ధాన్యము అధికమా? లేక స్వల్పమా?

(f) నీటిపారుదల సౌకర్యములు.

(g) ఇంకను తెలుపదగిన యితరవిశేషములు.

వరిధాన్యమును అధికముగా ఫలింపచేయుటకు దగినయెరువు లేవనగా—

కంప్లీట్ (సంపూర్ణ) యెరువులు (పెంటలు)

1. కంప్లీట్ ప్యాడీ ఫర్టిలైజర్

1. డిటో,, డిటో కారముతక్కువగనుండు భూములకు ముఖ్యముగ తగినది.

(N. B. రెండవరకమును గుర్తించుటకు యీ * మార్కు ఉండును.)

ప్రతిరకమును ఒక హండ్రెడ్వెయిట్ రూ 3—4—0 వంతున నిడదవోలు, బెజవాడ డిపోలలో దొరకును.

సింపిల్ (సామాన్య) యెరువులు.

| | | | | |
|---|---|---|---|---|
| 1. | ఆర్డినెరి స్యూపర్ ఫాస్ఫేటు | | 1 హండ్రెడ్వెయిట్ | రు. 3—8—0 |
| 2. | బేసిక్ ,, ,, | { కారముతగ్గిన భూములకు } | ,, ,, ,, | 3—4—0 |

పైకనిన వెలలప్రకారం యెరువులు నిడదవోలు, బెజవాడ డిపోలలో దొరకును

సంపూర్ణయెరువు ఉపయోగించుటకు అవసరమైన చోట్ల అది 1 ఏకరాకు 5 హండ్రెడ్వెయిట్లుచొప్పున ఉపయోగించబడుచున్నది. దీని వెల ర్పూ 17—8—0 లు ఎరువును ఒకసారి ఉపయోగించినచో దానిఫలమును మూడేండ్లు పొందవచ్చును. గాన ఎరువుకుగాను సాలుకు 1 ఏకరాకు సుమారు 6 రూపాయలుమాత్రమే కర్చు పెట్టి నట్లగును.

స్యూపర్ ఫ్యాస్ఫేట్ మాత్రము కావలసినప్పుడు అది 1 ఏకరాకు 2 మొదలు 3 హండ్రెడ్వెయిట్లువరకు కావలసియుండును. ఉప్పుగల భూమికి అర్ధసెరి సూపర్ ఫాస్ఫేట్ 2 హండ్రెడ్వెయిట్లును, ఉప్పులేనిభూమికి బేసిక్ స్యూపర్ ఫ్యాస్ఫేటు 3 హండ్రెడ్వెయిట్లును, ఉపయోగించినతోడనె, మంచిఫలమువచ్చునట్లు కనిపెట్టబడెను. మొదటితరహాకు 1 ఏకరాకు ర్పూ 7 లును, రెండవతరహాకు 1 ఏకరాకు రు. 9—12 లును, ఖర్చగును. మూడవయేట బాగా ఫలము కనిపించును. కాబట్టి సాలియానాఖర్చు బహుస్వల్పము.

అన్నివిధముల పయిరులకు మేము యెరువులను తయారుచేయుచున్నాము. (పైన పేర్కొనబడిన మా“సయంటిఫిక్ మెన్యూరింగు” కరపత్రములనుదయచేసి చూడుడు.)

| | |
|---|---|
| మద్రాసు,<br>1911—వ సం॥ ఫిబ్రవరి తే 22 ది | ప్యారీ అండుకంపెని,<br>మేనేజింగుయేజంట్లు. |

# దేశమాత.

ఇది చిలకమర్తి లక్ష్మీనరసింహముగారి యాధిపత్యముక్రింద ప్రచురింపబడు వారపత్రిక. ఇందు చక్కని కథలు, హాస్యలతలు, సంఘాభివృద్ధికరములగు వ్యాసములు చరిత్రాంశములు, పరిశ్రామిక విషయములు, నీతిబోధకములగు నుపన్యాసములు, చమత్కారములయిన కథలు, గవర్నరుగారియొక్కయు గవర్నరు జనరలుగారియొక్కయు ఆలోచనసభలో జరుగుచర్చలు, ఏర్పడుశాసనములు, పార్లమెంటు మహాసభలో జరుగుచర్చలు, విదేశవృత్తాంతములు స్వదేశవృత్తాంతములు, ప్రచురింపబడుచుండును. ఈ పత్రికలో చర్చింపని విషయములుండవు. ఈపత్రికయొక్కచందా సం॥రమునకు రు3-0-0 కావలసినవారు, పత్రికాధిపతిగారైన మహారాజశ్రీ చిలకమర్తి లక్ష్మీనరసింహముగారికి రాజమండ్రి, అని వ్రాసి తెప్పించుకొనవచ్చును.

# P. SUBBAROY, Ayurvedic Pharmacy.

*Sri Venkatesa Perumolkoil, Sannathy,* **TANJORE**

## ఓమంవాటర్.

**42.** ఇది సాధారణమైన బజారులయందు పెద్ద సీసాలోను అమ్మే ఓమంవాటర్ కాదు. మాయందు తయారుచేయబడిన పైజెప్పిన ఓమంవాటర్ ½ అవున్సు సీసాలయందు అమ్మబడుతున్నది. దీనిబొట్లు లెక్కతో వుపయోగించిన చాలును. యీచిన్న సీసాలోనిది 24 అవున్సు పరిశుద్ధమైన వుదకమును చేర్చుకొన్నయెడల బజారులయందు అమ్మే ఓమంవాటర్ కన్న మిక్కిలి మేలైన ఓమంవాటర్ను నిచ్చును. కడుపు వుబ్బసం,కడుపునొప్పి, అగ్నిమాంద్యము, అజీర్ణబేది వీటికి యిచ్చినయెడల సౌఖ్యమగును జీర్ణశక్తి యగును మరిన్ని, కలరాయను వాంతిబేది రోగమునకు దీనికిచ్చి తగుమైన గుణమును గాన్పించడమయినది. దీని ఖరీదు సీసా 1-కి అణాలు 8.

వి. పి. కర్చు 1-మొదలు 6-సీసాలవరకు అణాలు 5-ప్రత్యేకము.

## నరసినవెంట్రుక నలుపుకావడమునకు రంగు.

**43.** దీని సీసాతోకూడమట్టి వచ్చియుండు డైరక్షన్లో కనుపరచినట్లు వుపయోగించినట్లైతే నరసినవెంట్రుకలను, చెంబడవెంట్రుకలను నరసినందుకు మునుపు యుండిన నలుపురంగుకన్న అధికముగా పళపళప్పున్ను కలుగజేసును. దీనిని వుపయోగించిన ముఖలక్షణమున్ను వశీకరమును కలిగేదిగాకుండా ముసలివాళ్లు యవ్వనస్థులుగాను తోచబడునట్టి శక్తిగలిగినది. దీని ఖరీదు సీసా 1-కి రూ. 1—0—0.

1 మొదలు 6-సీసాలవరకు పంపుటకు. వి. పి. కర్చులు అణాలు 5 ప్రత్యేకము.

శ్రేష్టమగుగోరోజనము:—తులము 1 కిఆరురూపాయలు. కుంకుమపువ్వు—తులము 1-కి వకరూపాయ. పచ్చకర్పూరము—తులము 1-కి రెండురూపాయలు.

## పి. సుబ్బరాయి, ఆయుర్ వేద ఔషధశాల,

## శ్రీవెంకటేశ పెరుమాళ్లుసన్నది, తంజావూరు.

# మనోరంజని

మాసపత్రిక.

ఉ॥ మంజులవాక్యసంచయ • మంజసమై తతనీతిసత్కథా
మంజరియై సుబోధరస • మంచితమై బుధలోకసన్మనో
రంజకమై సమస్తమత • రాజసమాదరణీయమై "మనో
రంజని" మాసపత్రిక క • రంబు తిరంబుగ ఖ్యాతిఁ జెందుతన్॥

ఇయ్యది ప్రతిమాసమున 15 వ తేదిని కాకినాడ పురంబునుండి వెలువడుచుండును. ఇందు నీతికథలు, దేశచరిత్రలు, వివిధశాస్త్ర కృషి సాంఘిక జ్ఞానవిషయములు, మృదుమధుర శైలితో వ్రాయఁబడు చుండును. ముఖ్యమైన దేశసమాచారములు ప్రకటింపఁబడును. మంచి మంచి యముద్రితగ్రంథము లిందుఁ బ్రచురింపఁబడుచుండును. విద్యార్థులకు భాషాపరిజ్ఞానదాయకము. స్త్రీలకు నీతిబోధకము. భక్తులకు విజ్ఞానజనకము. వర్తకులు, వ్యవసాయదారులు మున్నగువారి కైహిక వ్యాపారసాధనము. వేయేల సకలజనోపయోగమై సర్వమతసమ్మతమైన యీమనోరంజని సకలజన మనోరంజని యగుటకు సందియము లేదు. అన్ని తరగతుల వారలు పొందగలుగునట్లు సంవత్సరమునకు రు 2 లు మాత్రము చందా యేర్పఱుపఁబడెను.

మహాత్ముల జీవితచారిత్రములును వారి చిత్రపటములు నవలలు ప్రబంధములు మొదలగు పుస్తకములు ఇంతటినుండి యిందు వెలువడు చుండును.

పత్రికను మాదిరిగఁ జూడఁదలచినవారును చందాదారులుగా గోరువారును పత్రికాధిపతులకు వ్రాసికొనవలెను.

కావ్యకంఠి నారాయణరావు. సంపాదకుడు.

జి. వెంకన్న బ్రదర్సు, పత్రికాధిపతులు, కాకినాడటవున్.

# ఆంధ్రభాషాభివర్ధనీసంఘము

## —మచిలీపట్టణము—

ఈసంఘముచే బ్రచురింపఁబడు గ్రంథములన్నియుఁ గొనుటకు నొప్పుకొనువారు శాశ్వతచందాదారులుగా నెంచబడుదురు. వారికి మాచే బ్రచురింపఁబడు గ్రంథములన్నియు నూరుపుటలకు 0—4—0 చొ॥ నీయఁబడును. బ్రవేశరుసుము నాలుగు అణాలు మాత్రము చెల్లించవలెను. ఇతరులకు నూరుపేజీలకు 0—6—0 చొప్పున నీయఁబడును.

## —*ఈసంఘమువారిచే బ్రకటితమైన గ్రంథములు*—

| | చందాదారులకు | ఇతరులకు |
|---|---|---|
| 1. భారతధర్మదర్శనము | రు 0 1 6 | 0 2 0 |
| 2. అక్బరుచరిత్ర 128 పుటలు | 0 4 0 | 0 6 0 |
| 3. పీష్వానారాయణరావు | 0 1 6 | 0 2 0 |
| 4. వివేకానందస్వామిజీవితము 157 పుటలు | 0 6 0 | 0 9 0 |
| 5. సిక్కులచరిత్ర 256 పుటలు | 0 10 0 | 0 15 0 |
| 6. విద్యాసాగరునిచరిత్ర 150 పుటలు | 0 6 0 | 0 9 0 |
| 7. రామమోహనరాయలచరిత్ర 200 పుటలు | 0 8 0 | 0 12 0 |
| 8. స్వాతంత్ర్యదర్శనము కాలికోబైండు | 0 7 0 | 0 12 0 |
| 9. మహారాష్ట్రచరిత్ర 500 పుటలు | 1 4 0 | 1 14 0 |
| 10. ఆంగ్లేయరాజ్యాంగనిర్మాణచరిత్ర 200 పుటలు | 0 12 0 | 1 4 0 |
| 11. ఆరోగ్యశాస్త్రము 265 పుటలు | 0 10 0 | 1 4 0 |
| 12. అశోకచరిత్ర 330 పుటలు | 0 13 0 | 1 4 0 |

పునర్ముద్రితములోనున్న గ్రంథములు.

నెం. 2, 4, 5, 6 ర్లు గ్రంథములు.

ముద్రణములోనున్న గ్రంథములు.

1. పశుశాస్త్రము. 2. ప్రభావతి (నవల). 3. జ్యోతిశ్శాస్త్రము 4 చీనాచరిత్ర.

వలయువారు—మేనేజరు,

ఆంధ్రభాషాభివర్ధనీసంఘము,

మచిలీపట్టణము.

శాంపిల్ కాపీ రు. 0—2—0 పోష్టుచీట్లు పంపినయెడల పంపఁబడును.

# తెలుగు లా జర్నల్

మచిలీపట్నము. మాసపత్రిక. కృష్ణాజిల్లా.

కృష్ణాజిల్లా బందరులో ప్లీడరు తురగా పురుషోత్తంపంతులు గారిచే వ్రాయబడి ప్రచురింపఁబడుచున్నది. ఇందులో ల్యావర్తమానములు నూతనముగా ప్యాసుచేయబడు చట్టములు, అన్ని హైకోర్టులయొక్కయు. శివిల్ క్రిమినల్ తీర్పుల సంగ్రహములున్ను ప్రీవీకౌన్సిల్ తీర్పులున్ను, చట్టనిర్మాణసభలలో చర్చలును, ప్రచురింపఁబడును. దీనిని చదువువారలకు వ్యవహారిక జ్ఞానము చక్కగా కలుగును. యీపత్రిక ఇంగ్లీషుభాష తెలియని ప్లీడరుగుమాస్తాలకును, ప్రైవేటువకీళ్ళకును, గ్రామఉద్యోగస్థులకును, వర్తకులకును, తదితరులకును చాలా ఉపయోగముగ నుండును.

సంవత్సరము 1 కి రు 2—0—0 { జనేవరు లగాయతు జూను ఆఖరువు.
అర్ధసంవత్సరమునకు 1—12—0 { జూలై లగాయతు డిశంబరు ఆఖరువు.

విడిపత్రిక 0—5—0

సంవత్సరములో యెప్పుడైనను చందాదార్లుగా చేరవచ్చును. అట్టివారికి సంవత్సరమునకు చందాదార్లయినయెడల ఆసంవత్సరపు అన్ని పత్రికలున్నూ అర్ధసంవత్సరపు చందాదార్లయినయెడల ఆయాసంవత్సరపు పత్రికలున్నూ వి. పి. గా పంపబడి చందాధనము ముందుగా వసూలుచేయబడును. చందాధనము ముట్టినపిదప వరుసపత్రికలు పంపబడును.

ప్రకటనలను బంపువారు ప్రకటన ఖర్చులను ముందుగా పంపనియెడల ముద్రింపబడ నేరవు.

ప్రకటన రేట్లు— పేజీకి సం॥కు రు 60 లు; ఆరునెలలకు రు 30 లు; మూడునెలలకు రు 20 లు. అర, పావు పేజీలకు ఆయారేట్లనంతున దామాషాయిగా చార్జీ వసూలుచేయబడును.

తురగా పురుషోత్తంపంతులు, ప్లీడరు అండ్ యెడిటర్
తెలుగు లా జర్నల్ ఆఫీసు, మచిలీపట్నం. కృష్ణాజిల్లా.




అనేకులు ప్రతిసృష్టినిజేయుచున్నారు. పంచభాషా చీటినిజూచి కొనిన మోసముగలుగదు. వేలసీసాల విక్రియము. లాభించకున్న సొమ్ముతిరిగి ఇవ్వబడును.

# అమృతాంజనము

అన్ని నొప్పులకు సిద్ధౌషధము.

తలనొప్పులకు, కీళ్ళపోటుకు వాయివు నొప్పులకు, పక్షవాతములకు, బెణుకులకు, వాపులకు, పార్శ్వపునొప్పులకు, తేలుకాటుకు, ఉబ్బులకు, దగ్గుకు, శైత్యమునకు, పుండ్లకు మంచిమందు.

వేలమంది దీనిని పొగడి వ్రాయుచున్నారు. ప్రతిగృహమున నుండదగినది వాడిన నిజము తెలియును. వెల శీసా 1 కి 0-8-0 వి. పి. 0-12-0

గజ్జి, దురద మొదలగు చర్మరోగములు ఈతైలమును నాలుగైదుసారులు రాచినతోడనే నశించును. రాచిన మంటయుండదు. వెంటనే పనిజేయును. వెల డబ్బి 1 కి 0-6-0

**దంతచూర్ణము**—ఇది సువాసనగలిగి మనోహరముగ నుండును. దీనితో పండ్లను తోముటవలన పండ్లుతెల్లబడును, గట్టిపడును. నెత్తురుకారదు, పండ్లపోటు పోవును. వెల డబ్బీ 1కి 0-2-0 వి. పి. 0-6-0

కేశవర్థని;—సువాసనగలనూనె. తలకట్టును పెంచును. వెల రు. 1-0-0 గజ్జికి తైలము;—గజ్జికి, చీడకు. మందులు, ప్రకటనలు దొరకుచోటు.—విలియంకంపెని, ఓక్ లేను, బొంబయి, లేక

అమృతాంజనండిపో, పోర్టు, బొంబయి.

# కలరా! కలరా!! కలరా!!!

మాకలరామందులు అనేకమునిసిపాలిటీలవారిచేత పొగడబడియున్నవి. ఈరాజధానిలో నీకలరావ్యాధికై నుపయోగించెడు మందులలో నెల్ల మాకలరామందులు శ్రేష్ఠమైనవని ఖ్యాతివహించెను. మామందులుగలచోట కలరా లేదనియే నమ్మవచ్చును.

| | | |
|---|---|---|
| కర్పూరాద్యర్కిష్టం 6 ఔన్సులబుడ్డి రు 0—8—0<br>విషూచిసంజీవని 12 మాత్రలు | 0—12—0 | కలరామందు సెట్టు ఒకటి |

# మాధవనిదానము

ఇయ్యది అనేకవ్యాఖ్యాతల యభిప్రాయములతోడను, చరకసుశ్రుతవాగ్భటాదుల మతములతోడను వ్రాయబడినది. వైద్యులసహాయము లేకయే సులభముగ వ్యాధులను గుర్తించునటుల జేయుటయందు దీనిని మించిన గ్రంథ మింకొక్కటి లేదు.

వెల పోస్టేజిఖర్చులుగాక రు 3—0—0

# పథ్యాపథ్యము

ఇయ్యది ప్రతివ్యాధులయందును సేవింపదగిన ఆహారములు, ఔషధములు మున్నగువాని, విడువవలసిన ఆహారౌషధాదులను వేర్వేరుగ దెల్పునుగాన దీనికి పథ్యాపథ్యమని పేరు గలిగెను. ఇది ప్రతికుటుంబమున ముఖ్యముగా నుండదగినది.

వెల పోష్టుఖర్చులుగాక రు 1—3—0

# ఆయుర్వేదము

ఆయుర్వేదవైద్యము ఏకాలమునుండి ఆరంభమైనదియు, అందు ఏయేవిషయములు గలవియు, వానిభాగములును, అక్కాలమునగల శస్త్రవైద్యముయొక్క అభివృద్ధియు ప్రకృతకాలమున మనభరతఖండమున నాయుర్వేద మెట్లభివృద్ధి యగుచున్నదియు, ముందు కెట్లు దెచ్చుకోవలసినదియు నీగ్రంథమున జక్కగ జర్చింపబడియున్నది.

వెల పోష్టుఖర్చుగాక రు 0—4—0

ఆయుర్వేదమార్తాండ భిషఙ్మణి

## పండిత డి. గోపాలాచార్యులు

| | |
|---|---|
| టెలిగ్రాఫు అడ్రసు<br>"పండిట్"<br>మదరాసు. | ప్రిన్సిపాలు, యస్. కె. పి. డి. ఆయుర్వేదకాలేజి, సీనియర్ ఫిజిషన్ యస్.కె పి.డి.ఎ.వి.యస్. హాస్పిటల్, మదరాసు GT ఆయుర్వేదాశ్రమం, 5 ఆచారప్పన్ వీధి జార్జిటవున్ మదరాసు |

# ఫలపుష్పసుగంధద్రవ్యములు.

నానావిధము లైనవృక్షములు, వానివిత్తనములు, అంటుమామిడి, మొదలగుసకల జాతులపండ్లచెట్లు, కుండ్లు, యితరఅలంకారము లైనపుష్పదినుసులచెట్లు వానివిత్తనములు, పుష్పములు, ఇంగ్లీషు ఇండియన్ కూరగాయలు, వానివిత్తనములు, మరియు, అగరవత్తులు బిళ్లలు, అత్తరు, మొదలైనసుగంధద్రవ్యములు, మాకంపెనీయందు విక్రియమునకు సిద్ధముగా నున్నవి. వలయువారు వి. పి. పోష్టుద్వారా గాని రైలువేద్వారా గాని తెప్పించుకొనవచ్చును. మావద్ద దొరకు పైనవివరించినవానిని గాని, మరియేయితరవస్తువులు గాని విశదముగ తెలిసికొనఁ గోరువారు మాకేటలాగునకు వ్రాసినయెడల నుచితముగా పంపుదుము. వలయువారు ఈక్రిందిచిరునామాకు వ్రాసి బడయగలరు.

| | | |
|---|---|---|
| గుర్రం మసాలా ఆకు విత్తనము | పౌ 1 కి | రు 1—8—0 |
| సరాక కనువు విత్తనము | ,, | ,, 1—8—0 |
| క్యాసరాక విత్తనము | ,, | ,, 1—8—0 |
| ఇంగ్లీషు కూరగాయల విత్తనము | ప్యాకెట్లు 12 కి | ,, 2—0—0 |
| ఇండియన్ కూరగాయల విత్తనము | ,, ,, | ,, 2—0—0 |
| పుష్పముల విత్తనములు | ,, ,, | ,, 1—0—0 |

తపాలా ఖర్చులు కొనువారు భరించవలెను.

టి. యస్. గిరియప్ప. అండుసన్.

లాలుభాగ్ రోడ్డు

బెంగుళూరు.

# విజ్ఞానచంద్రికాగ్రంథమాల.

ఈ పేరుతో సంవత్సరమునకు నాలుగు వచనగ్రంథములు ప్రకటింపబడును. ఇంగ్లీషు రానివారికిని ఆభాషలలోగల జ్ఞానమును తెలుగుమూలమున నేర్పుటయే యీగ్రంథమాల యుద్దేశము. ఇది మాసపత్రిక కాదు.

ఇందు దేశచరిత్రలు, ప్రకృతిశాస్త్రములు, చరిత్రవిషయకనవలలు, మహాపురుషుల జీవితములు, ఇంగ్లీషులోని ఉద్గ్రంథముల భాషాంతరీకరణములు మాత్రము ప్రచురింపబడును కావ్యనాటకాదు లిం దుండవు.

## ఇదివరకు ప్రకటింపబడిన గ్రంథములు.

| పేరు | చందాదారులకు | ఇతరులకు |
|---|---|---|
| 1. అబ్రహాములింకను | 0 8 0 | 0 12 0 |
| 2. హిందూమహాయుగము (Hindu Period) | 0 11 0 | 1 0 0 |
| 3. జీవశాస్త్రము (Biology) | 1 0 0 | 1 8 0 |
| 4. రాణీసంయుక్త [అద్భుతనవల] | 0 9 0 | 0 12 0 |
| 5. మహమ్మదీయమహాయుగము | 1 2 0 | 1 8 0 |
| 6. పదార్థవిజ్ఞానశాస్త్రము (Physics) | 0 14 0 | 1 5 0 |
| 7. రసాయనశాస్త్రము (Chemistry) | 0 13 0 | 1 4 0 |
| 8. ఆంధ్రులచరిత్ర | 1 0 0 | 1 4 0 |
| 9. విమలాదేవి [విచిత్రమైన నవల] | 0 12 0 | 1 2 0 |
| 10. కలరా | 0 4 0 | 0 6 0 |
| 11, 12, 13. ప్రకృతిశాస్త్రముల ప్రథమపాఠములు | 1 2 0 | 1 10 0 |

N. B:— ఈ పైవెలలలో శాశ్వతపు చందాదారులు పోస్టేజీ నియ్యనక్కరలేదు. ఇతరులు పోస్టేజిభరించవలెను. శాశ్వతపుచందాదారులనగా మేము ప్రచురించు గ్రంథములన్నియు కొనుటకు నొప్పుకొనువారు. అట్టివారికి 100 పేజీలకు 0 4 0ల చొప్పున వెలకట్టి ప్రతిపుస్తకము వి. పి. గాపంపి సొమ్ము వసూలుచేసుకొనబడును. వెనుకటి, గ్రంథములన్నియు గొనువారు 0 4 0 లు, ముందుప్రచురించునవిమాత్రము గొనువారు 1 0 0 ప్రవేశరుసుముక్రింద చెల్లించవలెను. మాగ్రంథములన్నియు చక్కని క్యాలికోతో బైండుచేయబడి పెక్కు బొమ్మలతో ముద్దులు మూటగట్టుచుండును.

ఆ. లక్ష్మీపతి బి. ఏ. ఎం. బి. సి. ఎం.

మేనేజరు, విజ్ఞానచంద్రిక, చింతాద్రిపేట, మదరాసు

# ఆంధ్రప్రచారిణీగ్రంథనిలయము.

## నిడదవోలు, కృష్ణాజిల్లా.

ఇందు చరిత్రబోధకములు, మనోహరకథాకల్పితములు నగునవలలు కాలికోబైండు చేయింపఁబడి రెండుమాసముల కొక్కొక్కటిగ వెలువడుచుండును. ఆంధ్రభాషాభివృద్ధి కినవలలు ప్రథమసోపానము లని చెప్పవచ్చును. ఇందు శాశ్వతచందాదారులుగా చేరువారికిగ్రంథములు డెమ్మీసైజున 100 పేజీలకు పోస్టేజిసహా రు 0 6 0 చొ॥ పంపఁబడుచుండును. సామాన్యముగా నవల 1కి రు 1 0 0 వెలకు మించి యుండదు. ఇతరులకుగ్రంథములు పోస్టేజి గాక 100 పేజీలకు రు 0 8 0 చొ॥ నీయబడును. శాశ్వతచందాదారులు అడ్మిషన్ ఫీజుక్రింద రు 0 2 0 లు మాత్రము చెల్లింపవలయును.

N. B:—ఈగ్రంథమాలికకై దుగురుచందాదారులను చేర్చినవారి కిందు వెలువడిన గ్రంథములలో వారు కోరినవల బహుమానముగా నీయబడును.

### ఇందు వెలువడిననవలలు.

| | చందాదారులకు | ఇతరులకు |
|---|---|---|
| దుర్గేశనందని | 0 12 0 | 1 0 0 |
| వసుమతీవసంతము | 1 0 0 | 1 8 0 |
| లలితచంద్రహాసము | 0 10 0 | 0 14 0 |
| మృణ్మయి | 1 0 0 | 1 8 0 |
| సీతారామ | 1 0 0 | 1 8 0 |
| నూర్జహాను | 1 0 0 | 1 8 0 |
| రాధారాణి | 0 4 0 | 0 4 0 |
| యుగళాంగుళీయకము | 0 3 0 | 0 3 0 |

వలయువారు

సెక్రిటరీ, ఆంధ్రప్రచారిణీగ్రంథనిలయము

నిడదవోలు, కృష్ణాజిల్లా

అని వ్రాయవలయును.

# మానవ సేవ

సీ. కడలేనియజ్ఞానజలధి దాటెడినావ, భావింప మానవసేవ సూవె
సదమలగుణరత్నసమితిఁ గూర్చుకోవ, భావింప మానవసేవ సూవె
నిర్వాణనగరికి నిర్మలంబగుత్రోవ, భావింప మానవసేవ సూవె
నిఖిలవిద్యార్థిణీసుమాంబుజలచేవ, భావింప మానవసేవ సూవె
గీ. ముదము ల్లాదకించుమువ్వంపుగువ్వతీవ, యఖిలసుఖముల కాకర మైనత్రోవ
దేశపర మేశసేవలఁ దెల్పుత్రోవ, చింత సేయంగ మానవసేవ సూవె.
సీ. దేశాభివృద్ధికి దివ్యసాధన మేది? భావింప మానవ సేవ కాదె!
పరమాత్ముఁ దలిపెడి భవ్యసాధన మేది? భావింప మానవసేవ కాదె!
విద్యల నెలకొల్పు విమలసాధన మేది? భావింప మానవసేవ కాదె!
భాగ్యంబు లొనగూర్చు పరమసాధన మేది? భావింప మానవసేవ కాదె!
గీ. ఐకమత్యంబు పరిపాలించుశక్తి దేది? ప్రజల నన్యోన్యమైత్రిని పంచు నేది?
నిఖిలమతసామరస్యంబు నెఱపు నేది? చింతసేయంగ మానవసేవ కాదె!
సీ. రాజ్యాధికారులై ప్రజల నేలెడివారు, పరుల సేవించుచు బ్రతుకువారు
అతిభోగభాగ్యంబు లనుభవించెడువారు, తిరిప మెత్తుచు నూరఁ దిరుగువారు
విజ్ఞానవేత్తలై వెలయుచుండెడివారు, కాయకష్టంబున గడుపువారు
యత్యాశ్రమముఁ బూని యలరుచుండెడివారు, సంసారయాత్రను జరుపువారు
గీ. ఆర్యక్రైస్తవ బౌద్ధ మహమ్మదీయ, వివిధమతములఁ జేపట్టి వెలయువారు
స్త్రీలు, పురుషులు, వృద్ధులు, బాలకులును, సేయఁ దగినది మానవసేవ కాదె!
సీ. క్రూరదురాచారఘోరకాంతారంబు భస్మీకృతము జేయుపావకంబు,
అజ్ఞాన మనియెడి యంధకారంబును సదమదంబుగఁ జేయుచండధామ,
దారిద్ర్య మనియెడి నాగాధరంబును దూరంబుగాఁ ద్రోలుమారుతంబు,
వర్ణభేదంబు లన్ బర్వతపంక్తుల గులగుల్లగాఁ జేయుకులిశధార,
స్వార్థపరాయణతావ్యాధికౌషధంబు, సోమరితనంబునకుఁ బెద్దసుత్తిపెట్టు
కష్టజలరాశి దాటించునట్టినావ, జగతి మానవసేవకు సాటి గలదె?

# భారతోదయము

## ముఖపత్త్రప్రతిమాభివర్ణనం.

సీ. ప్రకృతి పరిశ్రమ వ్యవసాయ చిత్రలేఖనములు గాఢనిద్రను వహించె;
వాణిజ్య మెక్కుడౌన్నత్యమ్ముఁ జెందిన దయ్యుఁ, బశ్చిమదిక్కునఁ బరవెఁ జూడ్కి;
సంగీత మిప్పుడ సగము మేల్కాంచియుఁ, గనుదమ్ముల నలుముకొనుచునుండె;
భాగ్యదేవత దన్ను బాయలే కుండియు, విధివశంబునఁ జేసి విడిచి చనియె;
గీ. తనదుకళ లిట్లు పరవశత్వంబు జెంది
కాంతిహీనంబులై యుండఁ గాంచి, "యకట!
యెట్టిదురవస్థ లొగిఁ బాట్లు ముట్టె" ననుచు
భరతమాత కరంబును బరితపించి.

గీ. "అల్లదే! నాదుపాలిభాగ్యంపులక్ష్మి
కరుణఁ దెగఁగోసి నను బాసి యరుగుచుండె,
దిక్కుఁ గెవ్వరు నా కిఁక తెరువు జూప?"
ననుచు నిట్టూర్పు విడుచుచు వనరుచుండె.

గీ. బ్రహ్మమత మనుపుత్త్రికారత్న మంత
జననిమ్రోలకుఁ జనుదెంచి చనవు మెరయ
"మాతరో! నీదుతనయులు మత్సరంబు
బూనుటను గాదె యీపాట్లు బొందలె నీకు"

గీ. ననుచు, మతభేదములచేతఁ, బెనగులాడు
నార్య క్రైస్తవ పార్సి మహమ్మదీయ
నిఖిలజనులకు సఖ్యంబు నెరపుచుండ,
"నైకమత్యము ప్రేమయు నలరుగాత"

గీ. మంచు ఋషియొక్కఁ డాశీర్వదించుచుండ,
దివిని 'మానవసేవ' యన్ దివిజకాంత
కుసుమమాలిక సద్భక్తి నొసఁగుచుండ,
ప్రవిమలానందమునఁ దేలె భరతమాత.